




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 211, పేజీలు : 12 వెల : 6.50











మంగళవారం జమ్మూలో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని శరణార్థులు ఆందోళన జరుపుతున్న దృశ్యం

# అవినీతికి తావులేని విధానాలు

యంత్రాంగం తెప్పించుకోవాలన్నారు. మండల రెవెన్యూ కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయం, ఆర్టీవో, కలెక్టరేట్ కార్యాలయాలతో పాటు అవినీతి అధికంగా జరగడానికి అవకాశం ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద ఏసిబి నెంబరుతో పోస్టర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్పష్టంగా కనిపించే విధంగా ఈ నెంబరు పోస్టర్లను డిస్ప్లే చేయాలని ఆదేశించారు.ప్రభుత్వాస్పత్రుల్లో కూడా ఈ నెంబరు కచ్చితంగా డిస్ప్లే చేయాలన్నారు.పటిష్టమైన చర్యలు ద్వారానే అవినీతిని రూపుమాపగలుగుతామని సిఎం జగన్ వ్యాఖ్యానించారు.14400 ఫోన్ కాల్స్ రిసీవ్ చేసుకోవడంతో పాటుగా వాటికి సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌పై కూడా పక్కాగా ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. గ్రామసచివాలయాల్లో ఏర్పాటు చేస్తున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఏయే సేవలు అందుబాటులో ఉంటాయన్న దానిపై పోస్టర్లు రూపంలో డిస్ప్లే చేయాలని సిఎం జగన్ అన్నారు.రిజిస్ట్రేషన్ చేసుకోవడంవల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు అర్థమయ్యేలా పోస్టర్ల రూపంలో ప్రదర్శించాలన్నారు.అప్పుడే ప్రజలు ముందుకు వస్తారన్నారు.పలు గ్రామ/వార్డు సచివాలయాల్లో ఇప్పటికే రిజిస్ట్రేషన్లు విజయవంతంగాజరుగుతున్నాయని తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో జరిగే రిజిస్ట్రేషన్లు కచ్చితంగా జరుగాల్సివుందన్నారు. ఇదే సందర్భంగా మనం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు.ఈ కార్యాలయాల్లో అవినీతి లేకుండా చర్యలుండాలన్నారు. ఎక్కడా అవినీతికి ఆస్కారం ఉండకూడదన్నారు.అవినీతి నిరోధకశాఖ ఈ వ్యవస్థపై దృష్టి పెట్టాలన్నారు.



న్యూఢిల్లీ వచ్చిన కెన్యా కేబినెట్ సెక్రటరీ ఆడెన్‌బరేకు స్వాగతం పలుకుతున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్

# ఇద్దరి అరెస్టు

అనిల్ తదితర పోలీస్ కానిస్టేబుల్ బృందం విధులు నిర్వహిస్తూ అనుమానాస్పదరీతిలో ఇరువురు యువకులు తారసపడ్డారన్నారు. తాము వారివద్ద సోదాలు నిర్వహించగా డ్రగ్స్ దొరకడంతో వారిని అరెస్ట్ చేసి పూర్తి విచారణ చేపట్టి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. సదరు ముద్దాయిలైన యువకులు తూర్పుగోదావరి జిల్లా ప్రాంతం రాజమండ్రి పట్టణంకు చెందిన ఎర్రెల్లి రాజబాబు తనయుడు 22యేళ్ల ఎర్రెల్లి దయాకర్‌బాబుతో పాటు మలికిపురం మండలం ఆదవిపాలెం గ్రామంకు చెందిన ఆర్.వెంకటభాస్కర్‌రావు తనయుడు 21యేళ్ల రాసిబుట్టల వివేక్‌లు విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో భాగంగా హైదరాబాద్‌కు చేరుకున్నారన్నారు. వారు హైదరాబాద్‌లో ఓ వ్యక్తితో పరిచయం కాగా అతని ద్వారా గోవాలో ఉన్న మరో వ్యక్తితో ఉన్న డ్రగ్స్‌ను తీసుకువచ్చేందుకు పన్నాగం వేశారన్నారు. కాగా గోవా చేరుకుని ఇరువురు అక్కడి నుండి 12,890 గ్రాముల 'మెథాంఫెటమైన్' డ్రగ్స్‌తో రైలు ప్రయాణం ద్వారా గుంతకల్లుకు చేరుకున్నారు. దీంతో ఇక్కడి నుండి హైవే రోడ్డు మార్గంలో ఏదేని వాహనం ద్వారా హైదరాబాద్‌కు చేరవేసేందుకు యత్నించారన్నారు. తమకు అందిన సమాచారంతో విధులను నిర్వహిస్తున్న సమయంలో వారు తమకు పట్టుబడగా ఆ ఇరువురు అరెస్ట్‌తో పాటు వారి వద్ద ఉన్న డ్రగ్స్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరుస్తున్నామన్నారు.

# రూ.200 తగ్గింపు

తీసుకున్నారని, రక్షాబంధన్ కానుకగా దేశంలోని మహిళలందరికీ మోదీ ఇచ్చిన కానుక ఇదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ సహా మొత్తం 5 రాష్ట్రాలకు త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎల్‌పిజి సిలెండర్ ధరను కేంద్రం తగ్గించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**మధ్యతరగతి జీవులకు కేంద్రం ఊరట**

మధ్యతరగతి జీవులకు కేంద్రం ఉపశమనం కలిగించింది. నిత్యావసరాల ధరలన్నీ కొండెక్కి నెలలుగా పెరుగుతూ పోతున్న నేపథ్యంలో వీటికి కాస్త ఊరట కలగనున్నది. ఎల్‌పిజి సిలెండర్ ధరను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చినట్లు సమాచారం. సిలెండర్ ధర రూ. 200 మేరకు తగ్గించనుందని, రాబోయే 24 గంటల్లో కేంద్రం ఈ మేరకు నిర్ణయం కీలక ప్రకటన చేయనున్నది. ప్రస్తుతం ఎల్‌పిజి సిలెండర్ ధర రూ. 1,100 వరకూ ఉన్నది. రాగల కాలమంతా ఎన్నికల సీజన్ కావడం, ఆకాశన్నంటుతున్న నిత్యావసరాల ధరల వ్యవహారం ఎన్నికల అంశం కానుండటంతో కేంద్రం ఎల్‌పిజి ధరల తగ్గింపు నిర్ణయాన్ని సీరియస్‌గా తీసుకున్నట్లు చెబుతున్నారు. టమోటా ధరలు ఇప్పటికే వార్తల్లో నిలుస్తుండగా, భవిష్యత్తులో ఉల్లిపాయల ధరలు టమోటా ధరలను మించిపోనున్నాయని బలంగా వినిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ధరలపై అదుపుకను పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ధరలు తగ్గలేదనే అభిప్రాయం కూడా వినియోగదారుల్లో వ్యక్తం అవుతోంది.

**ధరల తగ్గింపుతో కమలదళానికి ఏ మేరకు లాభం?**

ఎల్‌పిజి ధరల తగ్గించడం వల్ల త్వరలో జరగనున్న మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ ఎన్నికల్లో బిజెపికి లాభించే అవకాశాలు ఉండవచ్చని చెబుతున్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సోమవారం పలు ఎన్నికల హామీలు ఇచ్చారు. రూ. 450 కే సిలెండర్ ఇస్తామన్న హామీ ఇందులో ఒకటి. శ్రావణ మాసంలో సిలెండర్ రూ. 450కే ఇస్తున్నామని, 1.25 కోట్ల మంది మహిళలకు రూ. 250 చొప్పున వారి ఖాతాల్లో నేరుగా వేస్తున్నామని ప్రకటించారు. తక్కిన రూ. 1000 (లాడ్లీ బెహ్నా యోజన) సెప్టెంబరులో జమ చేస్తామని ప్రకటించారు.

# నూతన ఆవిష్కరణలతో సమాజవికాసం

న్నారు. ఈవిధంగా ఏపి దేశంలో రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. ఆటువంటి తెలుగు రాష్ట్రంలో తనకు గౌరవ డాక్టరేట్ పొందడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నేటి ప్రభుత్వం కూడా రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. తాను గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా అధ్యయనం చేయడంతో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. జర్నలిజం మొత్తం వ్యవసాయ రంగం గ్రామీణ పరిస్థితుల గురించి అధ్యయనం చేయడం జరుగుతుందన్నారు. వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ వర్సిటీ సాధించిన ప్రగతిని, ముందున్న లక్ష్యాలను వివరించారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధిస్తూ గ్లోబల్ యూనివర్సిటీగా రూపాంతరం చెందుతుందన్నారు. ఈ స్నాతకోత్సవంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య హేమ చంద్రారెడ్డి, గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్‌పి కె.ఆరిఫ్ హఫీజ్, రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ,డీన్‌లు,ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వినియోగం

సమాచారాన్ని అనుసరించి తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా సిఎం జగన్ గిడుగు తెలుగు భాషలో సరళత కోసం చేసిన సంస్కరణలను ప్రశంసించారు.ఆధునిక తెలుగు భాషావేత్తలతో అగ్రగణ్యుడు గిడుగు వెంకట రామమూర్తి,తన ఉద్యమం ద్వారా తెలుగుభాషను సామాన్యులకు దగ్గరకు చేర్చి, వ్యవహారిక భాషను మాధ్యమంగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి అన్నారు. వ్యవహారిక భాషను మాధ్యమంగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి భాషా నైపుణ్యాలను వృద్ధిచేయడం ద్వారా అక్షరాస్యత పెరిగిందన్నారు.తద్వారా మానవాభివృద్ధికి విశేషంగా కృషి చేసారని జగన్ ట్వీట్ చేసారు.గిడుగు వారి జయంతిని అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక తెలుగుభాషా దినోత్సవం, గిడుగు జయంతిని సచివాలయంలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి,విజయ బాబు ఆధ్వర్యంలో ఘనంగంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎపి సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌భార్గవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

# ఒంటరి పోటీ

లక్ష్యం అని చంద్రబాబు పేర్కొన్నారు. గత నాలుగున్నరేళ్లలో ఎపి సర్వనాశనం అయ్యిందన్నారు. రాష్ట్రంలో జగన్‌గ్రాఫ్ విపరీతంగా పడిపోయిందని, ప్రజలు జగన్‌ను ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.
జగన్ కారణంగా ఎపి పూర్తిగా నాశనమైందని అన్నారు. అంతేకాకుండా నాపై చాలాకేసులు పెట్టారని, అసలు ఎన్ని కేసులు ఉన్నాయో నాకే తెలియదని అన్నారు. ఎపి బాగుపడాంటే జగన్‌ను గద్దె దించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడ ముందస్తు ఎన్నికలు అనే చర్చ జరుగుతోందని చెప్పారు.

# జమ్మూ కాశ్మీర్‌కు 'యూటీ' హోదా శాశ్వతం కాదు

## సుప్రీంకోర్టులో సమాధానం ఇచ్చిన కేంద్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు29:** జమ్మూ కశ్మీర్‌కు కేంద్ర పాలిత హోదా శాశ్వతం కాదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారాన్ని ఆగస్టు 31న ధర్మాసనం ముందు ఉంచుతామని వెల్లడించింది. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించడానికి ఏదైనా కాలపరిమితి ఉందా? అని భారత సర్వోన్నత న్యాయస్థానం అడిగిన ప్రశ్నకు కేంద్రం ఈ విధమైన సమాధానం ఇచ్చింది. ఆర్టికల్ 370 రద్దును సవాలుచేస్తూ దాఖలైన పిటీషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ కొనసాగించింది. ఈ సందర్భంగా వాదనలు విన్న చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం... జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికల ప్రజాస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంది. రాష్ట్ర హోదా పునరుద్ధరణ ఎంతో కీలకమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి కేంద్రం వద్ద ఎటువంటి ప్రణాళిక ఉందని ప్రశ్నించింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బదులిచ్చారు.'జమ్మూ కశ్మీర్‌కు కేంద్రపాలిత హోదా శాశ్వతం కాదు. లద్దాఖ్‌కు సంబంధించినంత వరకు యూటీ హోదా మరికొంతకాలం కొనసాగే అవకాశం ఉంది'అని తుషార్ మెహతా పేర్కొన్నారు. అయితే, ఇందుకు సంబంధించి పూర్తి వివరణను ఆగస్టు 31న ధర్మాసనానికి తెలియజేస్తానని అన్నారు. సొలిసిటర్ జనరల్ అభ్యర్థనను విన్న సుప్రీం కోర్టు ధర్మాసనం...'జాతీయ భద్రత అంశం దృష్ట్యా రాష్ట్ర పునర్వవస్థీకరణను అంగీకరిస్తున్నప్పటికీ... ప్రజాస్వామ్యం ముఖ్యం. సరైన కాలపరిమితితో ప్రస్తుత పరిస్థితికి ముగింపు పలకాల్సిన అవసరం ఉంది. ఎప్పటిలోగా వాస్తవిక ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తారో మాకు చెప్పాలి' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వ స్పందనను తెలియజేయాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాతో పాటు అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణిలకు సుప్రీం ధర్మాసనం సూచించింది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:29/08/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 521426
2nd Prize Rs.7000/- 51775
3rd Prize Rs.3500/-
13074 13510 18628 21392 32548
38467 39683 64004 75816 78542
4th Prize Rs.200/-
0845 1167 1214 1794 1870 5595 7298
8521 8685 9921
5th Prize Rs.100/-
0005 0219 0913 1750 3464 4113 6522
6881 8243 8551
6th Prize Rs.50/-
0018 1227 3111 4974 6750 7982 9370
0064 1494 3268 5332 6824 8088 9396
0273 1573 3370 5379 6851 8202 9495
0414 1701 3400 5511 6875 8360 9526
0419 2040 3415 5612 6884 8477 9537
0708 2102 3700 5889 6987 8549 9604
0741 2135 3752 5906 7010 8609 9723
0848 2185 4471 5944 7351 8799 9751
0872 2215 4533 5977 7582 8818 9822
0874 2284 4535 6103 7672 8911 9977
0911 2533 4579 6109 7687 9011
0945 2625 4581 6268 7733 9022
1085 2980 4597 6310 7809 9223
1142 3013 4703 6611 7811 9258
1177 3092 4843 6731 7945 9296

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 418397
2nd Prize Rs.7000/- 06574
3rd Prize Rs.3500/-
13879 22381 32609 49439 53847
64484 68333 70669 80940 94561
4th Prize Rs.200/-
0319 0648 0914 1610 4906 5180 6721
6944 9279 9448
5th Prize Rs.100/-
0121 0970 4373 4452 4972 5907 5997
7250 8809 9451
6th Prize Rs.50/-
0069 1775 3209 4567 6438 7822 9009
0122 1886 3262 4604 6460 7835 9165
0267 2004 3349 4627 6835 7890 9353
0282 2316 3623 4717 7024 7909 9360
0350 2351 3726 4888 7101 7951 9582
0593 2377 3833 5114 7110 8179 9677
0687 2402 3977 5144 7121 8236 9727
0768 2738 4024 5208 7182 8282 9761
0979 2783 4082 5215 7379 8297 9868
1241 2811 4108 5495 7468 8341 9968
1405 2849 4322 5545 7591 8447
1504 2924 4348 5803 7605 8486
1534 3027 4410 5897 7763 8536
1709 3053 4458 6133 7806 8543
1741 3086 4495 6289 7807 8586

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:29/08/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 387180
2nd Prize Rs.7000/- 91349
3rd Prize Rs.3500/-
19002 21907 22005 39080 40940
46484 58654 63051 83238 93338
4th Prize Rs.200/-
1251 2563 3465 3602 3922 4252 4352
4374 6422 7795
5th Prize Rs.100/-
0246 1483 2070 3659 6877 7502 8106
8190 9658 9730
6th Prize Rs.50/-
0050 1501 2877 4516 5560 7109 8907
0099 1639 2890 4653 5629 7128 9019
0262 1953 3067 4704 5632 7131 9173
0277 1987 3072 4782 5654 7836 9377
0436 2064 3489 4967 5660 7843 9516
0466 2092 3612 4986 5851 7948 9601
0585 2134 3643 4998 5872 8144 9668
0847 2166 3721 5021 5916 8189 9687
1112 2243 3816 5039 6023 8236 9786
1137 2331 3902 5202 6067 8332 9867
1211 2348 3977 5274 6119 8397
1221 2705 4019 5277 6139 8443
1289 2730 4254 5299 6557 8449
1310 2753 4259 5531 6653 8594
1327 2816 4411 5547 6829 8626

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 978400
2nd Prize Rs.7000/- 95525
3rd Prize Rs.3500/-
07784 20860 28174 31273 33381
33540 60102 69015 86216 95964
4th Prize Rs.200/-
0708 1059 1370 3952 5156 5584 6786
7158 8525 9807
5th Prize Rs.100/-
0729 3387 4509 5546 5969 6069 6470
7739 7897 7917
6th Prize Rs.50/-
0087 1053 1956 4030 6088 7270 8842
0170 1175 2014 4072 6138 7485 8916
0193 1197 2210 4266 6166 7495 8942
0221 1265 2302 4267 6173 7555 9496
0257 1275 2611 4403 6214 7601 9502
0276 1301 2844 4594 6230 7676 9507
0320 1322 3147 4617 6295 7681 9550
0505 1422 3481 4970 6526 7771 9662
0515 1426 3564 5395 6560 7865 9742
0591 1620 3656 5396 6567 8468 9892
0671 1681 3668 5424 6954 8545
0690 1734 3842 5536 7148 8624
0742 1793 3865 5925 7167 8727
0920 1862 3962 5998 7190 8767
0926 1919 4025 6012 7226 8824

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:29/08/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 795539
2nd Prize Rs.7000/- 85504
3rd Prize Rs.3500/-
03024 07595 43461 51884 57335
62467 78261 85361 85988 93823
4th Prize Rs.200/-
3518 4854 6677 6764 6961 7165 7328
9271 9368 9678
5th Prize Rs.100/-
0252 2612 3041 5263 5881 6536 6779
6819 7161 7700
6th Prize Rs.50/-
0195 1929 3537 4753 6483 7952 8823
0326 2147 3644 5052 6605 7959 9036
0475 2263 3858 5068 6620 8094 9090
0880 2349 4015 5129 6627 8124 9097
0888 2419 4066 5164 6796 8155 9396
0906 2563 4094 5377 6866 8172 9470
0963 2625 4124 5793 6926 8295 9509
0989 2678 4213 5922 6959 8317 9793
1094 2802 4256 5943 6964 8335 9902
1252 2863 4268 6097 6981 8343 9940
1311 2920 4294 6199 7179 8471
1368 3125 4394 6229 7203 8520
1375 3332 4589 6245 7275 8666
1515 3445 4656 6451 7751 8736
1585 3487 4744 6453 7759 8795

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 984265
2nd Prize Rs.7000/- 30419
3rd Prize Rs.3500/-
05946 26566 26973 36875 48235
62280 70716 81959 94016 97764
4th Prize Rs.200/-
0045 0402 0496 1392 3665 4139 7187
7973 8281 9339
5th Prize Rs.100/-
0357 0857 2662 3363 3762 3875 5056
8215 9227 9327
6th Prize Rs.50/-
0005 1598 3072 4351 5939 7693 8741
0062 1621 3161 4425 6031 7811 8861
0082 1748 3468 4586 6081 7842 9066
0293 1919 3478 4707 6109 7869 9167
0311 1935 3672 4730 6123 7883 9449
0333 2097 3735 4750 6284 8220 9552
0426 2191 3744 4889 6432 8233 9571
0536 2480 3783 4915 6613 8324 9657
0605 2499 3845 4942 6689 8384 9886
0646 2665 3863 5044 7022 8400 9901
0657 2783 3918 5265 7068 8410
0826 2988 4112 5284 7382 8458
0932 3020 4137 5340 7479 8507
1316 3036 4317 5342 7554 8693
1437 3054 4330 5901 7665 8713

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:29/08/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 214948
2nd Prize Rs.7000/- 60353
3rd Prize Rs.3500/-
00526 01686 03742 05613 06156
19250 40168 57487 66457 72283
4th Prize Rs.200/-
0768 1195 1656 2604 3636 4855 8298
9159 9353 9950
5th Prize Rs.100/-
1570 1738 2460 3078 5390 6030 7267
8150 8172 8449
6th Prize Rs.50/-
0018 1016 2487 4789 5739 8170 9240
0058 1516 2544 4796 5795 8237 9252
0065 1658 2622 4821 5828 8301 9264
0198 1695 2720 4894 6023 8406 9393
0210 1765 2738 4974 6032 8473 9453
0223 1770 3016 5070 6205 8742 9721
0359 1773 3126 5116 6298 8762 9856
0464 1881 3138 5159 6616 8775 9869
0704 1893 3291 5231 6992 8821 9874
0731 1987 3333 5312 7294 8871 9878
0747 1990 3511 5356 7423 8891
0783 2233 3577 5358 7518 9020
0803 2442 3794 5543 7606 9028
0885 2466 4287 5588 7918 9092
0949 2486 4635 5690 8092 9226

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 449108
2nd Prize Rs.7000/- 19342
3rd Prize Rs.3500/-
07921 25351 41261 62532 69792
72161 73663 75318 81649 83844
4th Prize Rs.200/-
1284 2791 3965 4996 5161 6927 7054
7262 8069 8176
5th Prize Rs.100/-
0117 0719 0766 3297 5213 5249 5655
7431 7755 7943
6th Prize Rs.50/-
0035 1370 3081 4371 5774 6932 8663
0180 1493 3175 4382 5856 6969 8816
0234 1585 3195 4445 5874 7068 9076
0352 1640 3207 4521 5946 7439 9195
0512 1743 3226 4600 5985 7528 9414
0655 1753 3342 4821 5997 7675 9443
0669 1895 3385 4909 6110 7873 9619
0857 2302 3510 4925 6236 7876 9686
1042 2306 3528 4931 6292 7932 9696
1065 2388 3693 5058 6469 7979 9887
1072 2717 3930 5059 6522 8132
1165 2739 4149 5359 6566 8230
1168 2865 4172 5370 6646 8283
1239 2886 4297 5552 6706 8359
1331 3045 4326 5745 6802 8415

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:29/08/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 726100
2nd Prize Rs.7000/- 38331
3rd Prize Rs.3500/-
00994 15838 38663 60251 62290
65255 88441 93498 95386 97483
4th Prize Rs.200/-
1462 2673 4205 7402 7545 7564 8878
9583 9634 9636
5th Prize Rs.100/-
0303 2046 2971 4954 5909 5915 5928
6174 6455 8062
6th Prize Rs.50/-
0006 0947 2129 3386 5196 7612 8962
0081 0983 2271 3786 5312 7661 9071
0108 1007 2279 3890 5324 7810 9180
0138 1050 2369 4031 5467 7859 9184
0140 1066 2486 4041 5665 7956 9272
0192 1144 2519 4047 5897 7967 9818
0490 1249 2604 4180 6016 8023 9834
0502 1370 2630 4488 6276 8312 9873
0572 1388 2757 4490 6307 8328 9929
0585 1525 2765 4518 6385 8443 9957
0686 1528 2813 4830 6520 8477
0732 1559 3003 4889 6691 8592
0779 1880 3155 4923 7179 8743
0780 1915 3163 4969 7414 8899
0839 2037 3263 5156 7473 8915

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 134842
2nd Prize Rs.7000/- 62610
3rd Prize Rs.3500/-
00362 34424 46533 51350 52871
59190 63025 64210 85133 91959
4th Prize Rs.200/-
0562 1029 1944 3222 3907 4176 7572
7730 8275 8723
5th Prize Rs.100/-
1648 2355 2699 3393 3736 5088 5390
5935 7610 8960
6th Prize Rs.50/-
0236 1277 2917 4181 6565 7757 8790
0240 1292 2925 4397 6595 7793 9117
0316 1451 2985 4477 6609 7805 9226
0359 1476 3008 4581 6629 7960 9281
0449 1655 3306 4646 6707 8016 9390
0605 1717 3320 4873 6775 8060 9446
0630 2042 3396 5055 6837 8085 9448
0700 2058 3464 5194 7049 8188 9758
0796 2150 3506 5299 7121 8207 9897
0800 2224 3765 5418 7202 8218 9920
0822 2475 3920 5469 7271 8435
0869 2549 3939 5997 7287 8484
1054 2553 4030 6076 7576 8547
1077 2684 4075 6099 7669 8610
1258 2773 4092 6500 7672 8653

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:29/08/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 952812
2nd Prize Rs.7000/- 96738
3rd Prize Rs.3500/-
17970 28405 39712 41318 52227
63421 63831 74204 74815 85133
4th Prize Rs.200/-
1422 1727 2817 3263 4824 6397 6674
7583 8630 9549
5th Prize Rs.100/-
0025 0939 1561 2599 2852 3112 4629
5023 7012 8741
6th Prize Rs.50/-
0022 1502 2635 4050 5629 7249 8996
0180 1503 2773 4085 6008 7304 9278
0210 1728 2841 4088 6162 7352 9283
0238 1812 2905 4421 6186 7429 9307
0331 1858 3015 4448 6213 7881 9341
0478 2078 3037 4857 6350 7955 9582
0656 2097 3176 5104 6373 7976 9659
0824 2143 3223 5155 6551 8027 9788
0847 2219 3235 5180 6755 8110 9883
0957 2223 3347 5247 6806 8134 9993
1197 2312 3441 5262 6816 8220
1275 2448 3526 5277 6967 8691
1276 2532 3573 5321 7002 8758
1298 2557 3601 5490 7156 8797
1308 2573 3970 5519 7224 8948

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 984995
2nd Prize Rs.7000/- 16333
3rd Prize Rs.3500/-
27140 27813 38754 49109 49632
51407 73149 73646 84470 95958
4th Prize Rs.200/-
0166 0905 3154 3725 3809 6529 8728
9049 9259 9607
5th Prize Rs.100/-
1173 2490 5495 6503 6523 6779 7038
7900 8269 9550
6th Prize Rs.50/-
0048 1730 3605 4074 6163 7153 8917
0126 1818 3606 4080 6260 7254 8921
0140 1941 3652 4278 6299 7284 8932
0380 2152 3696 4681 6470 7400 9062
0412 2155 3698 4724 6541 7502 9126
0452 2287 3745 4742 6615 7522 9419
0623 2290 3750 4935 6637 7572 9439
0996 2647 3782 5205 6674 7634 9549
1122 2733 3796 5389 6702 7663 9630
1264 2747 3831 5698 6808 7676 9719
1305 2914 3837 5862 6863 8244
1514 3061 3998 5969 6911 8353
1532 3422 4035 5974 6917 8671
1682 3558 4038 5976 6924 8762
1705 3567 4039 6067 7117 8847

# ఇవ్వని చంద్రబాబు

ఇస్తున్నారన్నారు.సామాన్య, నిరుపేద ప్రజల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించుటకు ముఖ్యమంత్రి చొరవ ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు.విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి నేడు విద్యార్థులకు అందిస్తున్న యూనిఫారం నుంచి షూస్ వరకు ఆయనే పర్యవేక్షిస్తున్నారని మంత్రి వివరించారు. విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి నాడు నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారిపోయాయన్నారు. గతంలో మొక్కుబడిగా పేదల చదువుల గురించి పట్టించుకోని ప్రభుత్వాల చరిత్రఉండగా ముఖ్యమంత్రి జగనన్న బైజ్యూస్‌విద్యను సామాన్యులకు అందించటం ఆయనలోని పేదల చదువుల పట్ల గల గుర్తింపుకు నిదర్శనమని మంత్రి నాగార్జున అభివర్ణించారు.

**గురుకులాల్లో సకల సదుపాయాలు:**

ఒక నాడు ఎప్పుడు చూసినా విద్యార్థులు కాస్మోటిక్స్ చార్జీల పెంపుకు, చెల్లింపుకు ఆందోళనలు చేసే వారు. కానీ జగనన్న అధికారం చేపట్టిన తరువాత గురుకులాల్లో మెస్‌చార్జీలను నేటి ధరలకు అనుగుణంగా మంజూరు చేస్తున్నారు. 5 స్టార్ హోటల్స్ స్థాయి భోజనాలు అందిస్తున్నారు.కాస్మోటిక్స్ చార్జీలు సకాలంలో విడుదల చేస్తూ విద్యార్థులను సంతోష పెడుతున్నారు. నేడు గురుకులాల్లో చేరాలంటే చదువుల్లో రాణించాల్సిన పరిస్థితి వచ్చిందంటే విద్యాప్రమాణాలను ఎలాపెంచామో గమనించాలన్నారు. ఇక గురుకులాల్లో విద్యార్థులకు సదుపాయాలు కల్పించటంలో వెనుకడుగు వేయటంలేదన్నారు.పరీక్షా ఫలితాల్లో గురుకులాల్లోని విద్యార్థులు కార్పొరేట్ పాఠశాల విద్యార్థులతో పోటీ పడుతున్నారని మంత్రి సంతృప్తి వ్యక్తం చేసారు.గురుకులాల్లోఫలితాలు పెంచుటకు ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అన్నారు.

**చంద్రన్న నిరుపేద విద్యార్థులకు పలకలిచ్చారా?**

ఈ సందర్భంగా ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ 'నేను వస్తే అంటూ' సాగదీస్తున్న ప్రతిపక్షనాయకుడు చంద్రబాబునాయుడు 14 సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా ఏం సాధించారు? ఇప్పుడు నేనొస్తే అంటూ ప్రజల్ని తప్పు దారి పట్టించటానికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆయన వచ్చేది లేదు. ఏమి చేసేది లేదని ఎంఎల్ఏ ఎద్దేవా చేసారు.చంద్రన్న హయాంలో నిరుపేదలకు కనీసం పలకలు కూడా ఇవ్వని ఆయన పరిపాలన ఎక్కడ? అధికారం చేపట్టినప్పటి నుంచి నిరుపేదల పిల్లల విద్యపై దృష్టి పెట్టి ప్రభుత్వ పాఠశాలల్లోకూడా మమ్మీడాడీ చదువుకు శ్రీకారం చుట్టిన జగనన్నకు పొంతన ఎక్కడ? అని ప్రశ్నించారు. నేటి సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించుటకు ట్యాబ్‌లు ఇస్తే అవి మరమ్మత్తులకు గురైతే దానిని సీన్ చేయటం దారుణమన్నారు.గత ప్రభుత్వం హాస్టల్స్‌ను మూసివేసినారని నేడు విద్యావ్యవస్థకు పెద్దపీటవేస్తున్నామన్నారు. వయస్సు పెరిగినకొద్ది చంద్రబాబుకు మతి స్థిమితం కొల్పోతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావటం తథ్యమ న్నారు.వారితో పాటు దేవస్థానం బోర్డు సభ్యుడు పసల సుమతి,వక్ఫ్‌బోర్డు తిరుపతి జిల్లా అధ్యక్షుడు సిరాజ్ బాషా, పసల రామచంద్రయ్య, పసల సురేష్, నాని,పసల భార్గవ్, అనంద్, చుక్కల కిరణ్ ఉన్నారు.

# అక్టోబర్ 2 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'

జిల్లాలోని 535 సచివాలయాలు ద్వారా ఆడుదాం ఆంధ్రలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2వ తేదీన ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. 17 సంవత్సరాలు దాటిన వారికి క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ ఇలా ఐదు ప్రధాన క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయి నుంచి పట్టణం, నియోజకవర్గం, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలు జరుగుతాయని తెలియజేసారు. పోటీలలో విజేతలకు మంచి బహుమతులు అందజేస్తారని చెప్పారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఆడుదాం ఆంధ్రా దోహదపడుతుందని శాప్ డైరెక్టర్ కర్రి విజయలక్ష్మి భాస్కర్ వివరించారు. దేవాదాయ శాఖ సి.జి.ఎఫ్. కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి చేతులు మీదుగా తాడేపల్లిగూడెంలో త్వరలోనే క్రికెట్ స్టేడియం నిర్మాణానికి శంఖుస్థాపన చేయించబోతున్నారని వెల్లడించారు. అలాగే స్విమ్మింగ్‌పూల్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణాలు కూడా పూర్తి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. శాప్ నుంచి స్పోర్ట్స్ మెటీరియల్ వచ్చిందని, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ చేతులు మీదుగా త్వరలోనే వాటిని నియోజకవర్గంలోని పాఠశాలలకు అవసరాన్ని బట్టి ప్రాధాన్యత క్రమంలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేసారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను రాణించాలని కోరారు. ఈ దిశగా తాడేపల్లిగూడెంలోని వాణి పబ్లిక్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కోచ్ సాయికమలాకర్ మంచి క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ బడులను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్ది విద్యారంగంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి సమూల మార్పులు తీసుకువచ్చారన్నారు. కేరళ తరహాలో మన రాష్ట్రం కూడా సంపూర్ణ అక్షరాస్యత దిశగా ముందుకు దూసుకు వెళుతుందన్నారు. మన పిల్లలను విద్యా రంగంలో ఉన్నత స్థితికి తీసుకువెళ్లడంతో పాటు క్రీడా రంగంలోను జాతీయ,అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక చర్యలు తీసుకుంటున్నారని సి.జి.ఎఫ్.కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు తెలియజేసారు. ఈ సందర్భంగా అండర్-13 ఫుట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వాణి పబ్లిక్ స్కూల్ విద్యార్థి లోపింటి సాయి గణేష్, అండర్-17కు ఎంపికైన ఎం.ద్వారకా పవన్ లను శాప్ డైరెక్టర్ కర్రి విజయలక్ష్మి, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావులు మెడల్స్, సర్టిఫికెట్‌లతో పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాణి పబ్లిక్ స్కూల్ అధినేత వాణి కృష్ణ, వాణి సేవా సంస్థ అధ్యక్షుడు అభ్యుదయ్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**30-8-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
చతుర్దశి ఉ.10-06; ధనిష్ఠ రా.09-40
వర్జ్యం తె.04-21 ల 05-50
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. క్రయ-విక్రయాలు యథాతథం.

**వృషభం:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. వ్యాపారులకు యథాతథం.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచన. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఉద్యోగులకు ఉత్సాహం.

**సింహం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. వాహన యోగం.

**కన్య:** అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. ఆకస్మిక ధన లాభం.

**తుల:** వృత్తి వ్యాపారులకు లాభం. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**వృశ్చికం:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**ధనస్సు:** సామాన్యంగా ఉంటుంది. వృత్తి వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** స్త్రీలకు సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కుంభం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**మీనం:** కుటుంబంలో మనస్పర్థలు. శారీరక శ్రమ అధికం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఆదివారం
గత వారం రోజుల్లో వివిధ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 211, పేజీలు : 12 వెల : 6.50

25 యేళ్లలోపు పెళ్లి చేసుకుంటే రివార్డు 9లో

ఇమ్రాన్‌కు తోషాఖానా కేసులో శిక్ష నిలిపివేత

మధ్యతరగతి వంటింట్లో మందహాసం
సిసిఇఎ కీలక నిర్ణయం: కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్
'ఉజ్వల్' సబ్సిడీ రూ.400కు పెంపు
ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్రం ప్రకటన
నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఊరట

# ఎల్‌పిజి సిలిండర్ రూ.200 తగ్గింపు






న్యూఢిల్లీ, ఆగస్టు 29: వంటగ్యాస్ సిలెండర్ ధరను తగ్గిస్తూ ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఇఎ) మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. సిలెండర్ ధర రూ. 200 తగ్గించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించినట్లు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మంగళవారం ఇక్కడ మీడియా సమావేశంలో వెల్లడించారు. తాజా తగ్గింపుతో పిఎం ఉజ్వల యోజన (పిఎంయువై) కింద పంపిణీ చేసే సిలెండర్లపై సబ్సిడీ రూ. 400కు పెరిగింది. ఉజ్వల స్కీమ్ కింద గృహావసరాలకు వినియోగించే సబ్సిడీ ఎల్‌పిజి సిలెండర్లను యేడాదికి 12 వరకూ తీసుకోవచ్చు. 14.2 కిలోల ఎల్‌పిజి సిలెండర్ ధర ప్రస్తుతం ఢిల్లీలో రూ. 1,103గా ఉందని ఇండియన్ ఆయిల్ కంపెనీ తెలిపింది. డొమిస్టిక్ ఎల్‌పిజి సిలెండర్ల ధర రూ. 200 తగ్గించాలని ప్రధానమంత్రి మోడీ నిర్ణయం ≫2



## జాబిల్లిపై ఖనిజాలు!
### కనుగొన్న ప్రజ్ఞాన్ రోవర్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 29 ప్రభాతవార్త:** ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 ప్రపంచ రికార్డు సాధించడమే కాకుండా దాని ఫలితాలు కూడా శాస్త్రవేత్తలకు అందుతున్నాయి. మంగళవారం సాయంత్రం ఇస్రో ప్రకటించిన మేరకు రోవర్ చంద్రుని దక్షిణ ధ్రువంపై ఖనిజాలు ఉన్నట్లు కనుక్కుంది. రోవర్‌లోని లేజర్ ఇండ్యూస్డ్ బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోప్ (ఎల్ఐబిఎస్) చంద్రుని దక్షిణ ధ్రువం వద్ద సల్ఫర్ ఉందని తొలిసారి కనుక్కుంది. ఎల్ఐబిఎస్ ఉపకరణం ఇప్పటికే జాబిల్లిపై హుషారుగా పరిశోధన ప్రారంభించేసింది. సల్ఫర్‌తో పాటు అల్యూమినియం, కాల్షియం, ఐరన్, క్రోమియం, టైటానియం, మాంగనీస్, సిలికాన్, ఆక్సిజన్ కూడా ఉన్నట్లు ఈ పరిశోధన తేల్చింది. ముఖ్యంగా అక్కడ ఆక్సిజన్ ఉన్నట్లు మన రోవర్ తెలుసుకోవడంతో శాస్త్రవేత్తలకు సరికొత్త విషయం తెలిసినట్లయింది. ప్రస్తుతం హైడ్రోజన్ కోసం ఇక్కడ శోధన జరుగుతున్నట్లు ఇస్రో శాస్త్రవేత్తలు ట్వీట్ చేశారు.

## సెప్టెంబరు 2న సిఎం విదేశ పర్యటన!

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్ సెప్టెంబరు2న విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఇందుకోసం ఇప్పటికే సిబిఐ కోర్టు అనుమతి కోసం పిటిషన్ దాఖలు చేసారు. ఈ నెల 30న ఇందుకు సంబంధించి సిబిఐ కోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించనున్నది. కొద్దినెలల కితం సిఎం జగన్‌కు విదేశాలకు వెళ్లేందుకు సిబిఐ కోర్టు అనుమతినిచ్చింది. అయితే సిఎం జగన్ అప్పట్లో తన పర్యటన వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు ఆయన విదేశీ పర్యటనకు సతీసమేతంగా వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నారు, ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన విదేశీ పర్యటనను అనుసరించి, ఆయన సెప్టెంబరు1 నాటికే కడప జిల్లాకు చేరుకుంటారు. సెప్టెంబరు2 ఉదయం ఆయన ఈడుపులపాయలో తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆ తరువాత ఆయన లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్తారు. సిఎం జగన్ అక్కడ చదువుకుంటున్న తన కుమార్తె వద్దకు వెళ్లనున్నట్లు సమాచారం!

# అవినీతికి తావులేని విధానాలు
## పారదర్శకంగా రాష్ట్ర ఆదాయం వృద్ధి
### రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్లలో అభివృద్ధి సాధించాలి
### ప్రతి అంశంలో జవాబుదారీతనం ఉండాలి: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చే ప్రభుత్వరంగ వ్యవస్థలన్నింటిలోను అవినీతికి తావులేని పారదర్శక విధానాలను అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రామాణికతలను పాటిస్తూ రాష్ట్ర ఆదాయం పెంచాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రభుత్వానికి కీలక ఆదాయ వనరులుగా వున్న శాఖల్లో అవినీతి తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి రేటు మరింత మెరుగ్గా పెరగాలన్నారు. సమాచార, పౌరసంబంధాల శాఖ కార్యాలయ వర్గాల సమాచారాన్ని అనుసరించి ఆయా విభాగాల అధికారులకు సిఎం జగన్ ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్లు, వాణిజ్యపన్నులు, ఇంధనరంగం, ఎక్సైజ్ శాఖల ద్వారా ఆదాయ వృద్ధి గణనీయంగా పెరగాల్సి వుందన్నారు. అయితే ఇందుకోసం మనం అనుకున్న నిర్దిష్ట విధానాలను అమలు చేయాలన్నారు. ఆదాయ వృద్ధికి సంబంధించిన ప్రతి అంశంలోను జవాబుదారీతనం పారదర్శక విధా నాలు అమలు చేయాలన్నారు. అలా చేయడం ద్వారా న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం లేకుండా ఆదాయాలు నిలిచిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తప్పుడు బిల్లులు లేకుండా, పన్ను ఎగవేతలకు ఆస్కారం లేకుండా మంచి విధానాలు రూపొందించుకోవాలన్నారు. ఈ వ్యవస్థలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవాలన్నారు. వాణిజ్యపన్నుల వ్యవస్థలో అనేక సాంకేతిక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. ఇవన్నీ సరిగ్గా అమలు చేయాలన్నారు. వాణిజ్యరంగాలకు సంబంధించి మనం కల్పించిన వెసులుబాటుకు సంబంధించిన అంశాలను వారికి వివరించాలన్నారు. ఒక క్రమంలో పన్ను చెల్లింపుదారుకు ఇబ్బంది కలిగించకుండా పారదర్శకంగా నూటిని నూరు శాతం లక్ష్యంతో పన్నుల వసూళ్లు జరగాలన్నారు. ఎక్కడా ఎవ్వరికి ఇబ్బంది కలుగకూడదన్నారు. అవినీతికి ఆస్కారం ఉండకూడదన్నారు.

ఎక్సైజ్ శాఖపైన అధికారులను సిఎం జగన్ పలు సూచనలు చేసారు. ఈ రంగంలో మనం తీసుకుంట్ను విధానాల పరంగా మద్యం అమ్మకాలు తగ్గినా ఆదాయం విషయంలో తగిన దృష్టి పెట్టాలన్నారు, ప్రభుత్వం మద్యం దుకాణాల అమ్మకాలపై దృష్టి పెట్టాలన్నారు. అక్రమ మద్యం తయారీ రవాణాలను నిరోధించాలన్నారు. ఇటువంటి అంశాల విషయంలో ఎక్సైజ్ శాఖ అత్యంత బాధ్యతగా వ్యవహరించాలన్నారు. గ్రామాల్లో బెల్టు షాపులు, గ్రామాల్లో అక్రమ మద్యం నిరోధంలో మహిళలది కీలక పాత్ర అన్నారు. అక్రమ మద్యం దుకాణాలు, ఇతరంశాలపై గ్రామాల్లో మహిళలందించే సమాచారంపై మహిళా పోలీసులు స్పందించాలన్నారు. బాధ్యతగా బెల్టు షాపుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. మన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన బెల్టు షాపులు ఎక్కడా లేవని భావిస్తున్నామన్నారు, మద్యం అక్రమ రవాణాను అధికారులు ఉక్కుపాదంతో అణచివేయాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి గ్రామ సచివాలయంలో ఒక ఎస్‌వోపిని రూపొందించాలన్నారు. అక్రమ మద్యం తయారీ, అమ్మకాలకు సంబంధించి క్రమం తప్పకుండా గ్రామ మహిళా పోలీసుల నుంచి నివేదికలను ఎక్సైజ్ శాఖ అధికార ≫2



## తెలంగాణలో టిడిపి ఒంటరి పోటీ
### రాబోయే రోజుల్లో పరిస్థితులను బట్టి పొత్తులు
### ఏపిలో 'ముందస్తు'పై చర్చ
### - న్యూఢిల్లీలో చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేస్తుందని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అంతేకాకుండా తమ పార్టీ ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగుతుందని చెప్పారు. తన న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన జాతీయ మీడియా చిట్ చాట్‌లో పాల్గొన్నారు. ఎన్నిస్థానాల్లో ఎక్కడెక్కడ పోటీ అనేదానిపై కమిటీ వేశామన్నారు. తెలంగాణలో బిజెపితో పొత్తుపై ఇప్పటికే ఆలస్యమైందని తెలిపారు. అంతేకాకుండా ఏపిలో పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో పరిస్థితులను బట్టి పొత్తులుంటాయన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే మా ≫2



మంగళవారం శ్రీకాళహస్తిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

## విద్యార్థులకు పలకలైనా ఇవ్వని చంద్రబాబు
### జగనన్న ట్యాబ్‌లు ఇచ్చారు: మంత్రి మేరుగ నాగార్జున

**శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త:** 14 సంవత్సరాలు ఏకధాటిగా పరిపాలించి ముఖ్యమంత్రిగా పదవులు అనుభవించిన నారాచంద్రబాబు నాయుడు విద్యార్థులకు కనీసం పలకలు ఇవ్వలేదని కానీ మా జగనన్న విద్యార్థులకు నేటి సాంకేతిక పరిజ్ఞానంను అందించుటకు ట్యాబ్‌లు ఇచ్చారని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. మంగళవారం మంత్రి శ్రీకాళహస్తిలోని కాసాతోటలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గుకుల సాంఘీక సంక్షేమ వసతి గృహాలు పాఠశాలలు, కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పుణ్యక్షేత్రంలో విద్యావసతులను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా విద్యకు ప్రాధాన్యత ≫2

## నూతన ఆవిష్కరణలతో సమాజవికాసం
### ఆవిధంగా యువత చొరవ చూపాలి
### ఎఎన్‌యు స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్



పాలగుమ్మి సాయినాథ్‌కు గౌరవ డాక్టరేట్ అందిస్తున్న వర్సిటీ చాన్సలర్, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ఎఎన్‌యు వీసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు29, ప్రభాతవార్త:** పట్టాలు సాధించిన పరిశోధకులు అభివృద్ధి, సమాజ వికాసం, ఆవిష్కరణలకు కృషిచేయాలని రాష్ట్ర గవర్నర్, వర్సిటీ చాన్సలర్ ఎస్.అబ్దుల్ నజీర్ సూచించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డైక్‌మన్ ఆడిటోరియంలో మంగళవారం 39, 40వ స్నాతకోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఈ స్నాతకోత్సవంలో చాన్సలర్ హోదాలో గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. 30మంది పరిశోధకులకు పీహెచ్‌డి పట్టాలు, బంగారు పతకాలు అందజేశారు. అనంతరం ఆయన స్నాతకోత్సవ సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిశోధనారంగాల్లో యువత నిరంతరంకృషిచేస్తుందన్నారు. అభివృద్ధి, వినూత్న ఆవిష్కరణలకు యువత మార్గదర్శకంగా ఉండాలన్నారు. ప్రపంచదేశాల అనుసంధానం జరుగుతున్న నేటి విప్లవాత్మక పరిణామక్రమంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో యువతదే ప్రధానపాత్ర అని అన్నారు.

యువత భవిష్యత నిర్మాతలుగా నిలుస్తారన్నారు. భారతదేశం ఉన్నత విద్యకు ఎంతోప్రాధాన్యత ఇస్తుందన్నారు. నూతన జాతీయ విద్యావిధానంతో 2035నాటికి ఉన్నతవిద్యలో 50శాతం పెరుగుదలగా ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధించిన ఫలితాలు ప్రపంచ సవాళ్లను అధిగమించి పర్యావరణ సుస్థిరతను, సుస్థిరతను, మానవతకు బలాన్ని చేకూరుస్తాయన్నారు. ఆధునిక ప్రపంచానికి అత్యాధునికవరం కృత్రిమ మేధ అని విద్యార్థులు సాధించే సాంకేతిక ఫలితాలు సమాజంలోని అన్ని రంగాలను వృద్ధిలోకి తీసుకురావాలని సూచించారు. ప్రతీ ప్రయోగం ఒక సవాలుగా తీసుకోవాలని అన్నారు. ప్రతీ రంగంలో గెలుపు ఓటములు సహజమని అందుకు చంద్రయాన్2, చంద్రయాన్-3 ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. యువత సాధించే వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణల సహకారం కోసం ప్రపంచమంతా ఎదురుచూస్తోందన్నారు. యువ మేధావులంతా వారి భవిష్యత్ మార్గం వెలుగుమయం చేసుకోవాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ముందుగా గౌరవ డాక్టరేట్‌ను రామన్ మెగాసెసే అవార్డు గ్రహీత పాలగుమ్మి సాయినాథ్‌కు అందజేశారు. అనంతరం సాయినాథ్ ప్రతిస్పందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ సంక్షోభం తలెత్తినప్పుడు ఆ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి దేశంలోనే ఏపి ముందస్తు చర్యలు తీసుకుందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జయతీఘోష్ ఆధ్వర్యంలో కమిటీవేసి అధ్యయనం చేయడం జరిగింద ≫2



ఇరువురు నిందితుల అరెస్ట్ చూపుతున్న వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య సిబ్బంది

## డ్రగ్స్ రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్టు

**గుంతకల్లు, ఆగస్టు 29 ప్రభాతవార్త :** గ్ర్యాడ్యుయేషన్ పూర్తి చేసుకుని నిరుద్యోగులుగా ఉద్యోగాన్వేషణలో ప్రభుత్వ చట్ట నిరోధక నిభంధనల అతిక్రమణ దిశగా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఇద్దరు యువకులు డ్రగ్స్ రావాణా చేస్తూ గుంతకల్లులో తమ విధుల్లో పట్టుబడినట్లు వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి సదరు నిందితులైన ఇరువురు యువకుల అరెస్ట్ వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. జిల్లా ఎస్‌పి కె.శ్రీనివాసరావు ఉత్తర్వులతో డిఎస్‌పి యు.నరసింగప్ప ఆదేశాలతో తమకు అందిన సమాచారం మేరకు సాయంత్రం 6గంటల సమయంలో బీరప్ప కూడలి వద్ద తనతో పాటు కుమార్‌నాయక్, సోమ శేఖర్, రమేష్, నాగరాజు, ≫2

## పాలనలో పూర్తి స్థాయిలో తెలుగు వినియోగం
### గిడుగు జయంతి సభలో సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుభాషాభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని సిఎం జగన్ స్పష్టం చేసారు. వాడుక భాష వినియోగంలో అపార కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతులును ఎన్నటికి మరువలేమన్నారు. ట్విటరు వేదికగాను, సీఎంవో నుంచి విడుదలైన ప్రకటనలోను వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా సిఎం జగన్ ఆయనకు అంజలి ఘటించారు. ఆయన సేవలను స్మరించారు. ఆయన జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు భాష తీయదనాన్ని సామాన్యుడికి చేరువచేసిన రామ్మూర్తి పంతులు తెలుగుభాషా సంస్కర్తని శ్లాఘించారు. ఆయన తెలుగు విలువలను విశ్వవ్యాప్తం చేసిన ప్రముఖుల్లో అగ్రగణ్యులన్నారు. ట్వీటరు వేదికగాను, అధికారులు అందజేసిన ≫2

## అక్టోబర్ 2 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'
### శాప్ డైరెక్టర్ కర్రి విజయలక్ష్మి భాస్కర్



రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**తాడేపల్లిగూడెం,ఆగస్టు29,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించే విధంగా అక్టోబర్ 2 నుంచి "ఆడుదాం ఆంధ్ర" పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) డైరెక్టర్ కర్రి విజయలక్ష్మి భాస్కర్‌రావు వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మన పిల్లలు చదు వుతో పాటు క్రీడల్లోను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా రాణించాలనే లక్ష్యంతో సిఎం జగన్ క్రీడల ప్రోత్సహానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని ఆమె పేర్కొన్నారు. సిఎం కప్ పేరుతో గ్రామ నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. ఇపుడు తాజాగా అక్టోబర్ 2వ తేదీ నుంచి సరిక్రొత్తగా ఆడుదాం ఆంధ్రా పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారన్నారు. ఇందులో భాగంగా ≫2

వార్త

మాటకేగాని మౌనానికి సొత్తులుండవు.

-ఆల్డస్ హక్స్లీ

# వదలని ర్యాగింగ్ భూతం!

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎందరునేతలు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీల్లోనే కాదు, ఇతర కాలేజీల్లో కూడా వ్యాపిస్తున్నది. సోమవారం ఆంధ్రప్రదేశ్ ఏలూరు ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో ఈ ర్యాగింగ్ బారినపడి నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు ప్రయత్నం చేసింది. మోతాదుకు మించిన నిద్రమాత్రలు మింగడంతో గుర్తించిన స్నేహితులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. చావు బతుకుల మధ్య మృత్యువుతో పోరాడుతున్నది. ఇదేకాదు చాలా ప్రాంతాల్లో ర్యాగింగ్ జరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. అయితే ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. అటు కొన్ని యాజమాన్యాలు ర్యాగింగ్ జరిగినట్టు తెలిసినా చర్యలు తీసుకోవడానికి ఇష్టపడకపోవడం, అసలు సంఘటన వెలుగు చూడకుండా చూడడంలోనే నిమగ్నమవుతున్నాయి. అందుకే చాలా సందర్భాల్లో సంఘటనలు వెలుగు చూడడం లేదు. బయటకు వచ్చిన సంఘటనల్లో కూడా చర్యలు ఏం తీసుకున్నారో? ఎవరిపైన తీసుకున్నారో? బయటి ప్రపంచానికి తెలియకుండాపోతున్నది. ఇటీవల వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో పోస్టుగ్రాడ్యుయేట్ చదువుతున్న వైద్యవిద్యార్థిని ధారవత్‌ప్రీతి మృతికి కారకులైన నిందితులపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని సోమవారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో ర్యాగింగ్ నివారణకు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఆదేశాల్లో పేర్కొన్నది.ఎండి అనస్తీషియా విభాగంలో మొదటి సంవత్సరంలో చేరిన ప్రీతిని రెండో సంవత్సరం చదువుతున్న సీనియర్ వేధించి ర్యాగింగ్ చేయడంతోపాటు హత్యచేశారని బాధ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతోపాటు సిబిఐతో దర్యాప్తు చేయించాలని తెలంగాణ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాసిన లేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణనలోకి తీసుకుంది. దీనిపై హైకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ వినోద్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విశ్వజాగృతి మిషన్ వర్సెస్ కేంద్రం కేసులో ర్యాగింగ్ నియంత్రణకు సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలను ఏమేరకు అమలు చేస్తున్నారో చెప్పాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వాస్తవంగా ర్యాగింగ్ భూతాన్ని మనదేశం నుంచి పారద్రోలడానికి ఏనాడో చట్టాలు తీసుకువచ్చినా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయని చెప్పకతప్పదు. చట్టాలకు సామాన్యులు లోకువ అయితే సమర్థులకు చట్టాలు లోకువ అవుతున్నాయి. చట్టాల్లోని లొసుగులను అడ్డంపెట్టుకొని ఏదోరకంగా చట్టం నుంచి తప్పించుకోగలుగుతున్నారు. ఈ ర్యాగింగ్ పర్వంలో ఎక్కువ శాతం మంది రాజకీయ అండదండలు ఉన్న లక్ష్మీప్రసన్న పుత్రులు కావడంతో అధికారులు వారి జోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. ర్యాగింగ్ అనేది ప్రాథమిక దశలో ఇంజినీరింగ్, మెడికల్ వంటి ప్రొఫెషనల్ కళాశాలలలో ఆరంభమైంది. ఇది రానురాను అన్ని కాలేజీలకు విస్తరించింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఇంటర్మీడియేట్ విద్యను పూర్తిచేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీల్లోకి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరకు,భయం పోగొట్టి నలుగురితో కలిసిమెలిసి ఉండేలా చేసేందుకు చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా రానురాను కొందరు విద్యార్థులకు ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ర్యాగింగ్‌ను లేతమనుసులు తట్టుకోలేకపోతున్నాయి.దీనికి అశ్లీలసాహిత్యం, నీలిచిత్రాలు, మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం కొన్ని సందర్భాల్లో పరాకాష్టకు చేరుకున్నది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో చూసుకున్నా ఎంతోమంది మెరికల్లాంటి విద్యార్థినీ విద్యార్థులు బలైపోయారు. ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా చదువులకే స్వస్తిచెప్పిన సంఘటనలు చాలా ఉన్నాయి. ర్యాగింగ్ రికార్డులపరంగా కొంతమేరకు తగ్గినట్లు కన్పించినా చాలావరకు వెలుగుచూడడం లేదనేది వాస్తవం. ర్యాగింగ్‌ను అదుపు చేయడానికి ప్రభుత్వం ఏమి చేయడం లేదని చెప్పడం లేదు. చర్చలు, తర్జన భర్జనలు ఎన్నోసార్లుజరిగాయి.ఈ విషసంస్కృతిని నిరోధించడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర చట్టమే తీసుకువచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్రశాసనసభ ఆమోదించిన ర్యాగింగ్ చట్టం ప్రకారం ర్యాగింగ్‌కు పాల్పడినవారికి ఏయే శిక్షలు, ఏమేరకు జరిమానాలు వేయాలో చట్టంలో క్లుప్తంగా రూపొందించారు. అలాంటి విద్యార్థులను విద్యాసంస్థల నుంచి తొలగించడమేకాక వారిని మరోచోట ఎక్కడా చేర్చుకోరాదని కూడా చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు.ఈ చట్టం వచ్చిన తర్వాత ర్యాగింగ్ పూర్తిగా కనుమరుగవుతుందనేది పాలకులు పెద్దఎత్తునే ప్రకటనలు ఇచ్చారు. కానీ చేసిన చట్టాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడం వల్లనే చట్టం వచ్చినప్పుడు కొంత భయం ఏర్పడినా ఆ తర్వాత క్రమేపీ యథాస్థితికి చేరుకున్నదనే చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ రాక్షసక్రీడ పెరిగిపోతున్నది. ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డ తమకళ్లముందే చదువుసంస్కారం ఉందనుకున్న వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఊహించగలమా? అది ఎప్పటికైనా తీరుతుందా? పాలకపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి.

# రెండు మార్పులు.. ఎన్నో విమర్శలు!

**వాజ్‌పాయ్ లాంటి నాయకులు ప్రజాస్వామ్య పరిధులు దాటడానికి ఎన్నడూ సాహసించలేదు. సాధ్యమైనంతవరకు సమన్వయంతోనే పాలన సాగించి ప్రజలకు ప్రీతిపాత్రులయ్యారు. ప్రస్తుత ప్రధానమంత్రి కూడా తన పార్టీని బలోపేతం చేయాలనే ప్రయత్నిస్తారు తప్ప ప్రజాస్వామ్య విలువలను గౌరవించి, ఆచరించడానికే కృషిచేస్తారనే విశ్వాసం ప్రజలలో ఉంది. అందుకనే రెండుసార్లు విజయఢంకా మోగించి మరోసారి ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో మెజార్టీ ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ చర్యా తలపెట్టరనే నమ్మకం ఉంది. ఆవిధంగా ఉండాలని, అప్పుడే ప్రజాస్వామ్యం ఈ దేశంలో బలంగా వేళ్లూనుకుంటుందని ఆశిద్దాం.**



రావులపాటి సీతారాంరావు

ప్రజాస్వామ్యబద్ధంగా నడవాల్సిన మనఫెడరల్ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన రెండు మార్పులు అందరూ పరిగణనలోకి తీసుకొని లాభనష్టాలను బేరీజు వేసుకోవాల్సిన సమయం వచ్చింది. ప్రజాస్వామ్య పరిధిలో ఏర్పడిన రాజ్యాంగం మనది. రాజకీయ పార్టీలు ఎన్నికల ద్వారా అధికారంలోకి వస్తాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత శాశ్వతంగా ఒకేపార్టీ నిలదొక్కుకోవడానికి రాజ్యాంగ పరిధిలో కాకుండా పరిపాలనా యంత్రాంగం పరిధిలో, చట్టసభలో నిర్ణయాలు అనుకూలంగా తీసుకోవాలనుకోవడం తప్పులేదు. కానీ ప్రాథమిక రాజ్యాంగ సూత్రాలను అతిక్రమించకూడదు. ఆ ఎరుకతో ప్రజాస్వామ్య విలువలను ఎన్నుకోబడిన ప్రభుత్వాలు పాటించకతప్పదు. పాటించనప్పుడు, హక్కుల పరిరక్షణలో గళం ఎత్తకతప్పదు. ప్రజలను ఎడ్యుకేట్ చేయవలసిన బాధ్యత మీడియా మీద, ప్రజాస్వామ్య పరిరక్షకుల మీద ఉంది. సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి అన్ని విధాలా బాధ్యుడై, జవాబుదారీగా ఉండే సెంట్రల్ ఎలక్షన్ కమిషనర్ (సి.ఇ.సి)ని ఎంపిక చేసే ప్యానల్‌లో చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (ప్రధానమంత్రి నేతృత్వంలో) ప్రతిపక్ష నాయకుడితోపాటు సభ్యులుగా పార్లమెంట్ చట్టాన్ని ఈ విషయంలో తెచ్చేంతవరకూ ఉండాలని సుప్రీంకోర్టు మార్చి నెలలో రూలింగ్ ఇచ్చింది. కానీ ఆగస్టు 10, 2023న కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లులో చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బదులుగా ప్రధానమంత్రి ఎంపిక చేసిన కేబినెట్ మినిస్టర్, ప్రతిపక్ష నాయకుడు సెలక్షన్ ప్యానల్‌లో ఉండాలని ప్రతిపాదించింది. ఇది వివాదాస్పదంగా మారింది. సహజంగానే విపక్షాలు గగ్గోలు పెడ్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం తమను సమర్థించే, తమ చెప్పుచేతల్లో ఉండే సెంట్రల్ ఎలక్షన్ కమిటీని ఏర్పరిచే ఈ విధానాన్ని ప్రతిపక్షాలే కాదు, చాలా మంది తప్పు పడుతున్నారు. అయితే మరికొందరు సుప్రీంకోర్టు రూలింగ్‌ను సపోర్ట్ చేసేవారు కూడా అసలు సమస్యే లేదు. కావాలని పనిలేని మేధావులు దీన్ని సమస్యగా సృష్టిస్తున్నారు. నిజానికి కోర్టు చెప్పింది ఒకటయితే విషయానికి రంగుపులిమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని సమస్య కానిదానిని సమస్యగా చిత్రీకరిస్తున్నారు.సుప్రీంకోర్టు అన్నదల్లా ఒక్కటే. ఇంతవరకూ ఈ విషయంలో ఎందుకు చట్టాన్ని చేయలేదు. రాజ్యాంగం ఈ విషయంలో చట్టం చేయాలని సూచించింది కదా! మీరు చట్టం చేసేవరకూ మేము సూచించిన ప్రకారం ప్యానల్ సి.ఇ.సిని, ఇ.సిలను ఎంపిక చేస్తుంది. అంతవరకూ ప్యానల్‌లో సభ్యులు మేము చెప్పిన విధంగా ఉంటారు. పార్లమెంట్‌కు చట్టాలు చేసే అధికారం ఉంది. సుప్రీంకోర్టుకు ఆ చట్టాలను న్యాయపరిధిలో సమీక్షించే అధికారం ఉంది అని మాత్రమే చెప్పింది అని అంటారు. అసలు సమస్య ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్ నియామకాలలో తమకు అనుకూలంగా వ్యవహరించే వారినే ఎంపిక చేసేందుకు ప్రయత్నిస్తున్నదని, అదే నిజమైతే ఇది పెద్ద సమస్యగానే భావించకతప్పదు. ప్రజాస్వామ్య విధానాలను ప్రభుత్వం బలహీనపరిచే ఏ అంశాన్ని అయినా, చట్టాన్ని అయినా కోర్టులు, ప్రజాభిప్రాయాలు సరిచేయక తప్పదు. సుప్రీంకోర్టు 2017లో ఇచ్చిన ఒక జడ్జిమెంట్‌లో చట్టం లేకపోయినా ఎలక్షన్ కమిషన్ పనితీరును ముఖ్యంగా కొత్తగా స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఎలక్షన్ కమిషనర్ సుకుమార్ సేన్ మొట్టమొదటి ఎలక్షన్‌ను నిర్వహించిన తీరును ప్రశంసించింది. అదే విధంగా శేషన్,ఎలక్షన్ కమిషన్ మీద ప్రజలు గౌరవాన్ని పెంపొందించుకునేలా పనిచేశారని కూడా మెచ్చుకుంది. ఎగ్జిక్యూటివ్, కమిషన్‌లోని సభ్యులను, చీఫ్‌నూ సెలెక్టు చేయడం (ఇంతవరకూ రాజ్యాంగంలో చెప్పినట్లుగా కమిషన్‌ను చట్టప్రకారం ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టకపోవడం వల్ల)జరుగుతున్న విధానాన్ని మార్చక తప్పదన్న సూచనను సుప్రీంకోర్టు చేయడం సహేతుకమే! ఐఎయస్ ఆఫీసర్లను, ఇతర బ్యూరోక్రాట్స్‌ను సభ్యులుగా నియమించడం వల్ల ఇప్పటి వరకూ ఎన్నో విషయాల్లో విమర్శలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు రాజ్యసభలో ప్రతిపాదించిన బిల్లులోనిఅంశం ఒక విషయాన్ని స్పష్టపరుస్తున్నది.ఆ బిల్లు చట్టమవుతే, ప్రధానమంత్రి, తోటి మంత్రి, ప్రతిపక్ష నాయకుడు ఆ ప్యానెల్‌లో ఉన్నా తమకిష్టమైన ఎలక్షన్ కమిషనర్లను నియమించుకొనే అవకాశాన్ని పొందుతారు. ఇది ఎంతవరకు సమంజసం? శేషన్ లాంటివాళ్లు నూటికో కోటికో ఒక్కరు ఉంటారు.ఏకసభ్య కమిషన్‌గా ఉన్నప్పుడు శేషన్ పని విధానం నిక్కచ్చిగా ఉండేది. త్రిసభ్య కమిషన్‌గా మారినప్పుడు శేషన్ లాంటివారు కూడా బలహీనంగా మారకతప్పని పరిస్థితి చూశాం. సుప్రీంకోర్టు ఇచ్చిన రూలింగ్ పాటించడానికే బిల్లు ప్రభుత్వం తీసుకొని వచ్చింది. పార్లమెంటులో ఏ విధంగా చర్చలు జరుపుతారో చూడాల్సి ఉంది.ఎన్నికలు పక్షపాత రహితంగా నిర్వర్తించాల్సిన బాధ్యత ఎలక్షన్ కమిషన్‌ది. దానిని గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. కొత్తగా స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో ఎన్నికల కమిషన్ ఒకటి ఉందని, ఎన్నికలు సక్రమంగా నిర్వహించే బాధ్యతా, సర్వహక్కులు ఉన్నాయని చాలా మందికి తెలియదు. ఇప్పుడు అందరికీ అవగాహనలో ఉన్న విషయం ఎన్నికల కమిషన్‌లో ఎవరు ఉన్నా ప్రభుత్వాల చేతుల్లో కీలుబొమ్మలు కాకూడదని.మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే ఎన్నికల కమిషనర్‌ను తొలగించడం. ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులో సి.ఇ.సిని తొలగించాలంటే సుప్రీంకోర్టు జడ్జిని తొలగించే విధానాన్నే పాటించాలి. ఇ.సిలను కూడా ఆ విధంగానే తొలగించాలి అని ఉంది. కానీ నిపుణులు బిల్లులోని ఈ అంశాన్ని అంగీకరించడం లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 క్లాజ్ 5 ప్రకారం సి.ఇ.సి, ఇ.సిల సర్వీసు విధానాలను పార్లమెంట్ చట్టంగా తేవాలి. కానీ సి.ఇ.సి విషయంలో సుప్రీంకోర్టు జడ్జిని తొలగించే విధానాన్ని పాటించాలి. ఇ.సిలను తొలగించడం, సి.ఇ.సి సిఫార్సు మేరకు ప్రసిడెంట్ ఆఫ్ ఇండియా చేయవచ్చా? రాజ్యాంగంలోని ఈ నిబంధనను పార్లమెంట్ సవరించలేదు. రాజ్యాంగం సవరిస్తేనే అది సాధ్యం. ఇలాంటివి కూలంకషంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. ఏదిఏమైనా వివాదరహితమైన, నిష్పాక్షికతను పాటించే కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఉంటేనే ప్రజలలో ఎన్నికలన్నా, ప్రజాస్వామ్యం అన్నా విశ్వాసం సడలదు. ఆ బాధ్యత ఏ పార్టీ అధికారంలో ఉన్నా తీసుకోకతప్పదు. అప్పుడే రాజ్యాంగాన్ని పదికాలాలపాటు ప్రజాశ్రేయస్సు కోసం ప్రజాస్వామ్య విలువల కోసం నిలిపినవాళ్లమవుతాం.ఎలక్షన్ కమిషన్ అంశంలోని మార్పుని అటుంచితే మరో ముఖ్యమైన మార్పు కేంద్ర ప్రభుత్వం ఆలోచనలలో ఉందని మీడియా బహిర్గతం చేయడం వల్ల ఆ అంశం చర్చనీయాంశంగా మారటమే కాదు ప్రజాస్వామ్యానికి మరో సవాలుగా మారబోతున్నదా అన్న అనుమానాలకు కూడా తావిస్తున్నది. సిబిఐని ఇడిని (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను) అంటే రెండు సంస్థల అధినేతలను చీఫ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కిందికి తెచ్చి ప్రధానమంత్రికి రిపోర్టు చేసేవిధానాన్ని ఆలోచిస్తున్నారని ప్రభుత్వ వర్గాల వల్ల తెలుస్తున్నది. అది నిజమో కాదో పూర్తిగా తెలియదు. సార్వత్రిక ఎన్నికలు కొన్ని నెలల్లో జరగబోయే ముందు సిబిఐ, ఇడి చర్యలు ప్రతిపక్షాలే కాకుండా కోర్టులే విమర్శిస్తున్న ఈ తరుణంలో ఇలాంటి చర్యను కేంద్రప్రభుత్వం తలపెడ్తే మరిన్ని విమర్శలకు తావిచ్చినట్లవుతుంది. సంజయ్‌కుమార్ మిశ్రాను సి.ఇ.వోగా (ఆయన ఇ.డి డైరెక్టర్ పదవి సెప్టెంబర్ 15కు ముగుస్తుంది) ఈలోపు నియమిస్తారనే ఊహాగానాలకు మీడియా తెరలేపింది. ఇ.డి, ఆర్థిక నేరాలతోపాటు, మనీలాండరింగ్, ఫారిన్ ఎక్స్ఛేంజ్ మానేజ్‌మెంట్ యాక్ట్ విషయాలను చూస్తుంది. సి.బి.ఐ అవినీతి కేసులను పరిష్కరిస్తుంది. ఈ రెండు వ్యవస్థల కేసులు 'ఓవర్ లాప్' అవుతున్నాయన్న విషయాన్ని దృష్టిలోఉంచుకొని ప్రభుత్వం ఈ ఆలోచన చేస్తున్నట్లుగా వినికిడి. మిశ్రా ఈ పదవిలోకి వస్తారన్న వదంతి మరిన్ని విమర్శలకు దారితీస్తుంది.ఇ.డిగా 2018 నుంచి ఉన్నారు. మిశ్రా పదవీకాలంలో చాలామంది విపక్ష నాయకులు కేసులు ఎదుర్కొన్నారని అంటారు. బిజెపికి అందుకే ఈ అధికారి దగ్గరయ్యారని విపక్షాలు ఆడిపోసుకుంటున్నాయి. సుప్రీంకోర్టు కూడా ఈ అధికారి పదవిని పదేపదే పొడిగించటాన్ని ఖండించడమే కాకుండా 'వీరొక్కరేనా ఈ పదవిని నిర్వహించడానికి అర్హులు' అన్న రీతిలో కూడా ప్రశ్నించింది. ఇన్ని విమర్శల మధ్య కేంద్ర ప్రభుత్వం మిశ్రాకు ఈ కొత్త పదవిని కట్టబెట్టాలన్న ఆలోచనను చాలా మంది హర్షించలేకపోతున్నారు. చంద్రయాన్-3 విజయం తర్వాత కేంద్రప్రభుత్వం ఇలాంటి విమర్శలను ఎదుర్కొనటం కొంచెం ఇబ్బంది కలిగించే పరిణామమే. అయితే ప్రజాస్వామ్యం మనదేశంలో మనగలగటానికి కారణం వివేచనను, జ్ఞానాన్ని తోసిరాజనే ప్రభుత్వాధినేతలు లేకపోవడం. ఎమర్జెన్సీ విధించిన ప్రధాని ఇందిరాగాంధీ, వేలసంవత్సరాల్లో కూడా అలాంటి చర్య ఉండదు అని విపరీత పరిణామాలకు కారణమైన ఎమర్జెన్సీని ఉపసంహరించుకొని ఎన్నికలు పెట్టడమే కాకుండా అపజయాన్ని ధైర్యంగా స్వీకరించింది. అదేవిధంగా వాజ్‌పాయ్ లాంటి నాయకులు ప్రజాస్వామ్య పరిధులు దాటడానికి ఎన్నడూ సాహసించలేదు. సాధ్యమైనంతవరకు సమన్వయంతోనే పాలన సాగించి ప్రజలకు ప్రీతిపాత్రులయ్యారు. ప్రస్తుత ప్రధానమంత్రి కూడా తన పార్టీని బలోపేతం చేయాలనే ప్రయత్నిస్తారు తప్ప ప్రజాస్వామ్య విలువలను గౌరవించి, ఆచరించడానికే కృషిచేస్తారనే విశ్వాసం ప్రజలలో ఉంది. అందుకనే రెండుసార్లు విజయఢంకా మోగించి మరోసారి ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో మెజార్టీ ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ చర్యా తలపెట్టరనే నమ్మకం ఉంది. ఆ విధంగా ఉండాలని, అప్పుడే ప్రజాస్వామ్యం ఈ దేశంలో బలంగా వేళ్లూనుకుంటుందని ఆశిద్దాం. ●

సాధారణంగా ప్రతి వారు 'నాకు' ముక్తి కావాలనుకుంటారు. ఇది సరికాదు. 'నాకు' అనే పదం నుండి విముక్తి కావాలి.



రమణ మహర్షి

మేధ పెరిగే కొద్దీ ప్రతి మనిషిలోని ప్రత్యేకతను గుర్తిస్తాం. సగటు మనుషులకు మనుషులంతా ఒక్కటిగానే కన్పిస్తారు.



బ్లైస్ పాస్కల్

# జీవనోపాధి కల్పించలేని చదువులు వ్యర్థం!

బుగ్గన మధుసూదనరెడ్డి

కోటి విద్యలు కూటి కోసమే అంటారు కానీ ఎంతో విలువైన డిగ్రీ చదువులు సైతం పొట్ట నింపలేని దారుణ పరిస్థితి. కేంద్రంలో ఏ ప్రభుత్వమున్నా ఏమున్నది గర్వకారణం. అటు యుపిఏ సర్కారు అయితేనేమి ఇటు ఎన్డీయే సర్కారు అయితేనేమి దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించడంలో వారి విద్య అర్హతకు తగ్గట్లు ఉద్యోగం కల్పించడంలో మాత్రం మనదేశ పాలకులు ఘోర వైఫల్యం చెందుతూనే ఉన్నారు. కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి వాటి ద్వారా చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిందిపోయి ఉన్న పరిశ్రమలే సమస్యల వలయంలో చిక్కుకొని దేశవ్యాప్తంగా మూతపడుతుంటే ముఖ్యంగా గత రెండేళ్ల కరోనా మహమ్మారి విలయతాండవం చేయడంతో ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దయనీయ పరిస్థితుల్లో చాలా పరిశ్రమ యజమానులు చేతులెత్తేసి ఆయా పరిశ్రమలను షట్‌డౌన్ చేసేశారు అనేది ఎవరు కాదనలేని వాస్తవం. మరీ దేశవ్యాప్తంగా మూతపడిన చిన్న, పెద్దతరహా పరిశ్రమల పునరుద్ధరణకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడం, ఆయా పరిశ్రమలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడంలో మన కేంద్ర ప్రభుత్వం అత్యంత బాధ్యతారాహిత్యంతో, నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుండటం అటు పరిశ్రమల యాజమాన్యాలు, ఇటు అందులో ఉద్యోగం కోల్పోయిన నిరుద్యోగులు కూడా ఈ దారుణ వైఖరి ఏ మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు అనేది ఎవరూ కాదనలేని పచ్చి నిజం. మరోవైపు ఎన్నికలముందు దేశవ్యాప్తంగా ఆయా పార్టీల నాయకులు మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తాం మీ జీవితాలలో వెలుగు నింపుతాం అని వాగ్దానం చేసిన



ఆ నోటి నుండే తీరా ప్రజల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత ముందు తమ ఇంటిని చక్కబెట్టుకోవాలనే పేరాశ, దురాశతో కొంత మంది నాయకులు ఉన్న పరిశ్రమలలోనే రాజకీయాలు నడిపేకాసులు దండుకొని ఆ పరిశ్రమల, ఫ్యాక్టరీల ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా మోసపూరిత వ్యక్తిత్వంతో నిరుద్యోగుల ఉసురు తీస్తున్న వైనం కూడా చాలా హాస్యాస్పదమైన, సిగ్గుచేటైన విషయం. ఇలా ఏ విధంగా చూసినా చదువుకున్న పేద, మధ్యతరగతి యువత తమ పొట్టనింపుకోవడం, తనకున్న విద్యతో డిగ్రీలతో తన కుటుంబ సభ్యులను పోషించుకోవడం కూడా గగన కుసుమంగా పరిణమించడం అత్యంత బాధాకరం. అయితే కొద్దోగొప్పో ఆస్తులు ఉన్న చదువుకున్న యువతకు నిరుద్యోగం అనేది పెద్ద సమస్యగా పరిణమించదు. అదే ముందూ వెనుక ఏమి లేని చదువుకున్న నిరుపేద, మధ్యతరగతి యువత ఎటూ పాలుపోలేని స్థితిలో వ్యవసాయ కూలీలుగా, ఆయా పరిశ్రమలలో కార్మికులుగా మారిపోయే దారుణ పరిస్థితులను కల్పించుకుంటున్నారు అనేది అక్షరసత్యం. ఏదిఏమైనా ఈ నిరుద్యోగ సమస్య మూలాన యువత ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి చదివించిన తల్లిదండ్రులకు సరైన న్యాయం చేయలేక సతమతమవుతున్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఏదైనా జీవనోపాధి కల్పించేలా సత్వరమే చర్యలు తీసుకోవాలి. లేకపోతే దేశవ్యాప్తంగా ఉన్నత చదువులు అభ్యసించిన పేద, మధ్యతరగతి యువత జీవనోపాధి లభించక తీవ్ర నిరాశ నిస్పృహలకులోనై మరో గత్యంతరం లేక ఆత్మహత్యలవైపు మొగ్గుచూపే ప్రమాద పరిస్థితులు ఉత్పన్నం అవ్వడం తథ్యం.ఇక దేశవ్యాప్తంగా అలాంటి దౌర్భాగ్యస్థితి ఏర్పడకుండా ఉండాలంటే ఈ ఎన్డీయే ప్రభుత్వం నిరుద్యోగ యువతకు జీవనభృతి కల్పించి యుద్ధప్రాతిపదికన ఆదుకోవాలి.నిరుద్యోగ యువత బతుకుచిత్రం మారాలి.వారు తిండి,బట్టకు, గూడుకు ఎలాంటి ఢోకా లేకుండా జీవించే రోజు ఒకటి రావాలని మనమంతా కోరుకుందాం. ●

# ప్రజావాక్కు



## నియంతృత్వ పాలన

ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వం అంటూ కెసిఆర్ తాజాగా బెదిరించడం ఆయన నియంతృత్వపాలనకు నిదర్శనం. ఒకప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాసే పత్రికలనే ముందూ చదివే ముఖ్యమంత్రులు ఉన్నారు. ప్రభుత్వ లోపాల్ని, ప్రజాసమస్యల్ని ప్రతిబింబించే వివిధ పత్రికల క్లిప్పింగుల్ని తెప్పించుకుని వాటి పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసుకున్న పాలకులు ఎందరో. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసే పత్రికల్ని వదలను అంటూ కెసిఆర్ తన అక్కసును వెళ్లగక్కడం సరైనది కాదు. ప్రభుత్వానికి నష్టం కలిగించే వార్తలు రాస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. కానీ జర్నలిస్టులకు జ్ఞానం, విజ్ఞానం ఉండాలి అంటూ వారిని పాములతో పోల్చడం విజ్ఞత అనిపించుకోదు. ముఖ్యమంత్రి అయ్యాక కెసిఆర్ మీడియాపై తన ధోరణి మార్చుకుని, వారికి ఇచ్చిన హామీల్ని మరచిపోయారు.ఇప్పటికైనా జర్నలిస్టులు రాసే వ్యతిరేక వార్తలపై సమీక్షించుకొని పాలనలో అవసరమైన మార్పులు తీసుకురావాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడకూడదని అందరికీ తెలుసు. అయితే దానిని పాటించడంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు. డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్‌లు ఉపయోగించడం వల్ల సంభవించే రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు అధికమవుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా నాణ్యమైన హెల్మెట్లు ధరించాలి. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి. హెల్మెట్ ధారణపై నిర్లక్ష్యం వహించరాదు. అనేక కారణాల వల్ల యేటా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండడం బాధాకరం.

-పి.మహమ్మద్ రఫి, హైదరాబాద్

## భూకబ్జాలు

గత పదిహేను సంవత్సరాల క్రితంపేదలకు ప్రభుత్వం పంచిన ఇళ్ల స్థలాలు కొందరి భూకబ్జాదారుల వలన అక్రమ నిర్మాణాలు చేపట్టినవారిపై తగిన చర్యలు తీసుకోవాలి. తహశీల్దార్ కార్యాలయాలలో ఇళ్ల స్థలాల కొలతలు ఉంటాయి. అన్యాయం జరిగితే స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదు. వికలాంగులు చాలా మంది అన్యాయానికి గురవుతున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

## చివరి దశలో విచారణ

రాష్ట్ర శాసనసభకు 2018లో ఎన్నికైన అభ్యర్థులపై ఓడిపోయినఅభ్యర్థులు2019లో వేసిన పిటిషన్లు ఇప్పుడు విచారణకు రావడం ఆశ్చర్యం వేస్తోంది. ఎందుకంటే కొద్ది నెలల్లో ఎన్నికలు జరగబోతున్నాయి.ఎన్నికైన వారు గత ఐదుసంవత్సరాలు శాసనసభ్యులుగా ఉండి అన్నిఅధికారాలు అనుభవించి జీత భత్యాలు కూడా పొందారు. గెలిచిన వారిపై 19లో వేసిన పిటిషన్ ఇప్పుడు పదవి కాలం చివరి దశలో విచారణకు రావడం దురదృష్టకరం. గతంలో సుప్రీంకోర్టు ప్రజాప్రతినిధుల కేసులను త్వరగా చేపట్టి కొద్ది నెలల్లోనే తీర్పు ఇవ్వాలని చెప్పింది. కానీ ఈ కేసుల పదవి చివరి రోజుల్లో రావడం వల్ల ఏమి ప్రయోజనం? తీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు ఎన్నికైన వారు తిరిగి సుప్రీం కోర్టుకు వెళతారు. మళ్లీ కాలయాపన. ఇలా ఎన్నాళ్లు ఈ కేసులు కోర్టుల చుట్టూ? అర్థంకాదు. తొందరగా పిటిషన్ వేసిన సంవత్సరం లోపల తీర్పు వచ్చే విధంగా సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వాలి. ఎన్నికైన వారికి వ్యతిరేకంగా తీర్పు వచ్చి సభ్యత్వం రద్దు అయినప్పుడు వారు పదవి కాలంలో తీసుకున్న జీతభత్యాలు కూడా ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలని ఆదేశాలు కూడా ఇవ్వాలి.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

## నిధులు కేటాయించాలి

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్య అవసరాల కోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్,టిఎస్‌జిఎల్ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలల తరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## జనరిక్ మందులపై అవగాహన అవసరం

కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లోని కొందరు వైద్యులు రోగులకు బ్రాండెడ్ మందులు రాస్తున్న దృష్టాంతాల నేపథ్యంలో వీటికి బదులు చౌకగా లభించే జనరిక్ మందులనే రాయాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక జారీ చేయడంతోపాటుగా ఆస్పత్రుల ప్రాంగణాలకు మెడికల్ రిప్రజెంటేటివ్‌ల రాకపోకలను పూర్తిగా తగ్గించేలా చూడాలని సూచించడం చాలా హర్షణీయం. దీనివలన రోగులపై ఆర్థిక భారం తగ్గుతుంది.

- డి. మోహన్, శ్రీకాకుళంజిల్లా

# స్కూళ్లలో మొబైల్‌ఫోన్ల నిషేధం సాధ్యాసాధ్యాలు



వాసిలి సురేష్

ఇటీవల కాలంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరగతి గదుల్లో మొబైల్ ఫోన్ల వినియోగం, వినియోగ సమయం, నియంత్రణ కోసం మార్గదర్శకాలను విడుదల చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలోని పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యాసంస్థలలో మొబైల్ ఫోన్ వినియోగం కోసం జారీ చేసిన మార్గదర్శకాలు ఏమిటంటే ఏ ఉపాధ్యాయుడూ మొబైల్ ఫోన్లను తరగతి గదులకు తీసుకువెళ్లకూడదు. ఉపాధ్యాయులు బోధనా సమయాల్లో సొంత ప్రయోజనాల కోసం వ్యక్తిగతంగా మొబైల్ ఫోన్‌లను ఉపయోగించడం నిషేధించబడింది. ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయునితో సహా ఉదయం వారి వారి హాజరును వేసిన వెంటనే తమ మొబైల్ ఫోన్లను సైలెంట్ మోడ్‌లో ఉంచాలి. ఒక ఉపాధ్యాయుడు బోధన కోసం మొబైల్ ఫోన్‌ను ఉపయోగించాలని భావిస్తే దాని గురించి తాను ముందుగానే తమ లెసన్‌ప్లాన్‌లో మొబైల్ ఎందుకు ఉపయోగించాలనుకుంటున్నామో రాసి ప్రధానోపాధ్యాయుని దగ్గర ఆ లెసన్‌ప్లాన్‌లో సంతకం చేయించుకొని ధ్రువీకరించుకున్న తర్వాత మొబైల్‌ని ఉపయోగించాలి. ఇది స్పష్టంగా పేర్కొన్న విద్యా లక్ష్యాల ఆధారంగా ఉండాలి. ఏదైనా అనివార్య కారణాల వల్ల మొబైల్ ఫోన్ తీసుకోవాల్సిన సందర్భం వచ్చినప్పుడు ఉపాధ్యాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. సరైన కారణాలను నిర్వహించాల్సిన రిజిస్టర్‌లో నమోదు చేయాలి. కారణం కచ్చితంగా వివరంగా ఉండాలి. పరిపాలనా బాధ్యతలలో మొబైల్ వినియోగం గురించి వివరణ ఏమిటంటే మొబైల్ వినియోగం అవసరమయ్యే అడ్మినిస్ట్రేటివ్ పనులు, ఉపాధ్యాయులు హాజరు, విద్యార్థుల హాజరు మార్కింగ్ యాప్, మధ్యాహ్న భోజన పథకం, జగనన్నగోరు ముద్ద, ఇతర సూచించిన కార్యకలాపాలు బోధన సమయం ప్రారంభానికి ముందే చేయాలి. అనగా ఉదయం 9.30కి ముందు లేదా సాయంత్రం 4గంటల తర్వాత మాత్రమే వాడాలి. ఈ నియమాలను అనుసరించకపోతే ఎటువంటి క్రమశిక్షణా చర్యలు అమలు చేస్తారంటే స్కూళ్లలో మొబైల్ ఫోన్ నిషేధం ఆదేశాలను పాటించకుంటే అటువంటి చర్యలను తీవ్రంగా పరిగణించబడి కఠిన చర్యలు తీసుకోబడతాయి. ఏ ఉపాధ్యాయుడు అయినా బోధనా సమయంలో సెల్‌ఫోన్



వినియోగ విధానాన్ని ఉల్లంఘిస్తే ఈ కింది దశలలో చర్యలు తీసుకోబడతాయి. స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మొబైల్ ఫోన్లు వినియోగించడం మొదటి సారి గమనించినప్పుడు ప్రధానోపాధ్యాయులు లేదా పర్యవేక్షణాధికారి ద్వారా ఉపాధ్యాయుని మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. పాఠశాల రోజు ముగిసే వరకు ఆఫీసు గదిలో ఉంచబడుతుంది. రోజు చివరిలో ఇంకోసారి ఈ నేరాన్ని పునరావృతం చేయకూడదని వారిని మందలించి వారి ఫోన్ వారికి ఇవ్వడం జరుగుతుంది. మరలా రెండవసారి కూడా మొబైల్ ఫోన్ టీచర్ వినియోగిస్తుంటే ప్రధానోపాధ్యాయులు ద్వారా మొబైల్ ఫోన్ లాక్కోబడుతుంది. మండల విద్యాశాఖాధికారికి ఈ విషయాన్ని తెలియపరచి పాఠశాల రోజు ముగిసే వరకు ఆఫీసురూమ్‌లో ఉంచబడుతుంది. తర్వాత తగు వివరణ ఇచ్చి మండల విద్యాశాఖాధికారి దగ్గర నుంచి ఉపాధ్యాయులు తమ ఫోన్‌ని తీసుకోవాలి. మరలా మూడవసారి కూడా మొబైల్ ఫోన్ వాడితే ఫోన్ స్వాధీనం చేసుకొని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపడం జరుగుతుంది. తప్పు చేసిన ఉపాధ్యాయులు తగు వివరణ ఇచ్చి ఆ వివరణని తమ సర్వీసు పుస్తకంలో నమోదు చేసి తమ మొబైల్ ఫోన్ తీసుకోవలసి ఉంటుంది. స్కూళ్లలో మొబైల్ ఫోన్ల నిషేధం శుభపరిణామంగా చెప్పవచ్చు. దీనివల్ల ఉపాధ్యాయులు తమ బోధనా సమయాన్ని పూర్తిస్థాయిలో తరగతి బోధనకే వినియోగించే వెసులుబాటు కలుగుతుంది. అయితే ప్రతీరోజూ అనేక ఆన్‌లైన్ పనులు ఉపాధ్యాయులపై ఉంచి మొబైల్ ఫోను వినియోగంపై నిషేధం విధించిన మాత్రాన ప్రభుత్వం అనుకున్న లక్ష్యం చేరకపోవచ్చు. విద్యార్థుల అడ్మిషన్స్, అటెండెన్స్, మధ్యాహ్నభోజన పథకం నిర్వహణ, టాయిలెట్స్ మెయింటెనెన్స్ పర్యవేక్షణ, జెవికె కిట్లు పంపిణీ, షూ కొలతలు,నాడునేడు సంబంధించిన యాప్స్, పరీక్ష మార్కుల ఆన్‌లైన్ ఎంట్రీ, గతంలో స్కూలులో నిర్వహించే ఫార్మేటివ్ పరీక్షా ప్రశ్నాపత్రాలను కూడా మొబైల్‌లో వాట్సాప్ ద్వారా పంపించిన పరిస్థితి ఉంది. అదే విధంగా ఉపాధ్యాయులకు డ్యూటీ ఆర్డర్స్ కూడా వాట్సాప్ ద్వారా పంపించిన సందర్భాలు ఉంటున్నాయి. గతంలో ఉపాధ్యాయులకు ఇచ్చే శిక్షణ ఆన్‌లైన్ దీక్ష యాప్ ద్వారా ఉపాధ్యాయులు పూర్తి చేశారు. ఉపాధ్యాయుల శిక్షణకోసం, సమావేశాల కోసం యూట్యూబ్, వెబెక్స్ లాంటి ఆన్‌లైన్ సాధనాలు వినియోగిస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో ఉపాధ్యాయులు తమ మొబైల్ ఫోన్ వినియోగంపై నిషేధం విధించడంతో ప్రయోజనం ఎంతవరకు సఫలీకృతం అవుతుందో చూడాలి. ప్రతిరోజూ ఏదో ఒక ఆన్‌లైన్ పనులు అత్యవసరం అంటూ ఉపాధ్యాయులు మొబైల్ ఫోన్లు వినియోగించేలా చేయడం తగదు. కాబట్టి ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ పనులు పూర్తిగా తగ్గించి తర్వాత మొబైల్ ఫోను వినియోగంపై నిషేధం విధించాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



# విజయవాడ వార్త



## అభివృద్ధి, వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలకు
# యువతే మార్గదర్శకం

### శాస్త్ర సాంకేతిక పరిశోధనా రంగాల్లో యువతరంగం అపార కృషి

ఆచార్య నాగార్జున వర్సిటీ-ప్రభాతవార్త : శాస్త్ర సాంకేతిక పరిశోధనా రంగాల్లో యువతరంగం అపార కృషిచేస్తోందని రాష్ట్ర గవర్నర్, వర్సిటీ కులపతి జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. మంగళవారం ఆచార్య నాగార్జునవర్సిటీ 39,40వ స్నాతకోత్సవ వేడుకల సభలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. అభివృద్ధి వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలకు యువతే మార్గదర్శకం అని అన్నారు. ప్రపంచ దేశాల అనుసంధానం జరుగుతున్న నేటి విప్లవాత్మక పరిణామ క్రమంలో శాస్త్ర

### ఆచార్య నాగార్జున వర్సిటీ 39,40వ స్నాతకోత్సవంలో గవర్నర్, వర్సిటీ కులపతి జస్టిస్ అబ్దుల్ నజీర్

సాంకేతిక రంగాల్లో యువతదే ప్రధాన పాత్రఅన్నారు. యువత భవిష్యత్తు నిర్మాతలు అని అన్నారు. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక పరిశోధనలే జ్ఞానానికి మూల స్తంభాలుగా ప్రపంచ గతిని మారుస్తున్నాయన్నారు. భారతదేశం ఉన్నత విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యం 2035 నాటికి ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 50శాతానికి చేరుకోవాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధించిన ఫలితాలు ప్రపంచ సవాళ్లను



అధిగమించి పర్యావరణ సుస్థిరతను, నైతికతను, మానవతకు బలాన్ని చేకూర్చాలని అన్నారు. ఆధునిక ప్రపంచానికి అత్యాధునిక వరం కృత్రిమ మేధస్సే అన్నారు. విద్యార్థులు సాధించే సాంకేతిక ఫలితాలు సమాజంలోని అన్ని రంగాలను వృద్ధిలోకి తీసుకురావాలని అన్నారు. పరిశోధన అనేది ప్రపంచ రహస్యాలను తెలుసుకోవటానికి గొప్ప ప్రయత్నంగా గవర్నర్ అభివర్ణించారు.

మెయిన్‌లో

## ఆకట్టుకున్న వయోలిన్, వీణా వాయిద్య సమ్మేళనం

విజయవాడ, ఆగస్టు 29,ప్రభాతవార్త : శాస్త్రీయ సంగీత పరిరక్షణకు , ఉత్కృష్టతను భావితరానికి అందించేందుకు ఆవిర్భవించిన శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారీ కార్యక్రమాల్లో భాగంగా ఇక్కడి శివరామకృష్ణ క్షేత్ర ప్రాంగణంలో ఏర్పాటైన వీణా వాదనం, వయోలిన్ వాద్యసమ్మేళనం సంగీత శ్రోతలను మంత్రముగ్ధులను చేసింది. సునాదంలో సుస్వరాల సుమాల జల్లును వర్షింపజేసింది. చిట్టాకార్తీక్ వీణావదనం, గాయత్రి విభావరి (చెన్నై) వయోలిన్ వాద్యం




హృద్యంగా అలరించాయి. పెరవలి జయభాస్కర్ మృదంగం, హెచ్ చంద్రకాంత్ ఘటంతో సహకరించారు. స్టార్ హాస్పిటల్స్, శ్రీ శివరామకృష్ణ క్షేత్రం సౌజన్యం ఈ కార్యక్రమం జరిగింది. సమితి ప్రధాన కార్యదర్శి సివి పర్యవేక్షించారు. అనంతరం సుప్రసిద్ధ గాత్రసంగీత విద్వాంసుడు, ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో సంగీత నిర్దేశకులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన మోదుమూడి సుధాకర్, అంజన దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, కొలనుకొండ శివాజీ కళాకారులను అభినందించారు.

## సాంకేతిక పరిజ్ఞానం పుస్తకాల స్థానాన్ని పూరించలేవు

వీరులపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త: విజ్ఞానంతో పాటు ఏకాగ్రతను పెంపొందించే కంపాస్ అనే రచనా పుస్తకాలను విజయవాడ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ దేవరకొండ శ్రీనివాసరావు మండల విద్యార్థులకు ఈ రోజు పంపిణీ చేశారు. ఆధునిక సమాజంలో సాంకేతిక




పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా పుస్తకాల స్థానాన్ని పూరించలేవనే నిర్ణయంతో, ఇదే గ్రామానికి చెందిన కర్నూలు నివాసియైన తుమ్మెపల్లి శ్రీనివాసరావు ఖరీదైన పుస్తకాలను మండలంలోని పాఠశాల విద్యార్థులకు, లైబ్రరీలకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు ప్రకాష్‌రావు, సత్యనారాయణ రెడ్డి, ఎస్సై మాబు సుభాని, అమర భాస్కరరావు పాల్గొన్నారు.

## తెలుగు భాషా,సంస్కృతుల పరిరక్షణ విద్యావ్యవస్థ పైనే ఉంది

గుంటూరు విద్య, ఆగస్టు 29, ప్రభాతవార్త : ఆయాప్రాంత,దేశాల సర్వతోముఖాభివృద్ధికి భాష,సంస్కృతుల పరిరక్షణ ఎంతైనా ఉందని ప్రజ్ఞ పాఠశాల కార ్యదర్శి మరియు కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ పేర్కొన్నారు. స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాల్లో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా వ్యవహారిక భాష రూపశిల్పి గిడుగు వెంకట రామ్మూర్తి 160వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాల బాలికలకు వ్యాసరచన చిత్రలేఖనం వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యావేత్త ఎం బ్రహ్మనాయుడు,పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టయోటా రూమియన్ విడుదల

విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త: టయోటా కిర్లోస్కర్ మోటార్, అధికారికంగా బుకింగ్‌ల ప్రారంభాన్ని, దాని తాజా ఆఫర్ పూర్తి సరికొత్త టయోటా రూమియన్ విడుదల చేసింది. ఆరు గ్రేడ్‌ల్లో వినియోగదారులకు అందుబాటులో పూర్తి ఉత్సాహాన్ని అసాధారణమైన కొత్త కాంపాక్ట్ బి-ఎంపివి ఆకర్షణీయమైన ప్రీమియం బాహ్య డిజైన్‌తో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందని భావిస్తున్నారు.

## నూతన విగ్రహాలతో వైభవంగా శోభాయాత్ర

గుంటూరు కల ్చరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త : స్థానిక అమరావతి రోడ్డులోని శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం పునః నిర్మాణం శ్రీవిఘ్నేశ్వరస్వామి,శ్రీ వీరాంజనేయస్వామి,శ్రీ అయ్యప్పస్వామి,జంట నాగులు మరియు ధ ్వజ,శిఖకలశములను ప్రతిష్ఠ మహోత్సవాలు సేవాసమితి చైర్మన్ బద్దిగం కోటిరెడ్డి,ఆలయ పాలకమండలి మరియు దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఆలయ పునఃనిర్మాణం విగ్రహ పునఃప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం మూలమంత్ర హోమాలు,పంచామృతా పంచగవ్య అదివాస సహితముంగా పంచ వింశతి కలశములతో స్వామివార్లకు ,ధ్వజమునకు,కలశములు,యంత్రములు అధివాసములు నిర్వహించారు. సాయంత్రం విశేషంగా పాల్గొన్న భక్తులతో మేళతాళాలతో శోభాయాత్ర నిర్వహించారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ


కంచికచర్ల, ఆగస్టు 29, ప్రభాతవార్త: కంచికచర్ల, నందిగామ మండల పరిధిలోని 83, నందిగామ నియోజకవర్గ ఈఆర్వో మరియు నందిగామ రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ ఎ.రవీంద్రరావు మంగళవారం కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో పోలింగ్‌స్టేషన్ నెం.212, 213 అండ్ 216,



కంచికచర్ల గ్రామంలో పోలింగ్ స్టేషన్ నెం.193, కేసర గ్రామంలో పోలింగ్ స్టేషన్ నెం.170, 171, 172, నందిగామ మండలంలోని నందిగామ మున్సిపాలిటీలో పోలింగ్ స్టేషన్ నెం.84 మరియు 102లో మరణ ఓటర్ల తొలగింపుకు సంబంధించి ఫామ్ ్ సను వెరిఫికేషన్ చేసి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఏఈఆరోవ, తహశీల్దార్ శంకర్ బాబు, డిటి నాగుల్ మీరా, నందిగామ ఆర్ఐ మరియు బూత్‌స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అతావుల్లా బాబా దర్గా అండ్ దర్బార్‌ను సందర్శించిన విజయనగరం దర్గా పీఠాధిపతి

ఎ కొండూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త: విజయనగరం బాబా మెట్టలో వేంచేసి ఉన్న హుజూర్ హజరత్ ఖాదర్ వలీబాబా దర్గా అండ్ దర్బార్ పీఠాధిపతి డాక్టర్ మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ సోమవారం రాత్రి ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం ఎఎంటికె దర్బార్ అండ్ దర్గాను నఖీబుల్ ఔలియా అలుపెరుగని అన్నదాత అతావుల్లా బాబా బొగ్దాది బాబా దర్గాను సందర్శించి చాదర్ సమర్పించి ప్రత్యేక దువా చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖలీలుల్లా షరీఫ్ వెంట



విజయనగరం హజరత్ ఖాదర్ వలీ దర్గా అండ్ దర్బార్‌కు కులమతాలకతీతంగా భక్తులు పాల్గొని ప్రత్యేక దువా జరిపి బాబా వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా విజయనగరం పీఠాధిపతి డాక్టర్ ఖలీలుల్లా షరీఫ్ దర్గాపై ప్రత్యేక చాదర్ పూలు, గందం సమర్పించి బాబా వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బొగ్దాద్, తాజ్ ఖాదర్ బాబు, మత గురువులు పాల్గొన్నారు. ఫకీర్ మేళాలతో ఇస్లాం సాంప్రదాయ ప్రకారం ఖలీలుల్లా షరీఫ్‌ను సన్మానించారు. అనంతరం బాబా వారి భక్తులకు లంగర్ షరీఫ్ నిర్వహించారు.

## 'స్టైలిష్ తెరెజా ఓర్టిజ్‌తో 'లైఫ్‌స్టైల్' భాగస్వామ్యం'

విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త: భారతదేశంలోని ప్రధాన ఫ్యాషన్ హబ్ లైఫ్‌స్టైల్ తాజా కలెక్షన్‌ను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. క్యాంపైన్ లుక్ కోసం స్టాక్‌హోమ్‌కు చెందిన స్టైలిష్ తెరెజా ఓర్టిజ్‌తో భాగస్వామ్య చేసుకున్న లైఫ్‌స్టైల్, ఆటమ్ వింటర్ కలెక్షన్ గురించి లైఫ్‌స్టైల్ మార్కెటింగ్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రోహిణీ హల్దియా మాట్లాడుతూ మనోజ్ఞతను స్వీకరించడానికి ప్రత్యేక శైలిని ప్రతిబింబిస్తాయన్నారు.

## ఉత్తమమైన విద్యకు 'యు' జీనియస్ నేషనల్ క్విజ్

విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త:యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విద్యార్థులకు నేషనల్ జనరల్ అవేర్‌నెస్ క్విజ్ పోటీలు నిర్వహించింది. మంగళవారం జాతీయ స్థాయిలో నిర్వహించిన 'యు' జీనియస్ నేషనల్ క్విజ్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో 450 పాఠశాలల నుండి సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్విజ్‌లో విజేతలను భారతదేశంలో గెలిచిన అన్ని జట్లతో పాటు ముంబైలో నిర్వహించే ఫైనల్ రౌండ్‌కు పంపుతారు. ఆ క్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఐపిఎస్ ఆఫీసర్ సిఐడి అడిషనల్ ఎస్పీ కెజివి సరిత మాట్లాడుతూ జీవితంలో విద్య యొక్క ఆవశ్యకతను వివరిస్తూ సోషల్ మీడియా మరియు ఇంటర్నెట్‌ను సురక్షితమైన మార్గాల్లో ఉపయోగించుకొని సమాజం పట్ల అవగాహనతో మెలగాలని, ఆ క్రమంలో తమను తాము కాపాడుకునే మార్గాలు తదితర అంశాలపై ప్రేరణాత్మక ప్రసంగాన్ని అందించారు. ఈ పోటీలో



గెలుపొందిన విజయవాడ అట్కిన్‌సన్ సీనియర్ సెకండరీ స్కూల్‌కు సాయి ఈప్సిత, ఎమ్ శ్లాఘనకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అనంతరం జోనల్ మేనేజర్ నవనీత్‌కుమార్ ప్రసంగిస్తూ విద్యార్థులు విద్య సంబంధిత క్విజ్ పోటీల్లో మరియు ఒలింపియాడ్స్‌లో పాల్గొనేలా ప్రోత్సహించారు. 12వ తరగతి తర్వాత నిర్వహించే జెఈఈ, నీట్ వంటి వివిధ పోటీ పరీక్షల గురించి వివరించారు. ఆ క్రమంలో తల్లితండ్రులతో ముఖాముఖి సంభాషిస్తూ సుకన్య సమృద్ధి యోజన, యూనియన్ ముస్కాన్, విద్యారుణం, లైఫ్ బ్రైట్ చైల్డ్ పాలసీ, లిటిల్ చాంప్ ప్లాన్ వంటి పిల్లలకు ఉపయోగపడే బ్యాంకు ప్రోగ్రామ్‌లను తెలియపరిచారు. కార్యక్రమంలో డిప్యూటీ జోనల్ హెడ్స్ ఎ.శారదమూర్తి, పివిజెన్ మూర్తి, మురళి పార్ధసారధి, రీజనల్ హెడ్ ఎం శ్రీదర్, సిబ్బంది పాల్గొన్నారు.

## 'లిపియస్ సేవలు మరింత విస్తృతం'

విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త: మాంసం మత ్స్య అవసరాలకు ఒన్‌స్టాప్ షాప్‌గా గుర్తింపు దక్కించుకున్న లిపియస్ తన సేవలు అందుబాటులోకి తీసుకొచ్చి ఇటీవలే ఎనిమిదేళ్లు పూర్తి చేసుకుంది. ప్రత్యేకమైన రివార్డు ఆధారిత కార్యక్రమం లిపియస్ ఇన్ఫినిటిని ప్రారంభిస్తున్నామని లిపియస్ ప్రకటించింది. ఈమేరకు లిపియస్ సహ వ్యవస్థాపకుడు వివేక్ గుప్తా వెల్లడించారు.

## వివిఐటిలో ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం

పెదకాకాని,అగస్టు29,ప్రభాతవార్త: ( క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌ఛంద్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించు జాతీయ క్రీడా దినోత్సవాన్ని వివిఐటి కళాశాల నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జి.వెంకటేశ్వరరావు,వివిఐటి ప్రిన్సిపాల్.వై.మల్లిఖార్జునరెడ్డి హజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి జి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి మూడు ఒలంపిక్ బంగారు పతకాలని అందించిన గొప్పమనిషి ధ్యాన్‌ఛంద్ అని అన్నారు,విద్యార్థులు నిత్యం క్రీడలలో పాల్గొనాలనీ ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవాలని తెలిపారు. క్రీడలు జీవితంలో ఎంతో విలువైనవనీ,జీవితాన్ని మార్చేశక్తి క్రీడలకు ఉందని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎన్,కుమారస్వామి,డా. కె.గిరిబాబు,ఎన్. అరుణ్‌కుమార్,ఎమ్.గిరిధర్,అధ్యాపకులు పాల్గొన్నారు.



# జగన్ సైకో విధానమే తెలుగుదేశం గెలుపుకు దోహదపడుతుంది అదే మా నమ్మకం

**మాజీ మంత్రి రాజేంద్రప్రసాద్**

**తెనాలి, ఆగస్టు 29, ప్రభాత వార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రానికి పట్టిన పెద్ద సైకో అని అతను చేసే పనులే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి దోహదపడతాయని జగన్ చేష్టలే తమ నమ్మకమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాలకుల తీరును ఎద్దేవ చేశారు. మంగళవారం స్థానిక ఎన్‌వీఆర్ కళ్యాణ మండపంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన తెలుగుదేశం నియోజకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ ఏజెంట్లు, యూనియన్, క్లస్టర్ ఇన్‌చార్జిల కార్యచరణపై అవగాహన కల్పించారు.



సెప్టెంబర్ 1నుండి 45రోజుల పాటు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు భవిష్యత్‌కు గ్యారెంటీ వేదిక ఇంటింటికి వెళ్ళి రిజిస్ట్రేషన్ కార్యచరణ అంశాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఇచ్చే గ్యారెంటీ రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ అని, బూత్ కన్వీనర్లు, యూనియన్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, టెలిగ్రామ్ బాటలో అప్‌లోడ్ చేయించి టెలిగ్రామ్ నుండి వచ్చే భవిష్యత్‌కు గ్యారెంటీ పేరిట ఇటీవల చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మ్యానిపెస్టో సూపర్ 6 పథకాల సర్టిఫికెట్స్ ఇవ్వాలని సూచించారు. అదే విధంగా రాష్ట్రంలో పోలీసు అధికారులు వారి పరిమితి దాటి టిడిపి కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారని, అటువంటి విధానాలను చుస్తూ ఊరుకోబోమని, రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, ఎవరు ఏమి ఇచ్చారో అవి అన్ని తిరిగి ఇచ్చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే విషయాన్ని ప్రస్తావిస్తూ ఎమ్మెల్యే లోకల్ అంటాడని వాస్తవంగా ఎమ్మెల్యే లోకల్ అయితే తెనాలి రాజధాని పరిధిలో ఉందని, రాజధానిగా అమరావతి కావాలని డిమాండ్ చేయగలవా అంటూ ప్రశ్నించారు. నువ్వు మళ్ళీ తెనాలిలో గెలవాలంటే అమరావతిని రాజధానిగా ఒప్పుకుని తెనాలి రాజధానిలో భాగమని ప్రజల్లోకి రావాలని చమత్కరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్ద సైకో అయితే తెనాలి నియోజకవర్గంలో లోకల్ అనబడే ఎమ్మెల్యే చిన్న పిల్ల సైకో అని ఇసుక దోపిడి, సెంటు భూముల్లో అక్రమార్జన, గంజాయి విక్రయాలు, పేకాట శిబిరాలు, గుట్కా, మట్కా వంటి విషయాల్లో వాటాల కోసం కక్రుతిపడి యువతను పెడదారి పట్టిస్తున్నారని ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ పార్టీ కార్యాలయం నుండి వచ్చిన ఉదయ్, ఐటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్, జిల్లా ఐటిడిపి ప్రధాన కార్యదర్శి జెట్టి రేణుకలు ప్రసంగించగా పట్టణ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్, సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తెనాలి మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, కొల్లిపర మండల పార్టీ అధ్యక్షులు భీమవరపు చినకోటిరెడ్డి, నియోజకవర్గంలోని వివిధ విభాగాల పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సురేంద్ర జన్మదినోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ముదావహం

**మాజీ మంత్రి ఆలపాటి**

**తెనాలి, ఆగస్టు 29, ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ కార్యదర్శి పెదరావూరు గ్రామానికి చెందిన పాలడుగు సురేంద్ర జన్మదినోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ముదావహమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. పట్టణంలోని



16వ వార్డులో పద్మశాలి కళ్యాణ మండపంలో మంగళవారం పాలడుగు సురేంద్ర జన్మదినోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో ఏర్పాటు చేయగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అదే విధంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను సురేంద్ర కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమానుద్దేశించి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతగా అనేక సామాజిక సేవలకు ప్రాధాన్యతను ఇచ్చే పాలడుగు సురేంద్ర భవిష్యత్‌లో మరిన్ని మంచి కార్యక్రమాలను కొనసాగించి ప్రజల మనిషిగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ దివి అరుణ, సత్యం, జొన్నాదుల మహేష్, 27వ వార్డు కౌన్సిలర్ బోయపాటి అరుణ, తాడిపర్తి మాధవరావు, యడ్లపాటి రాకేష్, జి.చంద్, టి.ప్రణీత్, రాము, శ్యామ్‌సన్, మహ్మద్ ఖుద్దూస్, తదితరులు పాల్గొన్నారు. 200మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

# ఇసుక అక్రమ తవ్వకాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మాజీ మంత్రి నక్కా ఆనందబాబు**

**కొల్లూరు, ఆగస్టు 29, ప్రభాత వార్త :** మండలంలోని చిలుమూరు, జువ్వలపాలెం గ్రామాలలో అనుమతులు లేకుండా అక్రమ ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు కోరారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో, తహశీల్దార్ కార్యాలయంలో పూర్తి



సమాచారంతో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక రీచ్‌లను నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, డంపింగ్ చేసిన ఇసుకను సీజ్ చేయాలన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తూ వాటిని జగనన్న కాలనీలకు బుస తరలిస్తున్నామని చెప్పటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అనుమతులు లేకుండా నడుపుతున్న క్వారీలను సీజ్ చేసి అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే కోర్టులకు వెళ్ళవలసి వస్తుందని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల టిడిపి అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపిపి కనగాల మధుసూధనప్రసాద్, వేమూరు మండల నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత

**మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పల్నాటి నాగరాజు**

**తెనాలి, ఆగస్టు 29, ప్రభాత వార్త :** తెలుగు ప్రజలకు తల్లివంటి తెలుగు బాషను పరిరక్షించడం మానవ హక్కులను సక్రమంగా వారికి అందేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు పల్నాటి నాగరాజు అన్నారు. తెలుగు బాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక 17వ వార్డు ప్రాదమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు బాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలుగు బాష సామాన్య ప్రజలు మాట్లాడుకునే బాషగా తీర్చిదిద్దిన మహానీయుడు పేరిట జరుపుకునే తెలుగు బాషా దినోత్సవంతో పాటు రాష్ట్రంలో ఎంతో మంది తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో అవకాశాలను ప్రజలకు కల్పించారని అన్నారు. సంఘ సంస్కర్తలకు కందుకూరి విరేశలింగం, పొట్టి శ్రీరాములు, లాలా లజపతిరాయ్,



అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ లాంటి వారి దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం వారి జీవన విధానం మెరుగు పడటం కోసం ఎన్నో త్యాగాలు చేశారని అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 77సంవత్సరాలు అయినా భారతదేశంలో పేదరికం తగ్గలేదని, బడుగు, బలహీన వర్గాల హక్కుల పరంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వైసిపి నాయకులు టి.కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో కొన్ని మార్పులు ఉన్నప్పటికి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉందన్నారు. అనేక పథకాల ద్వారా పేదలకు పెన్నిదిగా ముందుకు సాగుతుందన్నారు. స్కూల్ హెచ్‌ఎం కోదండ రామిరెడ్డి, వైసిపి నాయకులు తాళ్ళ కిరణ్, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ గుంటూరు జిల్లా జనరల్ సెక్రటరీ తుంగా బాలస్వామి, రాజేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు మాతృభాషను మరువద్దు

**కొల్లిపర, అగష్టు 29 ప్రభాతవార్త:** విద్యార్థులు మాతృభాషను మరువద్దని ప్రధానోపాధ్యాయుడు రాము అన్నారు. మంగడళవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు మాతృభాష, జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో



పాఠ్యాంశాలను కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుని మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# తెలుగు బాషా వికాశానికి గిడుగు చేసిన సేవలు చిరస్మరణీయం

**బాపట్ల ఆగస్టు29, ప్రభాతవార్త :** తెలుగు బాషా వికాశానికి గిడుగు వెంకట రామమూర్తి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అన్నారు. గిడుగు 160 వ జయంతి సందర్భంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో



ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాంధీక బాషను వ్యవహారిక బాషగా మార్చడానికి కృషి చేసిన మహానుభావుడు గిడుగు అని అన్నారు. దీని కొసం గిడుగు ఉద్యమం నడిపారన్నారు. వ్యవాహారిక బాషలో మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియజేస్తే విధంగా తెలుగును తయారు చేశారన్నారు. పాఠశాలల్లో పాఠ్యాంశాలను వ్యవహారిక బాషగా తయారు చేయడానికి కవులు, రచయితలు వారదులుగా నిలిచారన్నారు. అనంతరం ప్రముఖ కవులను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కలెక్టర్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన అద్దంకి పద్యశాసనాన్ని ఆయన అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి కె.లక్ష్మిశివజ్యోతి, డిఈవో రామారావు, కవులు నందనవనం శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, శ్రీరామూర్తి, రావూరి నరసింహావర్మ, పి.వీరాంజనేయులు, రాజేశ్వరీ, జి.సాదు హేర్బట్, నారానభట్లు, ఎం.విజయ్‌కుమార్, సుబ్రమణ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక దందా పై చర్యలు తీసుకోవాలి

**బాపట్ల ఆగస్టు29, ప్రభాతవార్త :** బాపట్ల నియోజకవర్గంలో వైసిపి నాయకులు చేస్తున్న అక్రమ ఇసుక దందా, తవ్వకాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ టిడిపి నాయకులు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అదేశాల మేరకు మంగళవారం డిటి శ్రీదేవికి



వినతీపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆ పార్టీ నాయకులు ఇష్టానుసారంగా ఇసుకు అక్రమ దందా చేస్తూ కోట్లు గడిస్తున్నారన్నారు. అవినీతి మత్తులో ఇసుక అక్రమ త్వకాలను నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాల పేరిట వాగులు, వంకల నుంచి ఇసుక తవ్వి అనేక అక్రమాలు చేస్తున్నా వాటి వెనుక వైసిపి నాయకుల బాగస్వామ్యం ఉండటం వలన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. నరేంద్రవర్మ అద్వర్యంలో కొత్తపాలెం గ్రామంలో వెదుళ్ళపల్లి కో అపరేటీవ్ సొసైటీ స్థలంలో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని తెలుసుకుని టిడిపి నాయకులు అక్కడి వెలితే ఇసుక మాఫియా అక్కడి నుంచి ప్రోక్లేయిన్‌లను తరలించారన్నారు. చుట్టు పక్కల ఉన్నరైతులు జీవనోపాధి కోసం ఆకుకూరలు, కూరగాయలు అభూములలో పండించుకుంటూ ఉంటారన్నారు. కాని వైసిపి నాయకులు వారిని బెదిరించి అ స్థలాల్లో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా 30 అడుగుల కంటే ఎక్కువ లోతులో తవ్వుతూ ఇసుక దోపిడి చేస్తున్నారన్నారు. వైసిపి నాయకులు చేస్తున్న తవ్వకాల వలన పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లటంతో పాటు భూగర్భ జలాలు ఇంకిపోయి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బ ంది కి గురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం టన్ను ఇసుక రూ.470 అని ప్రచారం చేస్తున్నప్పటికి వాస్తవానికి వచ్చేటప్పటికి అమలు కావడం లేదన్నారు. ఇసుకఅక్రమ తవ్వకాల మీద అధికారులు వెంటనే చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు జి.శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు, ఇనగంటి గాంధీ, కావూరి శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు, ఫరీద్, మీరావళి, వెంకటరావు, అంద్రేయ, పరిశారమేష్, కిషోర్, అదే వంశీ, షాలెమ్‌రాజు, సలగల రాజా, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవహారిక భాషోద్యమానికి మూల పురుషుడు గిడుగు

**బాపట్లరూరల్, ఆగస్టు29, ప్రభాతవార్త :** వ్యవహారిక భాషోద్యమానికి మూల పురుషుడు, బహుబాషా శాస్త్రవేత్త చిత్రకారుడు హేతువాది గిడుగు వెంకటరామమూర్తి అని ఎఆర్‌డిఎస్పీ ప్రేమ్‌కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అదేశాలమేరకు మంగళవారం గిడుగు 160వ జయంతిని పురస్కరించుకుని స్థానిక జిల్లా పోలీస్‌ప్రధాన



కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుభాష కఠినమైన గ్రాంధీక రూపంలో ఉండేదన్నారు. అర్థం చేసుకోవడానికి చాలా కష్టంగా ఉండేదన్నారు. అప్పట్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గిడుగు రామమూర్తి ఈ సమస్యను గుర్తించి తెలుగు భాషను సాధారణంగా మాట్లాడే వ్యవహారిక భాషలోనే భోధించాలని ఉద్యమాలు చేశారన్నారు. గిడుగు చేసిన అనేక పోరాటాల ఫలితమే ప్రస్తుతం మన రాస్తున్న తెలుగు భాష అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆడ్మిన్‌ఆర్ఐ మన్మదరావు, వెల్ఫేర్ ఆర్ఐ శ్రీకాంత్‌నాయక్, డిపివో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొలకలూరులో గడప గడపకు మన ప్రభుత్వం

**తెనాలి, ఆగస్టు 29, ప్రభాత వార్త :** అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రాధాన్యత క్రమంలో కొలకలూరు గ్రామానికి అత్యంత ప్రాధాన్యత కల్పించామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొలకలూరు గ్రామ సాయిబాబా గుడి సెంటర్ నుండి 6వ రోజు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శివకుమార్ కొనసాగించారు. ఆయన వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, మండల వైస్ ఎంపిపి కోడూరి స్వప్నరమేష్, గ్రామ ఎంపిటిసి 1 దోసపాటి నాగదేవిక, గ్రామ ఎంపిటిసి 2 తాడిశెట్టి పణికుమార్, ఎంపిటిసి 4 చక్కా



సీతమ్మ, పలువురు వైసిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ఎమ్మెల్యే వెంట ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆ కుటుంబాలకు అందుతున్న ప్రయోజనాలను తెలుసుకుంటూ సమస్యలు పరిష్కార దిశగా తగు సూచనలు చేస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల నుండి అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను కుటుంబాల వారీగా లబ్ధిపొందిన వారి వివరాలను వివరించారు. ఈ ప్రభుత్వం ద్వారా మేలు పొందిన కుటుంబాలు భవిష్యత్‌లో మరోసారి జగన్మోహనరెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ వారి దీవెనలు అందించేందుకు సిద్దంగా ఉన్నారని రానున్న రోజుల్లో జగన్మోహనరెడ్డి నాయకత్వంలో మరింత మెరుగైన సేవలు ప్రజలకు చేరువ చేయనున్నామని ఎమ్మెల్యే శివకుమార్ దీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పదకాల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక భాష్యం పాఠశాలలు మాతృభాషా, స్పోర్ట్స్‌డే వేడుకలు

**రేపల్లె, ఆగస్టు 28, ప్రభాతవార్త :**తెలుగు భాషాభివృద్ధికి నిరుపమానమైన కృషి చేసిన మహోన్నత వ్యక్తి గిడుగురామ్మూర్తి అని భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక భాష్యం పాఠశాలలోమాతృభాషా, స్పోర్ట్స్‌డే వేడుకలు నిర్వహిచారు. ఈసందర్భంగా గిడుగురామ్మూర్తి 160వ జయంతిని తెలుగుభాష దినోత్సవంగా విద్యార్థులకు తెలియచేశారు. తెలుగుభాషపై అవగాహన కల్పిస్తూ పిల్లల్లో చైతన్యం కలిగిస్తూ పద్యాల పోటీలను, తెలుగు కవుల వారియొక్క బిరుదులను తెలియచేశారు. తెలుగు గొప ్పతనాన్ని గురించి క్విజ్ పోటీలను నిర్వహించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులలో ఉత్సాహాన్ని పెంపొందించటానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాష్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులతో సమావేశం

**రేపల్లె, ఆగస్టు 28, ప్రభాతవార్త :** ఎన్నికల కమీషన్ ఆంధ్రప్రదేశ్‌వారి ఆదేశాల మేరకు స్పెషల్ సమరీ రివిజన్ 2024కు సంబంధించి ప్రతివారం రాజకీయ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు రేపల్లె ఆర్డీవో జగన్నాధం పార్థసారధి అన్నారు.



మంగళవారం గత వారంలో స్వీకరించిన అర్జీల వివరాలను ప్రజాప్రతినిధులకు తెలియచేయటం జరిగిందన్నారు. నూతనంగా ఓట్లు పొందుటకు మరియు ఓట్లను తొలగించుటకు ప్రస్తుతం ఉన్న ఎన్నికల నిబంధనలను అధికారులకు వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఓటుహక్కు కల్పిస్తుందని దీనిని ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు న్యాయం చేయాలి

**రేపల్లె, ఆగస్టు 28, ప్రభాతవార్త :** పేద మహిళలు తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకుంటూ గత వారంరోజుల నుండి మెప్మా కార్యాలయం జిల్లా గ్రీవెన్స్‌లో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా అధికారులు పట్టించుకోవటం లేని ఐద్వా, సిపియం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ అన్నారు.



మంగళవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో అక్రమలోన్లు తీసుకొని పేద మహిళలను మోసం చేసిన మెప్మా ఆర్పీ, ఇతరసిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మెప్మా సిపియం సుజాతకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూపులలో మెప్మా సిఒ పోలీస్‌స్టేషన్‌లో కేసు పెడతామని మోసపోయిన మహిళలంకదరిని పిలవటంతో తమకు న్యాయం జరుగుతుందేమోనని డ్వాక్రా మహిళలు స్టేషన్ వద్దకు వచ్చారు. ఎటువంటి అధారాలు తీసుకురాకుండా మెప్మా ఆర్పీ మాత్రమే మోసం చేసినట్లు కేసు ఇస్తున్నట్లు మెప్మా సిఒ చెప్పటంతో బాధిత మహిళలు మా పేర్లతో అసలు దొంగ గ్రూపులు ఏ రకంగా ఏర్పాటు చేశారు.... భాగస్వామ్యమైన మెప్మాసిబ్బంది, బ్యాంకు అధికారులపై కేసు నమోదు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రేపల్లె పట్టణ అధ్యక్షురాలు షేక్ జహీదా, కార్యదర్శి ఆశా, షబానా సుల్తానా, గౌసి, నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాషాకు కృషి చేసిన వ్యక్తి గిడుగు రామూర్తి

**రేపల్లె, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మాతృభాషా సాహిత్యం ద్వారా విద్యార్థులు ఉత్తమ సంస్కారం విలువలు నేర్చుకోవచ్చునని కళావాచసపతి డాక్టర్ మువ్వా ఉషాద్రిపతి అన్నారు. మంగళవారం స్థానిక ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్



ఆధ్వర్యంలో గిడుగురామ్మూర్తి పంతులు 160వ జయంతిని పురస్కరించుకొని మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిసి రవిచంద్రకుమార్ తెలుగు గొప్పతనాన్ని మెచ్చుకున్నారు. మాతృభాషలో విద్యాబోధన వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియచేశారు. ఉషాద్రిపతి మాట్లాడుతూ మాతృభాషా సాహిత్యం ద్వారా విద్యార్థులు ఉత్తమ సంస్కారం నేర్చుకుంటారని జాతి సంస్కృతి, చరిత్ర, అభివృద్ధి, మాతృభాష ద్వారా సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు క్విజ్, వా ్యసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు.

# పోలీసులపై అసత్య ప్రచారం సరైన విధానం కాదు

**డిఎస్పీ టి.మురళీకృష్ణ**

**తెనాలి, ఆగస్టు 29, ప్రభాత వార్త :** బాధ్యతా యుతంగా చట్టపరిధిలో సేవలు చేసే పోలీసుల పట్ల అసత్య ప్రచారాలు చేయడం సరైన విధానం కాదని వీటిని ప్రోత్సహించరాదని వారి నేర ప్రవృత్తిని కప్పిపుచ్చుకునేందుకే ఈ విధానం అవలంభిస్తున్నారని డిఎస్పీ టి.మురళీకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రం చుండూరు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో డిఎస్పీ టి.మురళీకృష్ణ మాట్లాడుతూ పోలీసులు చట్టపరిధిలో తమ సేవలు బాద్యతాయుతంగా అందిస్తున్నారని సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలు, అవి చేస్తున్న వారు వారి



నేర ప్రవృత్తిని కప్పిపుచ్చుకునేందుకేనని అన్నారు. ఇటీవల గ్రామానికి చెందిన గుదేటి బాలకోటిరెడ్డి గత నెల 1వ తేది మోదుకూరు గ్రామంలో ఉంటున్న అతని నాయనమ్మ అయినటువంటి గుదేటి లక్ష్మీతులశమ్మ నివశిస్తున్న గృహంపై తన అనుచరులతో వెళ్ళి పెట్రోలు పోసి హత్యాయత్నంకు ప్రయత్నించగా భయభ్రాంతులకు గురైన ఆమె గత నెల 2న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలకోట్టిరెడ్డి, అతని అనుచరులను గత నెల 3న అదుపులోకి తీసుకుని కోర్టు ముందు హాజరు పర్చడం జరిగిందన్నారు. ఈ అరెస్టు విషయమై హైకోర్టుకు వెళ్ళడం, అక్కడ విచారణ జరగడం కోర్టులో హాజరు పర్చిన సమయానికి ముందు వారికి 30రోజులు జ్యూడీషియల్ రిమాండ్ విధించడం జరిగిందన్నారు. ఈ నేపధ్యంలో బైలుపై వచ్చిన బాలకోటిరెడ్డి చుండూరు సిఐ, ఎస్సై, అమర్తలూరు ఎస్సై, కొల్లూరు, భట్టిప్రోలు, నగరం ఎస్సైలపై అసత్య ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారన్నారు. ఈ విషయంలో ఆస్తి వివాదం తప్ప మరి ఏ రాజకీయ కారణాలు లేవని పోలీసులు నిష్పక్షపాతంగా పని చేస్తుంటే ఇటువంటి అసత్య ఆరోపణలు చేయడం ఏమిటన్నారు. గతంలో బాలకోటిరెడ్డిపై కొన్ని కేసులు ఉన్నాయని డిఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో వేమూరు సిఐ వెంకటేశ్వరరావు, చుండూరు సిఐ ఎ.రాజమోహనరావు, ఎస్సై బి.భరత్ తదితర సిబ్బంది ఉన్నారు.

# దేవాలయ వ్యవస్థను నిర్వీర్యపరిచే కుట్రకు రాష్ట్ర ప్రభుత్వం ఊతమిస్తుంది

**జిల్లా బిజెపి అధ్యక్షులు పాటిబండ్ల**

**తెనాలి, ఆగస్టు 29, ప్రభాత వార్త :** హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దేవాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పూరితంగా వ్యవహరించే వారిని ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఊతమిస్తుందని ఈ విధానాలకు తెరదించకపోతే భవిష్యత్‌లో హిందూ సమాజం రాష్ట్ర పాలకులను క్షమించబోదని జిల్లా బిజెపి అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ హెచ్చరించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు హిందూ దేవాలయాల్లో అన్యమత్తుల, నేరస్తులను నియమించే విధానాన్ని నిరశిస్తూ మంగళవారం



తెనాలి బోసురోడ్డులో గల చిట్టి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద బిజెపి నాయకులు హిందూ బందువులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి పాటిబండ్ల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ప్రజారంజక పాలన అందించడం మానేసి ప్రజా కంఠకులుగా మారారని ఆరోపించారు. హిందూ దేవాలయాలను నిర్వీర్యం చేయాలని, దేవాలయాల్లో విగ్రహాలను అపవిత్రం చేయడం, దేవాదాయ కమిటీల్లో అన్యమత్తులకు ప్రవేశం కల్పించడం, దేవాలయ ఆస్తులను అడ్డదారుల్లో ఆక్రమించుకోవడం ఈ విధానాలన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అనుసరించే హిందూ వ్యతిరేక విధానాలని ఆరోపించారు. ముఖ్యంగా టిటిడి కమిటీ నుండి అన్యమత్తులను, నేరగాళ్ళను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుమలను రాష్ట్ర పాలకులు తమ రాజకీయ పునరావాస కేంద్రంగా చేయడం ఆ విధానాలను అవలంభించడం నిలిపివేయాలన్నారు. లేదంటే బిజెపి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని వైసిపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మంచాల రత్నరాజు, సీనియర్ నాయకులు టి.అనంతాచార్యులు, జిల్లా ఉపాధ్యక్షులు అన్నవరపు వేణు, యువమోర్చా అధ్యక్షులు మైలా హరికృష్ణ, శిఖా రవీంద్ర, బోడపాటి ఆదిత్య, కుశల్‌రాజ్‌జైన్, మందా జనార్ధన్, పలు హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ద్వాక్రా యానిమేటర్ ఉమ సస్పెండ్

**కారంపూడి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ద్వాక్రా మహిళల వద్ద అవినీతికి పాల్పడుతున్న ద్వాక్రా యానిమేటర్ ఉమను సస్పెండ్ చేస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ బాలునాయక్ నుంచి ఉత్తర్వులు అందాయని ఏపీఎం శివకుమార్ మంగళవారం తెలిపారు. కారంపూడి లోని పలు గ్రూపులకు ఉమ కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ద్వాక్రా మహిళలకు వస్తున్న నగదును బ్యాంకు అధికారులతో కుమ్మక్కై స్వాహా చేస్తున్నట్లు ద్వాక్రా గ్రూపు మహిళలు ఆరోపించడంతో పూర్తిస్థాయిలో విచారించిన వెలుగు ఏపీఎం శివకుమార్, స్త్రీనిధి మేనేజర్ వీరాంజనేయులు నివేదికను అందించారు. కారంపూడిలోని సరస్వతి, సుల్తానా, సమీరా గ్రూపుల నుంచి స్త్రీ నిధి నగదును తన సొంత గ్రూపులో జమ చేసుకోవడంతో అధికారులు తమ నివేదికను పీడీకి అందించారు. ఇదే కాకుండా ద్వాక్రా గ్రూపుల్లో మహిళలతో రుణాలు మంజూరైన వారికి నిధులు మంజూరు కాలేదని చెప్పి నిధులను సొంతంగా డ్రా చేసుకొని అప్పుగా ఇస్తున్నట్లు కొన్ని గ్రూపుల సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పూర్తిస్థాయిలో విచారించిన అధికారులు ఆమెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెండ్‌కు గురైన ఉమ ద్వాక్రా యానిమేటర్‌గా కొనసాగుతూ ద్వాక్రా గ్రూపుల లావాదేవీలను పరిశీలిస్తున్నారు. ఇప్పటికైనా లావాదేవీలను పూర్తిస్థాయిలో నిషేధించాలని ద్వాక్రా మహిళలు కోరుతున్నారు.



## ఇన్‌చార్జి ఈవోపీఆర్డీగా కసిన్యా నాయక్

**కారంపూడి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** కారంపూడి మండల ఇన్‌చార్జి పంచాయతీ విస్తరణాధికారిగా కసిన్యా నాయక్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా జడ్పీ సీఈవో నుంచి ఉత్తర్వులను అందుకున్నారు. ఇప్పటి వరకు ఈవోపీఆర్డీగా విధులు నిర్వహించిన సత్య ప్రసాద్ బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులకు నెలరోజులపాటు శిక్షణ ఇవ్వడానికి వెళ్లడంతో ఇన్‌చార్జి ఈవోపీఆర్డీగా కసిన్యా నాయక్‌ను నియమించారు.



## ఘనంగా వెంకట్రామిరెడ్డి జన్మదిన వేడుకలు

**కారంపూడి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం కారంపూడిలో వైసీపీ నేతలు ఘనంగా జరిపారు. పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కేక్‌ను కట్ చేశారు. పార్టీ నేతలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదినోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, యూత్ కన్వీనర్ చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, బొమ్మిన అల్లయ్య, పాతూరి రామిరెడ్డి, షేక్ చిన్ని, ఆరీఫ్, వేముల లింగయ్య, కొమ్ము చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పోలేరమ్మ తల్లికి వెండి కిరీటం, వడ్డాణం సమర్పించిన శ్రీనివాసరెడ్డి

**మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మండలంలోని కొత్తపల్లిలో వేంచేసియున్న పోలేరమ్మ తల్లికి మంగళవారం న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, పద్మావతి దంపతులు రూ. లక్ష విలువైన వెండి కిరీటం, వడ్డాణం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు సత్యనారాయణ శాస్త్రి, గిరి శర్మ, సర్పంచ్ ఓరుగంటి జయరామిరెడ్డి, ఆరికట్ల పున్నారెడ్డి, గాలి బాలిరెడ్డి, దగ్గుల లచ్చిరెడ్డి, పోతిరెడ్డి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పండుగలా పీవీఆర్ జన్మదిన వేడుకలు

**మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త:** వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మాచర్ల పట్టణంలో పండుగలా జరిగాయి. వైసీపీ కార్యాలయంలో వెంకట్రామిరెడ్డి తన కుటుంబసభ్యులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు నడుమ కేక్‌ను కట్ చేశారు. తన సోదరుడు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో కలిసి బర్త్‌డే వేడుకలు జరుపుకున్నారు. పార్టీ నేతలు పలు చోట్ల ఏర్పాటు చేసిన బర్త్‌డే వేడుకలకు వెంకట్రామిరెడ్డి హాజరై కేక్‌ను కట్ చేశారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన వేడుకలకు వెంకట్రామిరెడ్డి స్వయంగా హాజరై పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఆనందం నింపారు. వెంకట్రామిరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆకాంక్షించారు. మచ్చ లేని నేతగా రాజకీయాల్లో ఎదుగున్న వెంకట్రామిరెడ్డి మరెన్నో ఉన్నత పదవులు కైవసం చేసుకోవాలని కోరుకున్నారు. ఆపదంటే అందర్నీ అక్కున చేర్చుకొని అండగా నిలుస్తారని పలువురు ప్రశంసల జల్లు కురిపించారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ అన్నకు తగ్గ తమ్ముడిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మాజీ ఛైర్మన్లు తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకట్రామిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## దాడి.. ప్రతిదాడి

### - గొట్టిపాళ్లలో తీవ్ర ఉద్రిక్తత - టీడీపీ, వైసీపీ నేతల మధ్య ఘర్షణ

**మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలం గొట్టిపాళ్లలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ, వైసీపీ నేతల మధ్య జరిగిన దాడులు ఇందుకు కారణమయ్యాయి. మంగళవారం జరిగిన ఈ సంఘటన వివరాల్లోకి వెళ్తే.. గ్రామంలో సత్తెమ్మతల్లికి బోనాలు సమర్పించేందుకు గ్రామస్తులంతా సిద్ధమయ్యారు. రంగులు చల్లుకుంటూ మొక్కుబడులు తీర్చుకునేందుకు బయలుదేరారు. ఈ క్రమంలో తమపై రంగులు పడ్డాయంటూ వైసీపీ నేతలు ఘర్షణకు దిగారు. దీంతో టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటామాటా పెరిగి దాడులకు దారితీసింది. టీడీపీకి చెందిన రాజబోయిన బాబు కాలిపై వైసీపీ నేతలు గొడ్డలితో దాడి చేశారు. మరో టీడీపీ నేత రాజబోయిన శివరాజు మెడపై దాడి చేసి గాయపరిచారు. తమ వారు గాయపడడంతో టీడీపీ నేతలు ప్రతిదాడికి దిగారు. వైసీపీకి చెందిన పొన్నాల వెంకటేష్, రాజబోయిన రవీంద్రబాబు, సూదినబోయిన అనిల్‌పై టీడీపీ నేతలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన వారిని మాచర్ల పట్టణంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైసీపీ నేతల పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని నరసరావుపేటలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు గ్రామానికి చేరుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షిస్తున్నారు.





## పలు దేవాలయాలలో అన్యమతస్థులను కమిటీలో చేర్చవద్దని సంతకాలు సేకరించిన బిజెపి నాయకులు

**చిలకలూరిపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** పట్టణంలోని పలు దేవాలయాలలో మనదేవాలయం-మన హక్కు కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు మంగళవారం బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం, పట్టణంలోని ఆంజనేయస్వామి దేవస్థానం పాలకమండళ్లలో అన్యమతస్థులను, నేరగాళ్లను నియమించడాన్ని వ్యతిరేకిస్తూ భక్తులు, ధర్మకర్తల నుండి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు డి పుల్లయ , పార్టీ నాయకులు మిట్టా వంశీ, నెల్లూరి ఈశ్వర రంజిత్, అన్నపురెడ్డి లక్ష్మణ్, పొత్తూరి బ్రహ్మానందం, పులుగుజ్జు మహేష్, వంగల రాజ్యలక్ష్మి, ఆర్ఎస్ఎస్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, పట్టణ ఓబిసి అధ్యక్షులు ఇస్మాయిల్, పట్టణ ఉపాధ్యక్షులు డేవిడ్‌లు పాల్గొని సంతకాలు సేకరించారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## గణపవరంలో గడప గడప మన ప్రభుత్వం

**నాదెండ్ల, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా ఈ కాలంలో ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్దిని ముద్రించిన బుక్‌లెట్స్‌ను ఇంటింటికి వెళ్లి ఇంటి యాజమానులకు అందచేశారు. వారితో మంత్రి మాట్లాడుతూ అన్నివిధాల ఆదుకుంటున్న ముఖ్యమంత్రి జగనన్నకు రానున్న ఎన్నికలలో అండగా ఉండాలని మంత్రి విడదల రజిని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, గ్రామ మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, గ్రామ పార్టీ వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## తెలుగు భాషను కాపాడుకోవాలి-సాహిత్యం కళలు సమాజాన్ని సంస్కరించాలి

### : అరసం జాతీయ అధ్యక్షుడు లక్ష్మినారాయణ

**చిలకలూరిపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సాహిత్యం, కళలు సమాజాన్ని సంస్కరించి ప్రజాపోరాటాలను ప్రతిబింబించాలని అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మినారాయణ అన్నారు. తెలుగుభాషను కాపాడుకోవలసిన అవసరం ఎంతైన ఉన్నదని ఆయన పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో అరసం, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో పెనుగొండ లక్ష్మినారాయణ అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకొని అభినందన సభ, గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లక్ష్మినారాయణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సమాజంలోని దురాచారాలను రూపుమాపడంలో, ప్రజలను చైతన్యవంతులను చేయడంలో అరసం నిర్మాణాత్మక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. తెలుగుభాషను ప్రజలభాషగా మార్చడంలో గిడుగు రామ్మూర్తి ఆంధ్రదేశంలో వ్యవహారికి భాషోద్యమానికి మూలపురుషుడు అని అన్నారు. గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం పంతులు, శ్రీశ్రీ, ఇతరులు ఆయన భావజాలాన్ని వ్యాప్తి చేశారని వివరించారు. తెలుగుభాసను నిత్యనూతన జీవభాషగా నిలిచిఉంచేందుకు సాహిత్యకారులు, కళాకారులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర వ్హించిన సభకు ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ పివి సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార భాష సంఘం సభ్యుడు డాక్టర్ కత్తి వెంకటేశ వ్ర్లు మాట్లాడుతూ పెనుగొండ వారి గ్రంధం ఆధారంగా చేసుకొని తాను పరిశోధన చేసి డాక్టరేట్ సాధించానని గుర్తుచేసుకున్నారు. ఆయన అందించిన సహకారం మరువలేనిదని, తెలుగుభాషకు పెనుగొండ చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, గాయకులు బెల్లంకొండ భారతి, బొంతా భగత్‌సింగ్, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, రావిపాటి వెంకటేశ్వరరావు, పేలూరి రామారావు, నాయుడు శివకుమార్, పివి రమణకుమార్, గోరంట్ల నారాయణ, శరత్‌చంద్ర, దార్ల బుజ్జిబాబు, మద్దుకూరి రవీ ంద్రబాబు, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా నాగేశ్వరరావు, కృష్ణ తదితరులు పాల్గొని లక్ష్మినారాయణను ఘనంగా సత్కరించారు.



## ఘనంగా తెలుగభాషాదినోత్సవ వేడుకలు

**నాదెండ్ల, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం, నాదెండ్ల, సాతులూరు, ఎండుగుంబాలెం, అమీన్‌సాహెబ్‌పాలెం హైస్కూల్స్‌నందు మంగళవారం తెలుగుభాషాదినోత్సవ వేడుకలను ఆ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర వ్హించారు. ఈ సందర్భంగా తెలుగుభాష ఉద్యమ పితామహులు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటాలకు ఆయా పాఠశాలలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలుపోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. గణపవరం హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ కృష్ణానాయక్, ఉపాధ్యాయులు జాష్టి శ్రీకాంత్, శ్రీనునాయక్, నరేష్‌నాయక్, ఐడిబి నాయక్, బి సుధాకర్, అనంత శ్రీనివాసరావు తదితరులుపాల్గొన్నారు.



## తెదేపా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

**వినుకొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త:** వైకాపా పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారికి నమ్మకం కలిగించాల్సిన బాధ్యత టీడీపీ కార్యకర్తలపై ఉందని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. బాబు షూరిటి...భవిష్యత్‌కు గ్యారెంటీ శిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీ.వీ మాట్లాడుతూ వైకాపా అరాచక పాలనలో జరిగిన దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర విజయం చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 45 రోజుల పాటు భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం జరుగుతుందని కార్యకర్తలు, నాయకులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అసత్య ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం మానుకోవాలి

**వినుకొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త:** అసత్య ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు మానుకోవాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మంగళవారం వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వులపై సరైన అవగాహన లేకుండా సోషల్ మీడియా ద్వారా జీ.వీ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తెదేపా హయాంలోనే ముల్పూరు అగ్రోటెక్ లక్ష్యయ్య చౌదరి భూములు కొనుగోలు చేస్తే తాను 2015-16మధ్యంలో ఆ భూములకు ధరను చెల్లించి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఆ సమయంలో తెదేపానే అధికారంలో ఉందన్న విషయం మరిచిపోయి జీ.వీ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. తెదేపా హయాంలోనే నియోజకవర్గంలో భూములు అన్యాక్రాంతం జరిగాయన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు చేసిన భూ దోపిడిపై విచారణ చేసి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో పలువురు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎనలేని కృషి

**ఈపూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఈపూరు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. శ్రీనివాస్‌మూర్తి అన్నారు. మండలకేంద్రమైన ఈపూరు, వనికుంట, గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో రుణమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వైకాపా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వాటిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్యశాల సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## దొంగే దొంగ అన్న చందంగా ఎమ్మెల్యే బొల్లా తీరు ఉంది

**వినుకొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త:** అధికారం అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములు అప్పనంగా మింగేసిన తిమింగలం వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ బ్రహ్మనాయుడు తీరు దొంగే దొంగ దొంగ అన్న చందంగా ఉందన్నారు. బ్రాహ్మణపల్లి రెవిన్యూ పరిధిలోని జాలలపాలెం వద్ద అన్యాయంగా 175 ఎకరాలు ఆక్రమించుకొని అంగుళం కూడా ప్రభుత్వ భూమి తన వద్ద లేదని చెప్పడాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు. ముల్పూరి ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి మొత్తంగా భూములు కొనడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బొల్లా ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలని హై కోర్టు ఇచ్చిన ఆదేశాలతో ఎమ్మెల్యే అవినీతి బయటపడుతుందనే అక్కసుతో ప్రతిపక్షంపై విమర్శలు చేస్తున్నారన్నారు. హై కోర్టులో పిల్ వేసిన దళిత వ్యక్తి వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే బొల్లా బెదిరిస్తున్నారని అతనికి ఏం జరిగినా ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. తనపై టీడీపీ నాయకులుపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే బొల్లా ఫిర్యాదు చేయడం హాస్యాస్పందంగా ఉందన్నారు. తాను భూ కబ్జాలకు పాల్పడి ఉంటే నాలుగేళ్ళు అధికారంలో ఉండి ఎమ్మెల్యే బొల్లా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అవినీతి బొల్లాకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. సమావేశంలో పలువురు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటిన్ల సేవలు

చిలకలూరిపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు అన్నక్యాంటిన్లకు పేదలనుంచి, కార్మికులనుంచి విశేష స్పందన లభిస్తుంది. పేదలకోసం , కార్మికులకోసం మాజీమంత్రి ప్రత్తిపాటి తన స్వంత ఖర్చుతో గత 2నెలలుగా పట్టణంలోని గడియారస్థంభం సెంటర్, నరసరావుపేట సెంటర్ వద్ద మొబైల్ అన్నక్యాంటిన్ల ద్వారా నిరుపేదలకు, యాచకులకు, కార్మికులకు ఆకలి తీరుస్తున్నారు. ఎక్కడా రాజీపడకుండా అన్న క్యాంటిన్లలో నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు. కాగా మంగళవారం ఈ రెండు అన్నక్యాంటిన్ల ద్వారా 945మందికి భోజన సదుపాయం కల్పించారు. ఈ క్యాంటిన్లలో పార్టీ నాయకులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, అద్దంకి ఉదయశంకరసింగ్, జవ్వాజి బుచ్చిబాబు కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ సేవలు అందిస్తున్నారు.



# ఘనంగా తెలుగుభాషాదినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** పట్టణంలో పలు పాఠశాలలలో మంగళవారం తెలుగుభాషాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వేదపాఠశాలలో తెలుగు భాషా దినోత్సవంతోపాటు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలనుకూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మా తెలుగుతల్లికి మల్లెపూదండ అనే పాటను విద్యార్థిని, విద్యార్థులు శ్రావ్యంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ శ్రీగిరి పెర్సిస్వరూప పాల్గొని విద్యార్థులందరిని ప్రతే ్యకంగా అభినందించారు. అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి తెలుగుభాష గొప్పతనాన్ని తెలియచేశారు. మాతృభాష లేనిచో ఇతరభాషలలో రాణించలేమని, అందుకే ఇంటగెలిచి రచ్చగెలవాలనే సామెత మనకు తెలిసిందేనని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి వాణి, ఆపరేషన్ హెడ్ జోసఫ్, శ్రీనివాసరావు, పాఠశాల ఇన్‌చారి ్జ టీనా, వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బిఆర్‌ఐజి పాఠశాలలో చిలకలూరిపేట రోటరిక ్లబ్ ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్పాటుచేసిన సభలో క్లబ్ డైరక్టర్ తోటకూర వేంకటనారాయణ మాట్లాడుతూ రాబోయే కొద్ది దశాబ్దాలలో తెలుగుభాష ప్రమాదంలో పడబోతుందని యునెస్కో చెప్పిన మాటలను తేలికగా తీసుకోవద్దని తెలిపారు. ఏభాష అయినా మాట్లాడేవారు తగ్గుతున్నట్లయితే అది ప్రమాదంలో పడుతున్నదానికి సంకేతమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాపు వెంకట్రావు, ఆళ్ల వేమనరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారావు, క్లబ్ డైరక్టర్లు కొల్లా శివప్రసాద్, తాళ్ల అంజిరెడ్డి, తొట్టెంపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తెలుగుభాషా ప్రక్రియలు, తిథులు, నక్షత్రాలు, శతకపద్యాలు, నీతికథలు. పొడుపుకథలు, సామెతలు, తెలుగుపాటలకు నృత్యాలు చేయడం, తెలుగుపాటలు పాడటం ఈ విధంగా చేసిన ప్రదర్శనలు అన్ని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా తెలుగుతల్లి, శ్రీకృష్ణదేవరాయలు, అష్టదిగ్గజాలు, తెలుగు కవయిత్రులు మొల్ల, వెంగమాంబ వేషధారణలు అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్ పాల్గొని వివిధపోటీలలో విజేతలకు బహుమతలు అందచేశారు. పండరీపురం రోటరిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణ శాఖ గ్రంధాలయంలో తెలుగుభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు క్లబ్ డైరక్టర్లు అలంగార్ మోహన్, సింగారెడ్డి బాస్కర్‌రెడ్డి, కెఎస్‌ఆర్ఎపి రాజు, ఎ దాసునాయన, డి పుల ్లయ్య, బాలల రచయిత దార్ల బుజ్జిబాబు, గ్రంధాలయ అధికారి నాగూల్‌మీరా పాల్గొని బహుతలు అందచేశారు. సెయింట్ ఛార్లెస్ పాఠశాలలో తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మేరి విమల, తెలుగు ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, హిమబిందు, ఉపాధ్యాయులు ఆంథోనమ్మ, షేక్ జాఫర్, లూర్దుమణి, కె సుబ్బారావు, శివకుమారి, అంజయ్య, అరుణ, లలిత, ఇందిర, జాన్, సుదరి ్శని, సుహసిని, జ్యోతి, దీపిక, మహలక్ష్మి, రాధిక పాల్గొన్నారు.









# ధనుష్ మూవీలో కింగ్ నాగార్జున జాయిన్

నేషనల్ అవార్డు విన్నింగ్ యాక్టర్ ధనుష్, నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో వస్తున్న సినిమాలో పవర్ ప్యాక్డ్ రోల్‌లో కింగ్ నాగార్జున అక్కినేని జాయిన్ అయ్యారు. ఈ మల్టీస్టారరన చిత్రానికి స్టార్ పెర్ఫార్మర్ కోసం వెతుకుతున్న మేకర్స్ తన చరిష్మాతో తెరపై వెలుగులు నింపటానికి మన కింగ్ కంటే ఎవరు బెటర్ అని భావించారు. నాగార్జున పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ మంగళవారం అనౌన్స్‌మెంట్ చేశారు. ఇద్దరి స్టార్స్ అభిమానులు వారిని స్క్రీన్‌పై చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నారాయణదాస్ కె.




నారంగ్ ఆశీస్సులతో సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు ఈ క్రేజీ ప్రాజెక్టును ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి (ఏషియన్ గ్రూప్)లో అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి కలిసి ప్రతిష్టాత్మంకగా నిర్మిస్తున్నారు. సోనాలి నారంగ్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈచిత్రంలో రష్మిక హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇంకా సెట్స్‌పైకి వెళ్లని ఈచిత్రం ఇప్పటికే భారీబజ్‌ను సృష్టిస్తోంది.. ఈచిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో అనౌన్స్ చేయనున్నారు.

# బర్త్‌డేకి సాలిడ్ గిఫ్ట్!



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ప్రస్తుతం చేస్తున్న ప్రాజెక్టుల్లో 'ఓజీ' ఒకటి.. సుజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. డివివి దానయ్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల వరుస షెడ్యూల్‌లో షూటింగ్ జరుపుకుందీ చిత్రం. పూణేతోపాటు పలు ప్రాంతాల్లో ఈసినిమా చిత్రీకరణ చేశారు. ఈ




ఏడాది చివరల్లోనే ఈచిత్రాన్నిప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు కాగా ఈచిత్రీకరణ ఇంకా కొంత మిగిలి ఉంది.. కాగా ఈచిత్రానికి సంబంధించి పవన్‌కల్యాణ్ ఫస్ట్‌లుక్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్ 2న పవన్‌బర్త్‌డే అనే విషయం తెలిసిందే.. ఈసందర్భంగా ఏకంగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్‌చేస్తున్నట్టు తెలిసింది..టీజర్‌తో ఆకట్టుకునే విజువల్స్‌తోపాటు మంచి బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కూడ ఫాన్స్‌కు కిక్ ఇచ్చేలా ఉంటుందని మేకర్స్ తెలిపారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్‌హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్‌ఇండియా రేంజ్‌లో రిలీజ్ కానున్న ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

# బాయ్స్ హాస్టల్ సక్సెస్ మీట్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి కన్నడ బ్లాక్ బస్టర్ మూవీ హాస్టల్ హుడుగారు బేకగిద్దరేను తెలుగులో బాయ్స్ హాస్టల్ పేరుతో గ్రాండ్‌గా విడుదల చేశారు. నితిన్ కృష్ణమూర్తి దర్శకత్వం వహించారు.. ఇందులో ప్రజ్వల్ బిపి, మంజునాథ్ నాయక, రాకేష్ రాజ్‌కుమార్, శ్రీవత్స తదితరులు నటించారు. ఈ చిత్రం ఆగస్టు 26న తెలుగులో విడుదలై హిట్‌టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయంతో యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది.. నిర్మాత సుప్రియ మాట్లాడుతూ, మంచి కంటెంట్ ఎక్కడున్నా ఆదరించటం తెలుగు ప్రేక్షకుల ప్రత్యేకత అన్నారు. హాస్టల్ బాయ్స్ చిత్రంతో అది మరోసారి రుజువైందన్నారు. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చిన చ్రిరం బాయ్స్ హాస్టల్ అన్నారు. థియేటర్



లో ప్రేక్షకుల నవ్వులు చూస్తున్నపుడు వచ్చే తృప్తి వేరు అన్నారు. అలాంటి గొప్ప తృప్తి, మజాని ఇచ్చిన చిత్రమన్నారు.. నాగార్జునగారు ఈసినిమా చేస్తున్నపుడు ఏ జోనర్ సినిమా అని అడిగారని, ఏం చెప్పాలో కాసేపు ఆలోచించా(నవ్వుతూ) అని అన్నారు. ఎందు కంటే ఇది చాలా కొత్త తరహా చిత్రమన్నారు. నాగార్జునగారు ఈసినిమా చూసి చాలా యూనిక్‌గా ఉందన్నారు. ఈచిత్రానికి పని చేసిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. నిర్మాత అనురాగ్‌రెడ్డి మాట్లాడుతూ, కొత్తదనం ఉన్న కంటెంట్‌ను ఆదరించటంలో తెలుగుప్రేక్షకులు ముందుంటారని అన్నారు. స్టూడెంట్స్, హాస్టల్‌లో చదువుకున్న వాళ్లు ఈసినిమాను చూసి ఎంజాయ్ చేయాలని కోరుతున్నామన్నారు. థియేటర్లలో అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. ఇండియాలోనే ఇలాంటి సినిమా రాలేదన్నారు. నిర్మాత శరత్ మాట్లాడుతూ, సినిమా చూసిన అందరికీ విపరీతంగా నచ్చుతుందని అన్నారు. యూత్ చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నారని తెలిపారు. దర్శకుడు నితిన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ, ఇది తెలుగు సినిమాలా ఉండాలని చాలా హార్డ్ వర్క్‌చేసి డబ్ చేశామన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ నిర్మాతలకు థాంక్స్ అన్నారు. తెలుగులో ఆదరణ గొప్ప ఆనందాన్ని ఇస్తోందన్నారు.



# సంక్రాంతికి 'నా సామిరంగ'

కింగ్ నాగార్జున అక్కినేని పుట్టినరోజు సందర్భంగా అభిమానులను ఆనందపరిచే విధంగా ఆయన కొత్త చిత్రాన్ని అనౌన్స్‌చేశారు.పలు ప్రముఖ చిత్రాలకు పనిచేసిన పాపులర్ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని మాస్ జాతరగా రూపొందిస్తున్న ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ నిర్మాత శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని భారీస్థాయిలోనిర్మించబోతున్నారు. పవన్‌కుమార్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. రిచ్ ప్రొడక్షన్ డిజైన్, అత్యుత్తమ టెక్నికల్ స్టాండర్డ్స్‌తోరూపొందనున్న ఈచిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు.. మరో బిగ్ సర్‌ప్రైజ్‌గా మేకర్స్ ఒక గ్లింప్స్, ఫస్ట్‌లుక్ పోస్టర్ ద్వారా సినిమా టైటిల్‌ను కూడ ప్రకటించారు. ఈచిత్రానికి నా సామిరంగ అనే క్యాచీ టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్ వినగానే మనకు ముందుగా గుర్తుకువచ్చేది ఎఎన్ఆర్ కల్ట్ హిట్ సిపాయి చిన్నయ్యలోని నా సామిరంగ . ఐకానిక్ సాంగ్.. నాగార్జున ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో బీడీ తాగుతూ మాసీ హెయిర్ స్టయిల్, గడ్డంతో మాస్ అవతార్‌లో కన్పించారు.. టైటిల్ గ్లింప్స్, నా సామిరంగ.. వరల్డ్‌ను మనకు పరిచయం చేస్తుంది.. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం 2024 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ మరో ఆసక్తికరమైన అప్‌డేట్ అందించారు..

**లవ్,ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌ను సరికొత్తగా తెరపై చూపిస్తూ టాలీవుడ్‌లో తనదైన ముద్రవేశారు దర్శకుడు శివ నిర్వాణ.. ఆయన తెరకెక్కించిన చిత్రాలు సుకుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకుని సక్సెస్‌అయ్యాయి.. విజయ్ దేవరకొండ, సమంత జంటగా దర్శకుడు శివ నిర్వాణ రూపొందించిన చిత్రం ఖుషి.. మరో రెండు రోజుల్లో పాన్‌ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధమైంది.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. ఖుషి విడుదలకు రెడీ అవుతున్న సందర్భంగా దర్శకుడు శివ నిర్వాణ మీడియాతోమాట్లాడారు. ఆయన మాటల్లోనే.**



# హార్ట్ టచింగ్ లవ్‌స్టోరీ

పెళ్లికి ముందు పెళ్లి తర్వాత సమస్యలతో గతంలో అనేక సినిమాలు వచ్చాయి.. అయితే ఈసినిమాలో టైటిల్‌కు తగినట్టుగా ఎంటర్‌టైన్‌మెంట్‌తో కథనుచెప్పాలని అనుకున్నాను.. ట్రైలర్‌లో ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఉన్న సీన్స్ చూశారు. ఇవన్నీ థియేటర్‌లో హార్ట్ టచింగ్‌గా ఉంటాయి. డియర్ కామ్రేడ్ సినిమా తర్వాత విజయ్‌కి ఈ కథ చెప్పాను. కథ చెప్పిన ఏడాదిన్నర తర్వాత సినిమా సెట్స్ మీదకు తీసుకెళ్లాం.. ఎందుకంటే విజయ్ లైగర్‌సినిమాలో బిజీగా ఉన్నారు. నేను నిన్నుకోరి, మజిలీ, టక్ జగదీశ్ చేసిన తర్వాత ఔట్ ఆఫ్‌ది బాక్స్ మూవీ చేయాలని అనుకున్నాం. అయితే విజయ్ ను కలిసినపుడు ఖుషి కథ పాయింట్‌గా చెప్పాను.. ఆయనకు బాగా నచ్చింది.. అలా ఈసినిమా జర్నీ మొదలైంది. ఈ చిత్రం మణిరత్నం సఖి లాంటి పాయింట్ అనే వార్తలొ చ్చాయి.. కానీ ఇందులో ఒక యూనిక్ పాయింట్ ఉంటుంది.. ఇవాల్టి కాంటెంపరరీ సొసైటీలో ఉన్న ఒక ఇష్యూని విజయ్, సమంత లాంటి పాపులర్ స్టార్స్ ద్వారా అడ్రస్ చేయిస్తే బాగుంటుందని నమ్మాను.. వాళ్లకూ ఈ పాయింట్ కనెక్ట్ అయ్యింది. ఆ పాయింట్ ఏంటనేది ట్రైలర్‌లో మేం చూపించలేదు.. థియేటర్‌లో చూడాలి. నేను గతంలో నిన్నుకోరి, మజిలీలో ఫెయి ల్యూర్ లవ్‌స్టోరీస్ చూపించాను.. కానీ ఈసారి ఒక ఎంటర్‌టైనింగ్ ట్రైనింగ్, ఎనర్జిటిక్, సరదాగా ఉండే ప్రేమకథను రూపొందించాలని అనుకున్నాను.. నేను వ్యక్తిగతంగా సరదాగా ఉండే పర్సన్ ని.. ఈసినిమాకు సరదా అని , మరి కొన్ని టైటిల్స్ అనుకున్నాను. కానీ విజయ్, సమంతకు ఉన్న పాన్‌ఇండియా ఇమేజ్‌కు సినిమాను పాన్‌ఇండియాస్థాయిలో తీసుకెళ్లాలి అనుకున్నపుడు ఐదు భాషలకు కలిపి ఒకే ఒక టైటిల్ ఉంటే బాగుంటుందని అన్పించింది. అలా ఖుషి టైటిల్‌ను ఫిక్స్ చేశాం..ఈసినిమా హీరో అని, హీరోయిన్ అని ఎవరి వెర్షన్‌లో ఉండదు.. బ్యాలెన్స్‌గా ఉంటుంది. ఈసినిమా విజయ్‌తో స్టార్ట్ అయ్యింది.. ఆ తర్వాత సమంత లాంటి పెర్ఫార్మింగ్ హీరోయిన్ ఉంటే సినిమా మరింత స్ట్రాంగ్‌గా అవుతుందని చెప్పి ఆమెను అడిగాం.. ఈసినిమాలో విజయ్‌ను లేడీ ఆడియెన్స్ బాగా ఇష్టపడతారు.. ప్రేమ కథను ఎంత కొత్తగా చెప్పాలి అనే ఆలోచన నుంచి పుటిందే కాశ్మీర్ బ్యాక్‌డ్రాప్.. కథ రాసినపుడు సెకండాఫ్ రెడీ అయ్యింది. కానీ ఫస్టాఫ్‌లో లవ్‌స్టోరీని కాలేజీలో చూపించకుండా ఒక ఫీల్ గుడ్ ప్లేస్, ప్లెజెంట్‌గా ఉండే ప్లేస్ నుంచి మొదలుపెడితే బాగుంటుంది అన్పించింది. అలాగే హీరో హీరోయిన్ల మధ్య పరిచయం ఫన్‌తో సాగాలి అనుకున్నాం.. సమంత షూటింగ్ కోసం ఎంతో కోఆపరేట్ చేస్తుంది. చాలా డెడికేటెడ్ హీరోయిన్.. అలాంటి హీరోయిన్‌కు ఒక హెల్త్ ప్రాబ్లమ్ వస్తే మేమంతా సపోర్ట్ చేయకుంటే ఎలా . ఆమె ట్రీట్‌మెంట్ మధ్యలో వస్తా..అని చెప్పింది.. కానీ మధ్యలో గ్యాప్ ఇస్తూ షెడ్యూల్స్ చేయటం ఇబ్బందిగా ఉండి. పూర్తిగా నయమైన తర్వాతే రమ్మని చెప్పాం.. మైత్రీ ప్రొడ్యూసర్స్ డైరెక్టర్లకు ఎంత ఫ్రీడమ్ ఇస్తారో మీకు తెలుసు.. వాళ్లు ఇచ్చిన రిసోర్సెస్‌ను బాగా ఉపయోగించుకోవాలే గానీ ఎంతైనా క్రియేటివిటీ చూపించుకోవచ్చు.. నేను కాదు ప్రతి దర్శకుడు మైత్రీ వాళ్ల గురించి మంచిగా చెబుతారు. ఇపుడు మైత్రీతో అనుబంధం ఏర్పడింది. ఖుషిలో వింటేజ్ సమంతను చూస్తారు.. ఆమె ఫ్యామిలీ మ్యాన్ వంటి డిఫరెంట్ జానర్స్‌చేసింది.. ఇపుడు లవ్‌స్టోరీలో సమంతను చూడటం మంచి ఫీల్ కల్గిస్తుం ది.. స్పీడ్‌గా సినిమాలు చేయటం నా చేతుల్లో లేదు డెస్టినీ..రెండేళ్లకోసినిమా చేస్తూ వచ్చా.. మధ్యలో కోవిడ్ వచ్చింది. అపుడు కూడ కష్టపడి ఎలాగో టక్ జగదీష్ కంప్లీట్ చేశాం..అది ఓటీటీకి వెళ్లింది.. ఖుషి సినిమా కథకు సమంత రియల్ లైఫ్‌కు ఎలాంటి పోలికలు ,సంబంధం లేదు.. నేను మూడేళ్ల క్రితం రాసుకున్న కథ ఇది. ఆమెతో మజిలీ సినిమాచేశాను కాబటిన బాగా నటించగలదు అని ఇందులోకి తీసుకున్నాం.. నేను రాసిన కథలో ఆమె తన క్యారెక్టర్‌ను ప్లే చేసింది. అంతే . మరో హీరోయిన్ ఈసినిమాలో నటిస్తే ఇలాంటి ప్రశ్నలకు అవకాశం ఉండదు.. నేను దర్శకుడు మణిరత్నం అభిమానిని.. ఆయన సినిమాలను ఇషష్టపడతాను.

# 'జవాన్' నుంచి 'నాట్ రామయ్యా వస్తావయ్యా..' సాంగ్ రిలీజ్...

కింగ్‌ఖాన్ షారూఖ్‌ఖాన్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ బడ్జెట్ యాక్షన్‌థ్రిల్లర్ జవాన్.. సెప్టెంబర్ 7న రిలీజ్ అవుతున్న ఈసినిమానుంచి మంగళవారం నాట్ రామయ్యా.. వస్తావయ్యా.. సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. రీసెంట్‌గా షారూఖ్ తనఅభిమానులతో మాట్లాడుతూ, ఈ సాంగ్ గ్లింప్స్‌ను విడుదల చేసి ఆశ్చర్యంలో ముంతెచ్చారు.. దీంతో మూడో




సాంగ్ ఎపుడు రిలీజ్ అవుతుందా.. అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశా రు.ఎట్టకేలకు ఈ నిరీక్షణకు తెరపడు తూ నాట్ రామయ్యా వస్తావయ్యా... సాంగ్ విడుదలైంది.. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టు ఈ పాటను అద్భుతంగా తెరకెక్కించారు. పాట చూస్తుం టే పార్టీ నెంబర్‌లా ఉంది.. ప్రోమో లో షారూఖ్ ఎనర్జీ, చార్మ్ అందరినీ ఆకట్టుకుంది.. ఇపుడు సాంగ్‌లో అది రెట్టింపుగా కన్పిస్తుంది.. డాన్స్ మూవ్స్ ట్రండ్ సెట్టింగ్‌గా ఉన్నాయి.. పాటను హిందీ, తెలుగు, తమిళ భాషల్లో మేకర్స్ విడుదల చేశారు. సాంగ్ పార్టీ వైబ్స్‌తో అలరిస్తుంది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ ఈ సినిమాకు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ,తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.


vaartha.com



లేటెస్ట్ ఫొటోషూట్: కళ్యాణి ప్రియదర్శన్

# రాకింగ్ రాకేష్ కొత్తచిత్రం ప్రారంభం

గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో విభూది క్రియేషన్స్ పతాకంపై గరుడవేగ మేకింగ్స్ ప్రొడక్షన్ నెం1 మంగళవారం పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది..రాకింగ్ రాకేష్ ఈచిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు.. గరుడవేగ లాంటి అద్భుతమైన చిత్రాలకు డిపిఓగా పనిచేసిన అంజి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. అనన్య హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. తెలంగాణ రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ తొలిసన్నివేశానికి క్లాప్



ఇచ్చారు.. ఎపి పర్యాటక శాఖ మంత్రి రోజా సెల్వమణి కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి తనికెళ్ల భరణి గౌరవ దర్శకత్వం వహించారు. సాయికుమార్ మేకర్స్‌కు స్క్రిప్ట అందజేశారు. తెలంగాణ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఫౌండర్ రాఘవ, విఎన్ ఆదిత్య, ప్రవీణ,అనిల్ కడియాల, ధనరాజ్, తాగుబోతు రమేష్,అదిరే అభి తదితరులు పాల్గొన్నారు.

# యుకెలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సమస్య



## వందల విమానాలు రద్దు!

**లండన్, ఆగస్టు 29:** యూకేలోని ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో తాజాగా సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో విమాన సర్వీసులు రద్దు కావడమో, ఆలస్యంగా నడవడమో చోటు చేసుకొంటున్నాయి. భారీ సంఖ్యలో ప్రజలు యూకే విమానాశ్రయాల్లో పడిగాపులు కాస్తున్నారు. అంతేకాకుండా యూకేకు రావాల్సిన విమానాల్లో కూడా జాప్యం చోటు చేసుకోవడంతో వేలాది మంది విదేశాల్లోనే చిక్కుకుపోయారు. ఈ సాంకేతిక సమస్యను కొన్ని గంటల వ్యవధిలోనే సరిచేశారు. కానీ విమానయాన సర్వీసుల్లో, ఎయిర్‌పోర్టుల్లో జాప్యం కొనసాగుతోంది. ఈ పరిస్థితి కొన్ని రోజుల పాటు కొనసాగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితిపై హీత్రూ విమానాశ్రయం ఓ ప్రకటనల విడుదల చేసింది. 'విమాన సర్వీసు షెడ్యూల్ అమల్లో అంతరాయం ఏర్పడింది. దీంతో మంగళవారం టిక్కెట్లు బుక్‌చేసుకొన్న వారు ఎయిర్‌పోర్టుకు బయల్దేరే ముందు విమానయాన సంస్థను సంప్రదించండి' అని వెల్లడించింది. ఇకర గాట్విక్ ఎయిర్‌పోర్టు మాత్రం మంగళవారం నుంచి సాధారణ షెడ్యూల్‌లో విమానాలను నడపాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తోంది. కానీ ప్రయాణికులు విమానాల స్టేటస్‌ను ఎయిర్‌లైన్స్ వద్ద ధ్రువీకరించుకొని బయల్దేరాలని వెల్లడించింది. లూటన్ ఎయిర్ పోర్టులో షెడ్యూల్ జాప్యాలు నెలకొన్నాయి.

యూకేలోని నాట్స్ తొలుత ఆటోమేటెడ్ ఫ్లైట్ ప్లానింగ్ సిస్టమ్‌లో సమస్యను సోమవారం మధ్యాహ్నం గుర్తించింది. దాదాపు నాలుగు గంటల పాటు ఇది మొరాయించినట్లు తెలుస్తోంది. దీంతో విమానాల షెడ్యూల్ ఆటోమెటిక్ వ్యవస్థలో సమస్యలు మొదలయ్యాయి. ఈ కారణంగా సిబ్బంది మాన్యువల్‌గా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో జాప్యం మొదలైంది. ఈ లోపాన్ని గుర్తించిన వెంటనే సరిచేసినట్లు నాట్స్ వెల్లడించింది. కాకపోతే విమాన ప్రయాణాలు సాధారణ స్థితికి రావడానికి కొంత సమయం పడుతుందని తెలిపింది. ప్రస్తుతం బ్రిటిష్ ఎయిర్‌వేస్, వర్జిన్ అట్లాంటిక్, టీయూఐ తదితర సంస్థల విమాన ప్రయాణాల్లో జాప్యం నెలకొంది. దీనిపై నాట్స్ స్పందిస్తూ, 'మేము ఈ లోపం కారణంగా ప్రభావిత సర్వీసులను సాధారణస్థితికి చేర్చేందుకు విమానయాన సంస్థలు, సిబ్బందితో కలిసి పనిచేస్తున్నాం. మా ఇంజినీర్లు జాగ్రత్తగా ఫ్లైట్ ప్లానింగ్ సిస్టమ్ పనితీరును గమనిస్తున్నారు. మేము సాధారణ స్థితికి చేరతాం' అని వెల్లడించింది. ఫ్లైట్ రాడార్ 14 ప్రకారం లండన్‌లోని హీత్రూ ఎయిర్‌పోర్టులో సోమవారం ఒక్క రోజే 142 విమాన సర్వీసులు రద్దు కాగా, 289 సర్వీసుల్లో జాప్యం నెలకొంది. ఇక గాట్విక్ ఎయిర్‌పోర్టులో 111 విమానాలు రద్దు కాగా, 253సర్వీసుల్లో జాప్యంజరిగింది. మొత్తంగా యూకేకు రాకపోకలు జరిపే 1200 విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడింది. దాదాపు మొత్తం మీరు 2,00,000 మంది ప్రయాణికులు దీనికి ప్రభావితమై ఉంటారని అంచనా వేస్తున్నారు. బ్రిటన్‌కు చెందిన ఎకానమీ ఎయిర్‌లైన్స్ సంస్థ ఇజి జెట్ మంగళవారం 80 విమానాలను రద్దుచేసింది. బ్రిటిష్ ఎయిర్‌వేస్ 60 విమానాలు రద్దు చేసింది.



# కాలుష్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి

## 11 యేళ్లకుపైగా తగ్గుతోన్న జీవితకాలం

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా దేశ రాజధాని ఢిల్లీ కొనసాగుతున్నట్లు తాజా అధ్యయనంలో పేర్కొన్నది. ప్రస్తుత కాలుష్య స్థాయి ఇదే రీతిలో కొనసాగితే ఇక్కడి ప్రజలు 11.9 యేళ్ల జీవితకాలాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపింది. యూనివర్సిటీ ఆఫ్ షికాగో ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన 'ది ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్'లో ఈ వివరాలు వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన కాలుష్య స్థాయిల కంటే ఇక్కడ చాలా ఎక్కువగా ఉందని స్పష్టం చేసింది.

దేశంలో 67.4 శాతం మంది కాలుష్య స్థాయిలు ఎక్కువంగా ఉన్న ప్రాంతాల్లోనే జీవిస్తున్నారని తాజా నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా పిఎం 2.5 కారణంగా దేశ ప్రజల సరారి ఆయుర్దాయం 5.3 యేళ్లు తగ్గిపోతోందని తెలిపింది. ఢిల్లీని ప్రపంచలోనే అత్యంత కాలుష్య నగరంగా పేర్కొన్న ఎక్యూఎల్ఐ.. డబ్ల్యుహెచ్‌వో ప్రమాణాలతో పోల్చి ఇక్కడున్న 1.8 కోట్ల మంది ప్రజలు తమ జీవితకాలంలో 11.9 యేళ్లను ఈ కాలుష్యం కారణంగా కోల్పోనున్నారని తెలిపింది. అత్యంత తక్కువ కాలుష్యమున్న పంజాబ్‌లోని పఠాన్‌కోట్ జిల్లాలోనూ ప్రమాదకర కాలుష్య స్థాయిలు (పిఎం 2.5) డబ్ల్యుహెచ్ఓ ప్రమాణాల కంటే ఏడు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు తెలిపింది. ఇదే పరిస్థితి కొనసాగితే ఇక్కడి ప్రజల ఆయుష్షు కూడా 3.1 యేళ్లు తగ్గిపోతుందని అంచనా వేసింది.

ఉత్తరాదిన కాలుష్యానికి భౌగోళిక, వాతావరణ అంశాలు కారణమైనప్పటికీ.. మానవ ప్రమేయంతోనూ భారీ స్థాయిలో కాలుష్యం పేరుకుపోతోందని తెలిపింది. దేశంలో మిగతా ప్రదేశాలతో పోలిస్తే ఇక్కడి జనాభా సాంద్రత మూడురెట్లు ఎక్కువగా ఉండటం, తద్వారా వహనాలు, నివాస ప్రాంతాలు, వ్యవసాయ సంబంధిత పనులతో కాలుష్యం మరింతగా పెరిగిపోతోందని పేర్కొంది. కాలుష్యం కారణంగా బంగ్లాదేశ్, భారత్, పాకిస్థాన్, చైనా, నైజీరియా, ఇండొనేసియా దేశాల్లోని ప్రజలు ఒకటి నుంచి ఆరేళ్లకుపైగా తమ జీవితకాలాన్ని కోల్పోతునా్రని తాజా నివేదిక వెల్లడించింది.

### మూడు కొత్త చట్టాలు అమల్లోకి వస్తే

# ఏ కేసు రెండేళ్లకు మించి కొనసాగదు


### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**గాంధీనగర్, ఆగస్టు 29:** నూతనంగా మార్పులు చేసిన ఐపిసి, సిఆర్‌పిసి, ఐఇఎ చట్టాలు ద్వారా ఎటువంటి కేసైనా తీర్పు రావడానికి రెండేళ్లకు మించి పట్టదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. గాంధీనగర్‌లోని వెస్ట్రన్ జోనల్ కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ 26వ సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

ఈ సమావేశానికి గుజరాత్, మహారాష్ట్ర, గోవా, దాద్రా, నగర్ హవేలీ, డామన్ డయ్యూలకు చెందిన ముఖ్య మంత్రులు, పాలకులు భూపేంద్ర పటేల్, ఏక్‌నాథ్‌షిండే, ప్రమోద్ సావంత్, ప్రఫుల్‌పటేల్ హాజరయ్యారు. అలాగే మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్, పశ్చిమ జోన్‌లోని వివిధ రాష్ట్రాల మంత్రులు, ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు. ఇటీవల పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు కొత్త బిల్లులు .. భారతీయ న్యాయ సంహిత బిల్లు-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బిల్, 2023, భారతీయ సాక్ష్య బిల్, 2023 ఉభయ సభలఆమోదం పొందిన తర్వాత ఏ కేసు కూడా రెండేళ్లకు మించి కొనసాగే అవకాశం ఉండదని, తద్వారా 70 శాతం న్యాయ వ్యవస్థపై వ్యతిరేక భావాన్ని తొలగించగలుగుతా మని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఉటంకిస్తూ ఓ అధికార ప్రకటన వెలువడింది.

# ఆదిత్య ఎల్1 ప్రయోగంపై ఆసక్తి

## ఇస్రో ట్విటర్ ఖాతాలో ట్రెండ్ అవుతున్న శ్రీహరికోట




ఆదిత్య ఎల్1లో అమర్చిన ఏడు ఉపకరణాలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 29 ప్రభాతవార్త:** సెప్టెంబర్ 2న ప్రయోగించనున్న ఆదిత్య ఎల్1పై దేశంలో ఆసక్తి పెరిగింది. ఇటీవల చంద్రయాన్-3 ప్రయోగం సరికొత్త చరిత్ర సృష్టించడంతో సూర్య పరిశోధనల కోసం ప్రయోగిస్తున్న ఆదిత్య ఎల్1 ఎప్పుడెప్పుడా అని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇందుకు తగ్గట్లే ఇస్రో ట్విట్టర్ ఎక్స్‌లో శ్రీహరికోట పేరు ట్రెండవుతోంది. సెప్టెంబర్ 2 మధ్యాహ్నం 11.50 గంటలకు జరగనున్న పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1ను ప్రయోగించనున్నారు. ఆ సమయంలో పిఎస్ఎల్‌వి ప్రయోగ వీక్షణ కోసం అప్పుడే ఆన్‌లైన్ దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవానికి ప్రయోగ సమయం రోజే ఎల్1 పరిధిలోకి ఉపగ్రహం చేరే అవకాశాల్లేవు. ఏకంగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లాగ్రాంజ్-1 (ఎల్1) అనే చోట హాలో కక్ష్యలో ఉపగ్రహం చేరి సూర్యుడిపై పరిశోధనలు చేస్తుంది. ఇందుకుగాను నాలుగు నెలలకు పైగా సమయం పడుతుంది.

చంద్రయాన్-3 అంచలంచెలు దాటుకొని 3 లక్షల 80 వేల కిలోమీటర్లు చేరేందుకు 41 రోజుల సమయం పట్టింది. ఇది ప్రస్తుతం సుమారు నాలుగింతల ప్రయాణం ఎక్కువ చేయాల్సి ఉంది. అయితే భూకక్ష్యలో సౌర కక్ష్యలో తిరిగే అవసరం లేకుండా అంతరిక్ష కక్ష్య నుంచి నేరుగా లాగ్రాంజ్-1 ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్న కారణంగా నాలుగు నెలల సమయం సరిపోతుందని కొందరు అంటున్నారు. ఈ ఆదిత్య ఎల్1లో ఏడు ఉపకరణాలను సూర్య పరిశోధనల కోసం పంపిస్తున్నారు. వాటిని ఇప్పటికే రాకెట్ శీర్షభాగంలో ఉన్న ఆదిత్య ఎల్1లో అమర్చి ఉన్నారు. అమెరికా, జపాన్, యూరోపియన్ స్పేస్ ఏజన్సీ, చైనాల తర్వాత సూర్య పరిశోధనల కోసం ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్న 5వ దేశం మనది. సూర్యగోళం నుంచి ప్రసరించే అత్యంత శక్తివంతమైన కాంతి ప్రభావాన్ని అధ్యయనం చేసేందుకు వీలుగా ఆదిత్య ఎల్1లో అమర్చిన ఏడు పేలోడ్లు పనితీరు ప్రదర్శించాల్సి ఉంది. ఇందులో నాలుగు పేలోడ్లు నేరుగా సూర్యుడిని అధ్యయనం చేస్తే మిగతా మూడు పేలోడ్లు సమీపంలోని సౌర రుణువులు, అయస్కాంత క్షేత్రాల గురించి శోధిస్తాయి. అందుకనే వీటిని రెండు విభాగాలుగా ఆదిత్య ఎల్1 ఉపగ్రహంలో అమర్చి ఉన్నారు. ఇదిలావుంటే శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి పిఎస్ఎల్‌వి సి-57 ప్రయోగం జరగనుంది. ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి లాంచ్ రిహార్సల్స్ అనంతరం గురువారం వర్చువల్ విధానంలో ఎంఆర్ఆర్ సమావేశం జరపనున్నారు. శ్రీహరికోటలో ప్రస్తుతం ఆదిత్య ఎల్1 ప్రయోగంపై ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తి దృష్టి కేంద్రీకరించారు.

# ఇమ్రాన్‌కు తోషాఖానా కేసులో శిక్ష నిలిపివేత



**ఇస్లామాబాద్, ఆగస్టు 29:** పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి, పాక్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ ఛైర్మన్ ఇమ్రాన్ ఖాన్‌కు భారీ ఊరట లభించింది. తోషాఖానా కేసులో ఆయకు ట్రయల్ కోర్టు విధించిన మూడేళ్ల శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు నిలిపివేసింది. తోషాఖానా అవినీతి కేసులో తనకు పడ్డ శిక్షను రద్దు చేయాలంటూ ఇమ్రాన్ దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణ పూర్తి చేసిన హైకోర్టు సోమవారమే తీర్పును రిజర్వ్ చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అమిర్ ఫారూఖ్, జస్టిస్ తారీఖ్ మహ్మద్ జహంగిరిలతో కూడిన ధర్మాసనం మంగళవారం ప్రకటించింది. ఇమ్రాన్ ఖాన్ ప్రధానిగాఉన్న సమయంలో ఆయనకు వచ్చిన బహుమతులను 'తోషాఖానా' నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, అమ్ముకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై గతంలోనే కేసు నమోదైంది. ఈ కేసులో ఇస్లామాబాద్‌లోని జిల్లా, సెషన్స్ కోర్టు ఆగస్టు 5న ఇమ్రాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించింది. అంతేకాకుండా ఐదేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేసింది. తీర్పు వెలువడిన వెంటనే అరెస్టయిన ఇమ్రాన్, ప్రస్తుతం పంజాబ్ ప్రావిన్స్‌లోని అటక్ జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. ఈ క్రమంలోనే ట్రయల్ కోర్టు తీర్పును సవాల్ చేయగా, ఇస్లామాబాద్ హైకోర్టు దీన్ని నిలిపివేసింది.

# దేశంలో కరోనా తాజాకేసులు-23

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 23 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,97,056కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,618మంది కోలుకోగా 1509 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,929కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,70,648కి చేరగా, 80,21,908 మంది వరకు కోలుకున్నారు. 1,48,557 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,212కి చేరింది.అందులో 68,34,251 మందికోలుకున్నారు.71,949మంది మరణించారు.

# 'ఇందిరాగాంధీ చంద్రుడి వద్దకు చేరుకున్నప్పుడు'!

## మరోసారి తడబడిన మమత



**కోల్‌కతా, ఆగస్టు 29:** పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీ మరోసారి తడబాటుకు గురయ్యారు. మాజీప్రధాని ఇందిరాగాంధీ చంద్రుడిపైకి వెళ్లారంటూ వ్యాఖ్యానించి నెట్టింట ట్రోలింగ్‌కు గురయ్యారు. ఇటీవల భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 విజయం గురించి వెల్లడిస్తూ ఆమె ఇదే తరహాలో మాట్లాడారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో సోవియట్ యూనియన్‌కు చెందిన రాకెట్‌లో భారత్‌కు చెందిన రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లారు. దీని గురించి మమతా బెనర్జీ తాజాగా మాట్లాడుతూ 'ఇందిరాగాంధీ చంద్రుడి వద్దకు చేరుకున్నప్పుడు అక్కడినుంచి హిందుస్థాన్‌ఎలా ఉందని రాకేశ్‌ను అడిగారు. ప్రపంచంలోనే ఉత్తమంగా ఉందని ఆయన బదులిచ్చారు' అంటూ ఆమె ఓ కార్యక్రమంలో మాట్లాడేశారు. వాస్తవానికి రాకేశ్ శర్మ వెళ్లింది అంతరిక్షంలోకి కానీ ఆమె మాత్రం చంద్రుడిపైకి అని ప్రస్తావించారు. అదీనూ ఇందిరా గాంధీ వెళ్లారని ప్రస్తావించడం విశేషం. దీంతో ఆమె వ్యాఖ్యలపై పలువురు విమర్శలు గుప్పిస్తు న్నారు. ఇటీవల చంద్రయాన్-3 విజయవంతమైన సందర్భంలో కూడా ఇలాగే మమత మాట్లాడుతూ, రాకేశ్ శర్మ గురించి ప్రస్తావించారు. అయితే రాకేశ్ శర్మకు బదులు రాకేశ్ రోషన్ అని అన్నారు. దాంతో బాలీవుడ్ నటుడు, నిర్మాత రాకేశ్ రోషన్ ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చారు. దాంతో నెట్టింట్లో మీమ్స్ హల్‌చల్‌చేశాయి.

# ఇండోనేషియాలో 3 భారీ భూకంపాలు

**బాలి, ఆగస్టు 29:** లోపల అగ్నిపర్వతాలతో ఉన్న ఇండోనేషియాలో మరోసారి భారీ భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత 7గా నమోదైంది. మంగళవారం ఉదయం 4 గంటలకు ఈ భూకంపం వచ్చినట్లు తెలిపారు. దీని తర్వాత బాలీ తీరంలో 6.1 తీవ్రతతో మరో భూకంపం, ఆ తర్వాత లొంబోక్ దీవుల్లో 6.5 తీవ్రతతో మూడో భూకంపం వచ్చాయి. మొదటి భూకంపం బాలికి ఉత్తరాన సముద్ర లోతుల్లో వచ్చినట్లు తెలిసింది. ఈ విషయాన్ని యూరోపియన్ మెడిటరేనియన్ సిస్మోలాజికల్ సెంటర్ (ఇఎంఎస్‌సి) తెలిపింది. ఇండోనేషియా మటారమ్‌కి ఉత్తరాన 203 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉంది. ఇది భూమికి 516 కిలోమీటర్ల లోతులో ఉందని తెలిసింది. అంత లోతులో రావడం వల్లే ఉపరితలంపై పెద్దగా సమస్య ఏదీ రాలేదు. అందువల్ల ఈ భూకంపాల వల్ల ఎలాంటి సునామీ సమస్యా లేదని అమెరికా జియోలాజికల్ ఏజెన్సీలు తెలిపాయి. బాలీలో అంతర్జాతీయ పర్యాటకులు భూప్రకంపనలను ఫీల్ అయ్యారు. వారంతా హోటళ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. అయితే అక్కడ ఏ భవనాలూ దెబ్బతినలేదని తెలిసింది. ఇండోనేషియా అగ్నిపర్వతాలతో కూడిన భూమిపై ఉంది. అందువల్ల లోపల అగ్నిపర్వతాలు తరచూ పేలడం, బద్ధలవ్వడం వంటివి జరుగుతున్నాయి.



# చైనాలో 25యేళ్లలోపు పెళ్లి చేసుకుంటే రివార్డ్

**బీజింగ్, ఆగస్టు 29:** చైనాలో జననాల రేటు గణనీయంగా తగ్గుతుండడంతో స్థానిక యంత్రాంగాలు కీలక చర్యలు చేపడుతున్నాయి. తాజాగా 25 లేదా అంతకంటే తక్కువ వయసులో వివాహం చేసుకునే యువతులకు రివార్డు అందనుంది. జెజియాంగ్ రాష్ట్రంలోని చాంగ్షాన్ కౌంటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. 140 కోట్లకు పైగా జనాభా కలిగిన చైనా ప్రస్తుతం తగ్గిపోతున్న జననాల రేటుతో కలవరపడుతోంది. ఈ క్రమంలోనే యువతులు తగిన వయసులో వివాహం చేసుకునేందుకు, పిల్లలను కనేలా ప్రోత్సహించే చర్యల్లో భాగంగా చాంగ్షాన్ నగదు ప్రోత్సాహకాన్ని తీసుకువచ్చింది. 25 లేదా అంతకంటే తక్కువ వయసులో వివాహం చేసుకునే యువతులకు దానిని అందించనుంది. అయితే అది మొదటి వివాహం అయి ఉండాలి. నగదు పథకం కింద వెయ్యి యువాన్లు ఇస్తుంది. ఆ తర్వాత కూడా పిల్లల సంరక్షణ, విద్య విషయంలోనూ సబ్సిడీలు ఇచ్చి జంటలకు ఆర్థికంగా సహకరించనుంది. చైనాలో స్త్రీ, పురుషుల కనీస వివాహ వయసు 20, 22గా ఉంది. ప్రజలు చిన్న కుటుంబాలకు అలవాటు పడడం, జీవన వ్యయాలుపెరగడం, సాంస్కృతిక మార్పులు వంటి కారణాలతో పెళ్లి చేసుకునే జంటల సంఖ్య తగ్గిపోతోంది. 2022లో చైనా పౌర సంబంధాల వ్యవహారాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2021తో పోలిస్తే 2022లో వివాహం చేసుకునే వారి సంఖ్య 10.5 శాతం తగ్గిపోయింది.

2021లో 7.63 మిలియన్ల జంటలు వివాహం చేసుకోగా, 2022లో 6.8 మిలియన్ల జంటలు పెళ్లిళ్లు చేసుకున్నట్లు తెలిపింది. 1986 నుంచి ఇప్పటివరకు చైనాలో నమోదైనవివాహాల్లో గతేడాదే అతి తక్కువ వివాహాలు జరిగినట్లు వెల్లడించింది. అలాగే సంతానోత్పత్తి రేటు అతి తక్కువగా ఉంది. 2022లో అది 1.09కి పడిపోయిందని గణాంకాలు వెల్లడించాయి.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు

### తనిఖీలు నిర్వహించిన భద్రత సిబ్బంది

**శంషాబాద్ ఆగస్టు29, ప్రభాతవార్త :** శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది.ఈ ఘటన సోమవారం ఉదయం జరగగా..విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఎయిర్‌పోర్టులో బాంబు పెట్టినట్లు ఓ వ్యక్తి కంట్రోల్ రూమ్‌కు మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చాడు. ఈ వ్యక్తి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తన కుమారుడు పొరపాటున ఆ మెయిల్ పెట్టాడని క్షమించాలని వేడుకున్నాడు. అయినప్పటికి భద్రతా సిబ్బంది పోలీసులు అన్ని విధాలుగా విచారణ ప్రారంభించారు.బాంబ్ స్క్వాడ్,డాగ్ స్క్వాడ్‌తో సిఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు మొత్తం తనిఖీలు నిర్వహించారు.చివరకు బాంబు లేదని అధికారులు తేల్చారు. మెయిల్ ఆధారంగా దుండగుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# 'రాహుల్ చెప్పింది నిజమే'

## చైనా మ్యాప్‌పై సంజయ్ రౌత్ వ్యాఖ్యలు



**ముంబై, ఆగస్టు 29:** భారత భూభాగం విషయంలో చైనా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడింది. అరుణాచల్ ప్రదేశ్, అక్షాయ్ చిన్ వంటి వివాదాస్పద భూభాగాలను తమ దేశంలో అంతర్భాగంగా పేర్కొంటూ ఓ మ్యాప్ విడుదల చేసింది. ఇది భారత్‌లో రాజకీయ దుమారానికి తెరలేపింది. దీనిపై శివసేన (యుబిటి) ఎంపీ సంజయ్ రౌత్ స్పందిస్తూ, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. లడఖ్‌లోకి చైనా ప్రవేశించిందంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు నిజమేనని తేలిందన్నారు. 'మన ప్రధాని మోడీ ఇటీవల బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కొంతసేపు ముచ్చటించారు. ఆ తర్వాత కొద్దిరోజులకే చైనా ఈ మాప్‌ను విడుదల చేసింది. లడఖ్‌లోని ప్యాంగ్యాంగ్ లోయ వద్ద చైనా మన భూభాగాన్ని లాక్కుందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని అర్థమవుతోంది. ఇప్పుడు చైనా అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తోంది. మీకు ధైర్యముంటే, చైనాపై సర్జికల్ దాడులు చేయండి' అంటూ మోడీ ప్రభుత్వంపై రౌత్ ధ్వజమెత్తారు.

ఇటీవల లడఖ్‌లో పర్యటించిన సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, 'లడఖ్ ఒక వ్యూహాత్మక ప్రాంతం. ఇక్కడ వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా లాక్కుందన్న విషయం స్పష్టం. స్థానికులందరికీ ఈ విషయం తెలుసు. అయితే లడఖ్‌లో ఒక్క అంగుళం కూడా చైనా ఆక్రమించలేదని ప్రధాని మోడీ చెప్పడం బాధాకరం. ఇది అబద్ధం' అని వ్యాఖ్యలు చేశారు. దీన్ని ఉద్దేశిస్తూనే రౌత్ తాజాగా విమర్శలు చేశారు. ఇదిలా ఉండగా, 2023 సంవత్సరానికి సంబంధించి చైనా సోమవారం ఓస్టాండర్డ్ మ్యాప్‌ను విడుదల చేసింది. సరిహద్దుల్లోని వివాదాస్పద ప్రాంతాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, అక్షాయ్ చిన్, తైవాన్, దక్షిణ చైనా సముద్రాలను తమ దేశంలోని భూభాగాలుగా ఆ మ్యాప్‌లో సూచించింది. అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌గా పేర్కొంది. ఇప్పటికే భారత్ పలుమార్లు దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అయినా చైనా తన తీరును మార్చుకోలేదు.

# కాలం చెల్లిన ఇమ్మిగ్రేషన్ మార్చండి

## యుఎస్ కాంగ్రెస్‌ను కోరిన బైడెన్ ప్రభుత్వం

**వాషింగ్టన్, ఆగస్టు 29:** అమెరికాలో కాలం చెల్లిన ఇమ్మిగ్రేషన్ విధానాన్ని మార్చాలని బైడెన్ కార్యవర్గం దేశ కాంగ్రెస్‌ను కోరింది. ఈ విషయాన్ని శ్వేత సౌధం సోమవారం వెల్లడించింది. ప్రస్తుత విధానం లో కొన్ని తాత్కాలి క వీసాల పై ఉన్న ఉద్యోగులు ఉపాధి కోల్పోతే, కొత్త ఉద్యోగం వెతుక్కోవడం, వేరే రకం వీసా పొందడం లేదా స్వదేశానికి వెళ్లడానికి కేవలం 60 రోజుల వ్యవధి మాత్రమే ఉంటోంది. 'కాలం చెల్లిన దయనీయమైన ఇమ్మిగ్రేషన్ విధానాన్ని మార్చాలని ఇప్పటికే చాలా సార్లు కాంగ్రెస్‌కు చెప్పాం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
నిట్ నెం.13/e-pro/TO/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 26.08.2023
పనిపేరు: NTR జిల్లాలో CVR ఫ్లైఓవర్‌లో విజయవాడ-విస్సన్నపేట రోడ్‌కు అత్యవసర మరమ్మతులు. అంచనా విలువ: రూ.2.50 లక్షలు. టెండరు స్వీకరణకు చివరి తేదీ: 30.08.2023 నుండి 05.09.2023 మ.3.30గం.వరకు. టెండర్లు తెరచు తేదీ: 05.09.2023 సా.4.00గం. తదుపరి వివరాలు ఇ-మార్కెట్‌ప్లేస్ www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్ నం.9989945259.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, విజయవాడ.
DIPR.No.10735/CL/Advt/1/1/2022-23 తేది: 29.08.2023

# జగనన్న విద్యా దీవెనతో ప్రతి ఇంటా విద్యాదీపాలు

## ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాత వార్త :** చదువులతో పేదరికాన్ని ఎదిరిద్దాం ప్రతి ఇంట్లో విద్యాదీపాలు వెలిగిద్దాం ప్రతి ఇంట్లో విద్యాదీపాలు వెలిగిద్దాం అన్న పవిత్ర లక్ష్యంతో రూపొందించిన జగనన్న విద్యా దీవెన పథకం కింద పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందుతుండడంతో రాష్ట్రంలోని ప్రతిఇంటి విద్యా దీపాలు వెలుగుతున్నాయని రాజ్యసభ సభ్యుడు వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా మంగళవారం ఆయన పలు అంశాలపై స్పందించారు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యాదీవెన వసతి దీవెన కింద నాలుగేళ్లలో చేసిన ఖర్చు రూ. 15,600 కోట్లు చేసిందని విద్యారంగంలో సమూల మార్పుల కొరకు ఏకంగా 69, 266 కోట్లు చేసిందని అన్నారు.

**దొంగ ఓట్ల నమోదులో చంద్రబాబు వరల్డ్ ఛాంపియన్**

ఒలింపిక్స్‌లో దొంగ ఓట్లు నమోదు పోటీ ఉంటే చంద్రబాబే వరల్డ్ ఛాంపియన్ అని విజయసాయిరెడ్డి అన్నారు. ఓటర్ల జాబితాలో చంద్రబాబు చేసిన దుర్మార్గా లన్నీ వైఎస్ఆర్‌సీపీ సాక్ష్యాధారాలతో సహా ఇసికి వివరించిందని అన్నారు.

**ఓటమికి సాకులు వెతుక్కుంటున్న టిడిపి**

2024లో జరగబోయే ఏపీ ఎన్నికల్లో ఓటమికి టీడీపీ ఇప్పటి నుంచే సాకులు సిద్ధం చేస్తోందని విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం బోగస్ ఓటర్లపై కథలు అల్లారు. రేపు ఈవీఎంలను ట్యాంపరింగ్, ఆ తర్వాత లెక్కింపు సమస్యలే అం టారు. మొదటి సంవత్సరం న్యాయవిద్యార్థి కూడా ఇవన్నీ భారత ఎన్నికల కమిషన్ ఆదేశం కిందకు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం కాదని చెప్పగలరన్నారు.

# 'గిడుగు' జయంతి మనమంతా గర్వించదగ్గ పర్వదినం: లోకేష్

**అమరావతి, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు వెలుగు గిడుగు వేంకట రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవటం మనమంతా గర్వించదగ్గ పర్వదినమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. వ్యవహారిక తెలుగు భాషని సామాన్య జనం చెంతకి చేర్చిన మహానుభావుడుని ఈ సందర్భంగా స్మరించుకుందామన్నారు. అమ్మలాంటి తెలుగు, జాతికే వెలుగు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

# ఎన్టీఆర్ పేరు శాశ్వతం కావాలి

- మానవసేవే మాధవసేవ స్ఫూర్తితో ప్రజలకు సేవలు
- గిరిజన ప్రాంతాల్లో 10 చోట్ల ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు
- ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

**కుప్పం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మానవసేవయే మాధవసేవ, ప్రజలే దేవుళ్లు అని దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తితో తాము ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు మాజీ సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున సంజీవని ఆరోగ్య కేంద్రం, మొబైల్ క్లినిక్ వ్యాన్ (ఆరోగ్యరథం)ను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రసంగించారు. సేవా కార్యక్రమాలు చేపట్టాలని భావించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ ట్రస్ట్‌ను స్థాపించారన్నారు. ప్రస్తుతం ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం అందించడంతో పాటు ఆరోగ్య శిబిరాలు, ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నామన్నారు.
ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే తాము ముందుంటామని చెపే ్పందుకు గర్వంగా ఉందన్నారు. రాష్ట్రంలో పాడేరు, రంపచోడవరం వంటి పది గిరిజన ప్రాంతాలను ఎంపిక చేశామని అక్కడ కూడా ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీ ఆర్ ట్రస్ట్ తరపున హైదరాబాద్ గండిపేటలో స్కూల్, మహిళలకు ప్రత్యేక కాలేజ్ ఏర్పాటు చేశామన్నారు. తాను సాధారణ గృహిణి అని అయితే చంద్రబాబునాయుడు మంత్రిగా ఎంపికైన సందర్భంలో తాను పెద్ద చదువులు చదవకపోయినా తనకు ట్రస్ట్ బాధ్యతలు అప్పగించారన్నారు. మహిళలు అనుకున్నది సాధిస్తారని అందుకు దేవుడు కూడా దారి చూపుతాడని వ్యాఖ్యానించారు. మహిళలు తమ రంగాల్లో పనులను వాయిదా వేసే ఆలోచనలో ఉండరన్నారు. కుప్పంలో పసుపు -కుంకుమ కార్యక్రమం చేపట్టిన తెలుగు మహిళలను అభినందించారు. నారా లోకేష్ మంగళగిరిలో సంజీవని ఆరోగ్య కేంద్రం ఏర్పాటుచేశారని అదే సమయంలో కుప్పంలో ప్రజలకోసం కూడా ఆరోగ్య కేంద్రం ప్రారంభించాలనే ఆలోచన వచ్చిందని పేర్కొన్నారు. సంజీవని ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ప్రాంతాల్లో తప్పకుండా మొబైల్ క్లినిక్ వ్యాన్ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. తమ తండ్రి దివంగత ఎన్టీఆర్ పేరిట వంద రూపాయల కాయిన్‌ను రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ అంశాన్ని తమ అక్క పురంధేశ్వరి కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. దివంగత ఎన్టీఆర్ పేరు ఎల్లప్పుడూ ఉండాలని తమ కోరిక అన్నారు. కుప్పంలో ఇంటి నిర్మాణం కొంత ఆలస్యమైందని ఇంటి నిర్మాణం పూర్తయితే కుప్పానికి సైతం తాము వసా ్తమన్నారు. ప్రజల అభిమానం గొప్పగా ఉంటుందన్నారు. సంక్రాంతి పండగకు నారావారిపల్లికి తమ కుటుంబాలు వెళ్తాయని అక్కడ గడిపే వారం రోజుల సమయంను ఏడాదిపాటు మాట్లాడుకుంటామని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.
కార్యక్రమాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ సిఇఒ రాజేంద్రకుమార్, పిఇఎస్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎంఆర్ దొరస్వామినాయుడు, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్, శాంతారాం, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, స్థానిక నేతలు, తెలుగు మహిళ నేతలు పాల్గొన్నారు.



కుప్పంలో మీడియాతో మాట్లాడుతున్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

### ఎపి సిఆర్‌డిఎ పరిధిలోని గ్రామాల నుంచి 500మీ.లోపే

# లేఔట్లకు అనుమతి నిబంధన ఎత్తివేత

**విజయవాడ, ఆగస్టు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్‌డీఏ) పరిధిలోని గ్రామాల నుంచి 500 మీటర్ల లోపే లేఅవుట్లకు అనుమతినివ్వాలన్న నిబందనలను ప్రభుత్వం ఎత్తివేసింది. ఈ మేరకు పుర పాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులను జారీ చేసారు. ఫీజుల రూపంలో ఆదాయం కోల్పోవడంతో పాటు ఆర్థిక కార్యకలాపాల, అభివృద్ధిపై ప్రభావం చూపుతున్నందున ఈ నిబంధనను ఎత్తివేయాలన్న సీఆర్‌డీఏ ప్రతిపాదన చేసింది. స్థిరాస్థి వ్యాపారులు ఈ నిబందనలను ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. విజయవాడ, గుంటూరు, తెనాలి డెవలప్‌మెంట్ అథారిటీ (వీజీటీఎంయూడీఏ) పరిధిలోని వ్యవసాయ భూముల్లో నివాసాల అభివృద్ధికి 2009లో అనుమతించారు. గ్రామాలకు 500ల మీటర్లలోపు వరకే ఇలాంటివి ఆమోదించాలని నిబంధన పెట్టారు. వీజీటీఎంయూడీఏ స్థానంలో ఏపీసీఆర్‌డీఏ ఏర్పడ్డాక గ్రామాలకు 500 మీటర్లు లోపు వేసే లేఅవుట్లనే అనుమతించాలని 2017లో నిర్ణయించారు. ఆ నిబంధనను ప్రభుత్వం ఇప్పుడు తొలిగించింది. ఈ నిబంధనను వెంటనే అమలులోకి రానున్నది. దీని వలన ఫీజుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. సీఆర్డీఏ పరిధిలోని స్థిరాస్తి(రియల్ ఎస్టేట్) వ్యాపారులకు ప్రయోజనం లభిస్తుంది. సుదీర్ఘకాలం నుంచి ఈ నిబంధన ఎత్తివేత అంశంపై తర్జనభర్జనలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా వాటిని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది.

> పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులు



# పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

**తిరుమల, ఆగస్టు 29, ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల వల్ల, అర్చకులు, అధికారుల వల్ల కైంకర్యాల్లో, పూజల్లో ఏదేని పొరబాట్లు జరిగినా క్షమించాలని వేడుకుంటూ మలయప్పస్వామి ఉత్సవర్లకు మూడురోజులు జరిపించిన పవిత్రోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. వైఖానస ఆగమోక్తంగా నిర్వహించిన ఈ పవిత్రోత్సవాల్లో మంగళవారం ఉదయం సంపంగిప్రాకారంలో శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరిజలం, చందనంతో సుగంధద్రవ్యాలతో విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఆలయ అర్చకులు సాయంత్రం ఉత్సవమూర్తులను ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. ఈ పవిత్రోత్సవాల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి ఇఒ ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ,ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా ఆలయంలో కల్యాణోత్సవం ,ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంరణ సేవలను టిటిడి మూడురోజులు రద్దు చేసింది.

# మొక్కులు తీర్చుకుంటున్న హరోంహర భక్తులు

- కిటకిటలాడిన సుబ్రమణ్యంస్వామి ఆలయాలు



**శ్రీకాళహస్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు మంగళవారం భక్తులతో కిటకిట లాడాయి. ఆడిమాసంలో ఆడికృత్తిక సంద ర్భంగా భక్తులు విశేష సంఖ్యలో మొక్కులు తీర్చుకోవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఆడికృత్తిక సందర్భంగా మొక్కులు తీర్చుకొవటానికి ఇబ్బంది పడిన వారు తరువాత మూడవ మంగళవారం మొక్కులు తీర్చుకోవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయానికి భక్తులు విశేష సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కూడా పసుపు పచ్చ దుస్తులు ధరించి కావడితో కుటుంబసభ్యులతో కలసి మొక్కులు తీర్చుకున్నారు. ఓ వైపు పంబజోళ్ళ వాయిద్యాలతో హరోం హర అంటూ మొక్కులు తీర్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆలయం లో భక్తుల సంఖ్య కూడా గణనీయంగా కనబడింది.

**కిటకిటలాడిన సుబ్రమణ్యంస్వామి ఆలయాలు**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన' షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టి ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**కుమారస్వామి ఆలయాలకు పొటెత్తున్న భక్తులు**

శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# దేవుని చెంత సేవాభాగ్యం అదృష్టం

### టిటిడి బోర్డు సభ్యులుగా మిలింద్‌కేశవ్‌నర్వేకర్, సౌరభ్‌బోరా ప్రమాణం

**తిరుమల, ఆగస్టు 29, ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత భక్తులకు సేవచేసే భాగ్యం కలగడం తమ అదృష్టంగా



భావిస్తున్నామని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని టిటిడి బోర్డు సభ్యులు మిలింద్‌కేశవ్‌నర్వేకర్, సౌరభ్‌బోరా అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం 53వ పాలకమండలిలో మహారాష్ట్ర నుండి సభ్యులుగా నియమితులైన వీరిరువురూ మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం వీరికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం స్వాగతం పలికి స్వామివారి బంగారువాకిలిలో ప్రమాణస్వీకారం చేయించారు. మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. అనంతరం రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, డిప్యూటీ ఇఒలు లోకనాథం, గోవిందరాజన్, పేష్కార్ శ్రీహరి, తిరుపతి నగరపాలక సంస్థ ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి నూతన బోర్డు సభ్యులకు శ్రీవారి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు.



# టిటిడికి ద్విచక్రవాహనం విరాళం

**తిరుమల, ఆగస్టు 29, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి హీరోమోటోకార్ప్‌సంస్థ గ్లామర్ ద్విచక్రవాహనాన్ని విరాళంగా అందించింది. 97వేల రూపాయలు విలువైన ఈ ద్విచక్రవాహనానికి సంస్థ ప్రతినిధి విజయ్‌కన్నన్ ,టిటిడి తిరుమల డిఐ జానకిరామిరెడ్డి ప్రత్యేక పూజలు చేసి వాహనం తాళం, రికార్డులను అందజేశారు.

# 65వ జాతీయ రహదారిపై కారు దగ్ధం

### త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

**విజయవాడ.ఆగస్టు29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్టణం సమీపంలోని కిలేశపురం దగ్గర 65వ జాతీయ రహదారిపై రన్నింగ్ కారులో మంటలు చెలరేగాయి, విజయవాడ నుంచి హైదరాబాద్‌కు కారు వెళ్తుండగా ఈ ప్రమాద ఘటన చోటుచేసు కుంది. కారు నలుదిశలో ఒక్కసారిగా మంటలు కమ్ము కోవడంతో డ్రైవరు అప్రమత్తమై వాహనాన్ని నిలిపేసాడు. ప్రయాణికులను చాకచక్యంగా కిందకు దింపేసాడు, దాంతో ప్రయాణికులు త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. గ్యాస్ లీకవ్వడంతో ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగాయి. డ్రైవరు ఇది గమనించే లోపలే మంటలు కారును చుట్టుముట్టాయి. కారు వెనుక వస్తున్న వారు ఇది గమనించి హెచ్చరించడంతో డ్రైవరు అలెర్ట్ అయ్యాడు, కారును రోడ్డు పక్కన నిలిపివేసి రిమోట్‌ను వెంటనే ఆపరేట్ చేసి అందులో ఉన్న ప్రయాణికులను దింపేసాడు. వారు అత్యంత జాగ్రత్తగా మంటల నడుమ కిందకు దిగి ప్రాణాలు దక్కించుకున్నారు. అందరు చూస్తుండగానే కారు నడిరోడ్డుపై పూర్తిగా దగ్ధమైంది.



జాతీయ రహదారిపై దగ్ధమవుతున్న కారు

# ఎన్టీఆర్ స్మారక నాణెం.. తెలుగుజాతికి దక్కిన గౌరవం

### తిరుపతిలో టిడిపి నేతల ఆనందం

**తిరుమల, ఆగస్టు 29, ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడుగా...రాజకీయాల్లో సంచలనం సృష్టించి తెలుగుప్రజల ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటిచెప్పిన మహానీయుడు ,మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు అని, ఆయన పేరున స్మారకనాణెం తీసుకురావడం తెలుగుజాతికి దక్కిన గౌరవంగా తిరుపతిలో టిడిపి నేతలు పేర్కొన్నారు. తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, రాష్ట్రపార్టీ కార్యదర్శులు సూరాసుధాకర్‌రెడ్డి, వి.పుష్పావతియాదవ్, దంపూరి భాస్కర్, బుల్లెట్‌రమణ, నగరపార్టీ అధ్యక్షుడు వట్టికుంట శంకరనారాయణ, టిడిపి కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, మహేశ్ యాదవ్, కంకణాల రజినీకాంత్‌నాయుడు, కుమారమ్మ, ఊట్ల సురేంద్రనాయుడు, ఊకా విజయకుమార్, సింగంశెట్టి సుబ్బరామయ్య, ఆనంద్‌యాదవ్, కృష్ణయాదవ్, వెంకీరాయల్, నాగమణి, సింధుజ తదితరులు మంగళవారం ఉదయం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పుష్పాంజలి ఘటించారు. ఎన్టీఆర్ స్మారకనాణెం విడుదల తెలుగుప్రజలకు గర్వకారణంగా తెలిపారు.



# ఆత్మీయతకు ప్రతిరూపం హరికృష్ణ

- మాజీ సిఎం, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు

**అమరావతి, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** నిండైన ఆత్మీయతకు, ఆత్మాభిమానానికి ప్రతిరూపం నందమూరి హరికృష్ణ అని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, శాసన సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, మంత్రిగా ప్రజలకు పార్టీకి ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆత్మీయుడు హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

**నిబద్ధతకు మారుపేరు నందమూరి హరికృష్ణ**

**టిడిపి జాతీయ కార్యాలయంలో జరిగిన వర్ధంతిలో నేతల నివాళి**



హరికృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పించిన నేతలు

మాజీమంత్రి, రాజ్యసభ మాజీ సభ్యుడు, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నందమూరి హరికృష్ణ వర్ధంతిని మంగళ వారం ఇక్కడ పార్టీ జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పలువురు నేతలు హరికృష్ణ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళుర్పించారు.
హరికృష్ణ రాష్ట్రానికి, తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలను ఈసందర్భంగా నేతలు గుర్తు చేసుకున్నారు. హరికృష్ణ నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్రమీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవీ రమణ, టిడిపి బ్రాహ్మణ సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, టిడిపి కార్యాలయ ఆహ్వాన కమిటీ సభ్యులు షేక్ హసన్‌బాషా, హెచ్‌ఆర్డీ సభ్యులు రాజేంద్రప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు దేవినేని శంకర్‌నాయుడు, గంటా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆయన మేనల్లుడిగా ఆత్మీయత పొందటం నా అదృష్టం : లోకేష్**

నిబద్ధతకు నిలువెత్తు రూపం హరి మామయ్య అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నివాళులర్పిం చారు. దూకుడు ఆయన నైజం, కోపం తాత్కాలికం, ప్రేమ శాశ్వతం అని పేర్కొన్నారు. ఆయన మేనల్లుడిగా ఆయన ఆత్మీయత పొందటం నా అదృష్టం అని పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా, ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యునిగా చేపట్టిన పదవులకే వెన్నె తెచ్చిన ఆయన లేని లోటు తీర్చలేనిదని, హరి మామయ్య వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళుర్పిస్తున్నానని పేర్కొంటూ లోకేష్ ట్వీట్ చేశారు.



హరికృష్ణ చిత్రపటానికి నివాళులర్పించిన అచ్చెన్నాయుడు, పీతల సుజాత తదితరులు

# హరికృష్ణ ఆశయసాధనకు కృషి

### మాజీమంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీమంత్రి, మాజీ రాజ్యసభ సభ్యుడు నందమూరి హరికృష్ణ రాష్ట్రానికి ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని ఎపి టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు నివాళులర్పించారు. మంగళ వారం అచ్చె న్నాయుడు నివాసంలో హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరి ఆయన సాధనకు పార్టీ కృషిచేస్తుందన్నారు. మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష రక్షణకు పాటుపడదాం

## టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రథమ భారతీయ భాషాశాస్త్రవేత్త, తెలుగువెలుగు గిడుగు వేంకటరామ్మూర్తి జయంతిని తెలుగు భాషాదినోత్సవంగా జరుపుకుంటున్న తరుణంలో ప్రపంచవ్యాప్త తెలుగువారందరికీ శుభాకాంక్షలు అని జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రకటన చేశారు. తెలుగు వ్యావహారిక భాషలోనే పుస్తక రచన చేయాలని ఉద్యమించి, సాహిత్యాన్ని సామాన్యుడికి చేరువ చేసిన గిడుగు రామ్మూర్తి స్మృతికి నివాళులర్పిస్తున్నానని పేర్కొన్నారు. విద్యావ్యాప్తి జరగాలంటే బోధన జరిగే భాష, మాతృభాష అయి ఉండాలని ఆయన ఆశించారని పేర్కొన్నారు. గిడుగువారి ఆశయస్ఫూర్తిగా, తెలుగు విశ్వవిద్యాలయాన్ని స్థాపించటం దగ్గర నుంచి, పాలనలో తెలుగును ప్రవేశపెట్టటం వరకు తెలుగభాష వ్యాప్తికి, సంరక్షణకు నడుంకట్టింది తెలుగు దేశమే అన్నారు. తెలుగుభాషను కాపాడుకునేందుకు అందరం కలిసికట్టుగా పాటుపడాలని కోరుతున్నానని తెలిపారు.

# అమెరికా, తెలంగాణ మధ్య పరస్పర సహకారం ఉండాలి

## టిఎస్ వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** వ్యవసాయం విషయంలో అమెరికా, తెలంగాణ మధ్య పరస్పర సహకారం ఉండాలని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన తొలిరోజు అయోవా రాష్ట్ర గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం మంత్రి కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటన తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు, వ్యవసాయ ప్రోత్సహక విధానలను గూర్చి వివరించారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు వ్యవసాయం దారుణ పరిస్థితుల్లో ఉందని, కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన విప్లవాత్మక పథకాల వల్ల రైతాంగం



ఆర్థికంగా బలపడిందని చెప్పారు. వ్యవసాయ రాష్ట్రమైన అయోవాకు, తెలంగాణకు అనేక సారూప్యతలు ఉన్నాయన్నారు. రెండు రాష్ట్రాలూ ఆహార ధాన్యాల ఉత్పత్తి, పౌల్ట్రీ, మాంసం ఉత్ప త్తిలో నెంబవర్ వన్‌గా నిలిచాయని తెలిపారు. భవిష్యత్‌లో రెండు రాష్ట్రాల మధ్య అనేక అంశాల్లో పరస్పర సహకారానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

## శ్రావణ పౌర్ణమి నుండి సెప్టెంబర్ 1వరకు

# ఆలయ పవిత్రోత్సవాలు

- శ్రావణ పౌర్ణమి గిరిప్రదక్షిణలు



పవిత్రోత్సవాల ఉదకశాంతి చేస్తున్న వైదిక సిబ్బంది

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. స్పృశ్య, అస్పృశ్య దోష నివారణార్థం కాలచక్రంలో వచ్చే దోష నివారణార్థం సంవత్సర కాలంలో వచ్చు దోష నివారణార్థం, సంవత్సర కాలంలో జరిగేటటువంటి క్రతువులు అన్ని సత్ఫలాన్ని, సద్యఃఫలమును ఇచ్చుటకు గాను చేసే క్రతువు లేదా ఉత్సవమే 'పవిత్రోత్సవం' 30 (బుధవారం) నుండి సెప్టెంబరు 1 వరకు నిర్వహించడమైనది. 108 పోగులతో 108 ముడులు చేసి అమ్మవారికి, దేవతా మూర్తులకు ప్రవిత్రధారణ చేయడం జరుగుతుంది. ఈ క్రతువు అంతా సర్వ ప్రాయశ్చిత్త విధివిధానాలతో వైధికోత్తంగా నిర్వహించబడును. కావున పవిత్రోత్సవాలు పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం దేవస్థాన యాగశాలలో వైదిక సిబ్బంది ఉదక శాంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాదశర్మ, వైదిక కమిటీ సభ్యులు వేద పండితులు మరియు అర్చక సిబ్బంది పాల్గొన్నారు. పవిత్రోత్సవాల్లో మొదటిరోజు శ్రావణ పౌర్ణమి 30న ఉదయం 3 గంటలకు అమ్మవారికి సుప్రభాతం, స్నపనాభిషేకం అనంతరం ప్రాతఃకాలార్చన, పవిత్రధారణ, ఉదయం 9 గంటల నుండి విఘ్నేశ్వరస్వామి పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, అగ్ని ప్రతిష్టాపన, సర్వప్రాయశ్చిత్త విధి తత్తత్ దేవతారాధన, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు మూలమంత్ర హవనాలు, వేదపారాయణలు, హారతి, మంత్రపుష్పం నిర్వహించబడతాయి. తదుపరి ఉదయం 9 గంటల నుండి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు. పవిత్రోత్సవాల సందర్భంగా అన్ని ఆర్జిత సేవలు నిలుపుదల చేయడమైనది. నిత్య కైంకర్యములను దేవస్థాన అర్చకులు మాత్రమే నిర్వహిస్తారు.

**శ్రావణ పౌర్ణమి గిరిప్రదక్షిణ ఆహ్వానాలు**

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం ఆలయంలో కొలువైన శ్రీ గంగసమేత దుర్గామల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి గిరిప్రదక్షణలో భాగంగా లోకకళ్యాణార్థం నగర వీక్షణకు కొండది వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యములు నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తంగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీస్వామి అమ్మవార్లకు కొబ్బరికాయకొట్టి, పూలు, పండ్లు సమర్పించి రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయం నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్తంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లికార్జున మహామండపమునకు చేరుకుంటుంది. గిరిప్రదక్షిణకు భక్తులు విరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఇఒ దర్బముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**అన్నదాన విరాళం**

ఆలయంలో నిత్యము నిర్వహించే అన్నదాన విరాళమునకు నార్సింగి, హైదరాబాద్‌కు చెందిన దాత వేమూరి విద్యాసాగర్, మాణిక్యాంబ కుటుంబ సభ్యులతో సహ రూ.1,00,116/-లు విరాళమును ఆలయ అధికారి చందు శ్రీనివాస్‌కు అందచేశారు.

దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదం, శేషవస్త్రం అందచేశారు.

# మర్రి జనార్ధన్‌రెడ్డిని ఎన్నికల్లో పోటీ చేయకుండా నిలువరించండి

## సుమోటోగా చీఫ్‌ఎన్నికల కమిషన్ తీసుకోవాలి

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి వ్యాఖ్యలు సుమోటాగా స్వీకరించి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల్లో ఆయన పోటీ చేయకుండా నిలువరించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో మాట్లాడుతూ తెలకపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చామని తెలిపారు. మర్రి జనార్ధన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలు ఎదురుపడితే పబ్లిక్‌గా కాల్చివేస్తా అనడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని దీనికిఎన్నికలు ఎందుకు కాల్చుకోవడాలు, కత్తులతో పొడుసుకోవడాలు వుంటే సరికాదా అని ఆయన వ్యాఖానించారు. బిఆర్ఎస్ కూడా హింసా యుతమైన ప్రకటనలు చేసే ఇలాంటి వీధిరౌడిలకు టికెట్లు ఎలా కేటాయిస్తుంది బిఆర్ఎస్ విధానం కూడా అదేనా తెలియజేయాలని ఆయన కోరారు. మర్రి జనార్ధన్‌రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ సీరియస్‌గా తీసుకొంది చీఫ్ ఎన్నికల అధికారికి డిజిపి దృష్టికి తీసుకొని వెళ్ళుతుందని హెచ్చరించారు. సీనియర్ నాయకుడు ఉపాధ్యక్షుడు నిరంజన్, వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన విడుదల చేసింది కానీ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయా అభ్యర్థులపై వుండే పోలీసు కేసులను ఉంటే నేరచరిత్రను 48 గంటల్లో ప్రకటించాలనే నియమం పాటించడంలో నేటికి విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు చేయాలని ఎన్నికల కమిషన్‌కి లేఖ రాసామని అభ్యర్థులు చేసే ఖర్చుల విషయంలో నియమ, నిబంధనలు కూడా మార్చాలని ఆయన కోరారు.

## ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త

# చందనమోహన్‌రావుకు సతీవియోగం

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** గత 40 సంవత్సరాలుగా చందన బ్రదర్స్‌ను నెలకొల్పి అనంతరం సిఎంఆర్‌గా రూపాంతరం చెంది తెలుగు రాష్ట్రాలలో అనేక శాఖలను విస్తరించడంలో ముఖ్యభూమికను పోషించిన చందన మోహనరావు ఆయన ధర్మపత్ని సుబ్బలక్ష్మీ కృషి ఎంతో ఉంది. మంగళవారం చందన సుబ్బలక్ష్మీ స్వర్గస్తులైనారు. నగరంలో ప్రముఖ వ్యాపారవేత్తలు, ప్రజా ప్రతినిధులు చందన మోహనరావును, మావూరి వెంకటరమణను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# మెగా డీఎస్సీ ప్రకటించాలి

## పాఠశాల విద్యాకమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన నిరుద్యోగులు

## ఉదయం నుంచి అరెస్టుల పరంపర కొనసాగించిన పోలీసులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 29 ప్రభాతవార్త:** ఐదు వేల టీచర్ పోస్టులు కాదు 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని మెగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది నిరుద్యోగులు మంగళవారం రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ముట్టడిని పురస్కరించుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులు అరెస్టుల పరంపరను కొనసాగించారు. రాష్ట్రంలోని ఆనేక జిల్లాల నుంచి వచ్చిన నిరుద్యోగ టీచర్ అభ్యర్థులు పలు దిక్కుల నుంచి కమిషనర్ కార్యాలయం వరకు చేరుకుని ముట్టడించారు. తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, రామ్మోహన రావు, గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో వేలాది మంది నిరుద్యోగులు అలీయా కాలేజి నుంచి ర్యాలీగా బషీర్‌బాగ్, రవీంద్రభారతి మీదగా వచ్చి కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అలీయా కాలేజీ నుంచి బయలుదేరిన అభ్యర్థులను పోలీసులు బషీర్‌బాగ్, ఎల్‌బి స్టేడియం వద్ద అడ్డుకోవడానికి ఎంతో ప్రయత్నం చేసి విఫలం చెందారు. పోలీసులను ఛేదించుకుని అభ్యర్థులు కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించడానికి తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు అభ్యర్థులకు మధ్య వాగ్వివాదం, తొక్కిసలాట జరిగింది. కొద్దిసేపు ట్రాఫీక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ ర్యాలీలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అభ్యర్థులను నిలువరించడానికి ఎంతో సేపు ప్రయత్నించినప్పటికి సాధ్యం కాలేదు. అభ్యర్థులు మూకుమ్మడిగా తరలి పోయారు. ఈ సందర్భంగా కిందపడ్డ పది మంది అభ్యర్థులు గాయపడ్డారు. అగ్రహ ఆవేశాలతో అభ్యర్థులు రెచ్చిపోయారు. అంతకు ముందు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పిఆర్‌సి కమిటీ రిపోర్టులో ప్రకటిస్తే 5 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రకటించడం దారుణమన్నారు. తెలంగాణలోని ప్రాథమిక పాఠశాలలో 18 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్ సాక్షిగా ప్రకటించారని, సిఎం కెసిఆర్ అసెంబ్లీలో 15వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించారని, 25 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు ప్రకటిం చాయని ఆయన గుర్తుచేశారు. గత 25 సంవత్సరాలుగా ఎయిడెడ్ పాఠశాలల్లో 4,900 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పాఠశాలలో ఖాళీగా ఉన్న10 వేల పిఇటి పోస్టులు భర్తీ చేయాలని, 5 వేల క్రాఫ్ట్, డ్రాయింగ్, టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రతి ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ టీచర్ పోస్టును భర్తీ చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పాఠశాలలో టీచర్ పోస్టుల భర్తీ చేయకపోతే పాఠశాలల్లో పిల్లలకు చదువులు ఎలా ? వస్తాయని ప్రశ్నిం చారు. ఈ ముట్టడి కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్ల పల్లి అంజీ, నాయకులు సైదులుగౌడ్, పృధ్వీరాజ్, మోదీరాందేవ్, గౌతమి, శృతి, రమాదేవి, గంగా తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

# అక్రమ తవ్వకాలు అరికట్టే వరకు తెదేపా పోరాటం చేస్తుంది

## మాజీమంత్రి..టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్

**కొల్లిపర, అగష్టు 29 ప్రభాతవార్త:** ఇసుక..బుసక అక్రమ తవ్వకాలు గురించి అధికారులకు తెలిసినా పట్టించుకోవటం లేదని...అక్రమ తవ్వకాలను అరికట్టే వరకు తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని మాజీమంత్రి..టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.మంగళవారం ఇసుక మాఫియాను అరికట్టాలని కోరుతూ ఆలపాటి రాజేంద్రప్రసాద్ టీడీపీ నాయకులు,



కార్యకర్తలతో కలసి తహశీల్దార్ నాంచారయ్యకు,ఎస్ఐ రవీంద్రరెడ్డికి వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో ఇసుక తవ్వకాలు ఈ విధంగా చేయటం వలన భూములు కోతకు గురవుతున్నాయని,భూగర్భజలాలు కూడా అడుగంటుతున్నాయన్నారు.రాత్రి సమయాలలో అక్రమంగా ఇసుకను తవ్వి ఇసుకాసురులు జేబులు నింపుకుంటున్నారన్నారు.అధికారులు ముఖ్యంగా రాత్రి సమయాలలో గట్టి నిఘా ఏర్పాటు చేసి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,ఆళ్ళ వీరారెడ్డి,భీమవరపు లంక కోటిరెడ్డి,దొంతగాని రవి శ్రీను,షేక్ రఫీ,బొంతు చంద్రిక,కొమ్మారెడ్డి రవి,ఆరిమండ శివనాగమల్లీశ్వరరెడ్డి,ఇర్ఫాన్,గోవతోటి పాలేష్,కొల్లి కోటిరెడ్డి,కొల్లి శివరామిరెడ్డి,తాతా ఆంజనేయులు,ఉప్పల రమేష్‌రెడ్డి,బొమ్ము శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా

## నియోకవర్గ ఓటు నమోదు అధికారి హరిహరనాథ్

పొన్నూరు,అగష్టు 29 ప్రభాతవార్త: ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలన్నదే ఎన్నికల కమీషన్ ముఖ్య ఉద్దేశమని నియోకవర్గ ఓటు నమోదు అధికారి వై.హరిహరనాథ్ అన్నారు.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఓటర్ల జాబితా పక్కాగా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.అందులో భాగంగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయపార్టీల ప్రతినిధుల సలహాలు,సూచనలు తీసుకుంటున్నామన్నారు.రాజకీయ నాయకులు వారి పరిధిలో నూతన ఓటర్లను చేర్పించటం,మరణించిన వారి ఓటర్లు తొలగించటం డబుల్ ఎంట్రీలు ఉన్నట్లయితే వాటిని నిరోధించటం చేయాలన్నారు. అందుకు సంభందించి ఎన్నిల సిబ్బంది అయిన బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు ఏఈఆర్ఓల సలహాలు సూచనలు సహకారాన్ని అందించాలన్నారు .ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేందుకే ప్రతి మంగళవారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం అవుతున్నట్లు చెప్పారు.సమావేశంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్‌కేధార్‌నాథ్,మున్సిపల్ కమీషనర్ సిఎంఎ నయీమ్‌అహ్మద్,ఎన్నికల డిప్యూటి తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్,టీడీపీ నాయకులు మాదర వెంకటేశ్వరరావు,బి.లక్ష్మీనారాయణ చౌదరి,బండ్లమూడి బాబూరావు,వైకాపా నాయకులు బొద్దులూరి రంగారావు,ములుకుదుటి రఘురామ్‌విద్యాసాగర్,గోపిశెట్టి వాసు,బిఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముస్లీం మైనార్టీల విదేశీ విద్య బకాయిలు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** ముస్లీం మైనార్టీల ఓట్లతో అధికారంలోనికి వచ్చిన వైసీపీ సర్కార్ ముస్లీం మైనార్టీల పట్ల ఉద్దేశ్యపూర్వకంగా వివక్ష చూపుతుందని భారాస ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ విమర్శించారు.తోట చంద్రశేఖర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఆలమూరు రఫీ,షేక్ నాగుల్‌మీరా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎండి ఇంతియాజ్ ను కలసి ముస్లీం మైనార్టీల విదేశీ విద్యా బకాయిలు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు రఫీ,నాగుల్‌మీరా సంయుక్తంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికారంలోనికి రావడానికి ముస్లీంలకు ఆనేక ఎన్నికల హామీలిచ్చి అధికారంలోనికి వచ్చాక ముస్లీం మైనార్టీలను మోసగించే విధంగా వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని దుయ్యబట్టారు.గత ప్రభుత్వంలో విదేశీ విద్య అభ్యసించడానికి ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థిక సాయం అందించారని,అయితే విదేశాల్లో ఉన్న ముస్లీం మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య కు సంబంధించిన గత ప్రభుత్వ బకాయిలను వేయకుండా ఇతర వర్గాల వారికి వేసి విదేశాల్లో ఉన్న ముస్లీం మైనార్టీ విద్యార్థుల కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఇతర వర్గాల వారికి బకాయిలు వేసినప్పుడు ముస్లీం మైనార్టీలకు వేయకపోవడానికి గల కారణం ఏమిటో తెలియని అయోమయంలో పేద ముస్లీం విద్యార్థులు ఉన్నారన్నారు.ఈ సమస్యను ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం లేకపోయిందన్నారు.ప్రభుత్వం కుంటిసాకులు చెప్పి కాలం వెళ్ళబుచ్చుతున్నారని కానీ ముస్లీం విద్యార్థులకు న్యాయం చేయడం లేదని వారు ఆరోపించారు.రానున్న కాలంలో ముస్లీంలు వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య బకాయిలను విడుదల చేయకుంటే బిఆర్ఎస్ తరుపున రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చూడతామని హెచ్చరించారు.



# వైసీపీ పాలనలో నాడు..నేడు పనుల్లో లక్షలాది రూపాయలు దోపిడి

## పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు.అగష్టు 29 ప్రభాతవార్త:** నాడు..నేడు ఫేజ్ వన్ ఫేస్ టూ క్రింద అద్భుతాలు చేస్తున్నామని,రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రగల్భాలు పలుకుతుంటే,వాస్తవ రూపంలో నాణ్యతలేని పనులు జరుగుతున్నాయని వీటిని పరిరక్షించే నాథుడే లేదని టీడీపీ సీనియర్ నేత పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు.పొన్నూరు పట్టణంలోని వివిధ పాఠశాలల్లో నాడు..నేడులో భాగంగా జరిగిన పనులను



మంగళవారం టీడీపీ ప్రతినిధి బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ నాడు నేడు పనులలో లక్షలాది రూపాయలు దోపిడి జరుగుతుందని,బినామీల పేరుతో వైకాపా నాయకుల ఆద్వర్యంలో పనులు సాగుతున్నాయని ఆయన ఆరోపించారు.హైస్కూల్‌లో నాణ్యత లేని స్లాబ్ చేసారని,పేరెంట్స్ కమిటీ పేరుతో పార్టీకి చెందిన బినామీలకు కాంట్రాక్టు పనులు అప్పజెప్పి లక్షలాది రూపాయలు దోపిడి చేస్తున్నారన్నారు.పేరెంట్స్ కమిటీ సిపార్సు మేకకు పనులు అప్పగిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారని తెలియజేసారు.ప్రభుత్వం సెంట్రల్ పూలింగ్ పేరుతో పరఫరా చేస్తున్న వస్తువులు నాణ్యత ఉండటంలేదని ఆయన అన్నారు.కార్యక్రమంలో పొన్నూరు మండల టీడీపీ అద్యక్షులు పఠాన్ అహ్మద్‌ఖాన్,బండ్లమూడి బాబురావు,నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్,ఎద్దు సోంబాబు,మాదాల వెంకటేశ్వరరావు,బాజీ సాహెబ్,బండారు వంశీకృష్ణ,తోటకూర నరేష్,ఆకుల సాంబశివరావు,టి.లక్ష్మీనారాయణ చౌదరి,పి.కోటేశ్వరరావు,శిలార్ బాష,నిమ్మకూరు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో త్వరలో తెలుగుభాషా బ్రహ్మోత్సవాలు

- అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు
- విజయవాడలో అధికారభాషా దినోత్సవాల సందర్భంగా పలువురికి వివిధ పురస్కారాలు ప్రదానం



తెలుగు భాషా బ్రహ్మోత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** వాడుక భాషగా తెలుగును నిలపాలన్నదే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అధికారభాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు స్పష్టం చేసారు.త్వరలో తిరుపతి నగరం కేంద్రంగా తెలుగు భాషా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు.ఏపీ అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు 160వ జయంతి,తెలుగుభాషా వారోత్సవాలు ముగింపు కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి.మంగళవారం విజయవాడ తుమ్మలపల్లి శ్రీక్షేత్రయ్య కళాక్షేత్రం ఈ ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో విజయబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనుగుణంగా తెలుగుభాష వాడుకలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయన్నారు.వాటిని ఆహ్వానించాలన్నారు.రాజకీయ కారణాలతో కొందరు తెలుగును మృతభాషగా సంబోదిస్తున్నారన్నారు.అది సరికాదన్నారు.తనకు తెలుగురాదని అవహేళన చేసారన్నారు.తాను అనర్గళంగా తెలుగును మాట్లాడుతున్నా,పద్యసాహిత్య విశ్లేషణ చేస్తున్నా ఓ విమర్శగా మాట్లాడాలనే దిశలో కొందరు వ్యవహరిస్తున్నారు.ఏ మనిషి ఒక్క భాషకు పరిమితం కాకుండదన్నారు.పైటా.ఎకరం వంటి పదాలు తెలుగువి కావన్నారు.అవి తెలుగు భాషలో అంతర్లీనంగా మారాయన్నారు తెలుగు పదాలు అనేక రాష్ట్రీయ భాషలో కలిసి పోయాయన్నారు.మాతృభాషాభ్యున్నతికి సీఎం జగన్ విశేషంగా కృషి చేస్తున్నారు.ఆయన ప్రోత్సహంతోనే తెలుగు సంస్కృత అకాడమీ, మీడియా అకాడమీలు తెలుగులో ఆయా రంగాల్లో విశేషసేవలందించిన వారిని సత్కరిస్తున్నామన్నారు,దళిత,బహుజన సాహిత్యం మొదలుకుని అన్ని సాహిత్య ప్రక్రియల్లో సదస్సులు,కవులు,కళాకారలకు పురస్కారాలు అందిస్తామన్నారు.విశ్వభాషగా అవతరింప చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఢిల్లీరావు మాట్లాడుతూ అచ్చంగా తెలుగు పదాలతోనే మాతృభాషను వాడుకలో కొనసాగించలేమన్నారు.ఏ భాషలోనైనా వాడుకలో అన్యభాషా పదాల వినియోగం ఉంటుందన్నారు.ఈ విషయంలో అధ్యయనం,పరిశోధన అవసరమన్నారు.ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు ,ఎంఎల్ఏ మల్లాది విష్ణు మాట్లాడుతూ తెలుగుభాషకు ప్రాచీన హోదా తెచ్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిదన్నారు.ఏపీ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు,ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ పి.గౌతమరెడ్డి,సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మల్లిఖార్జునరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ వేడుకల్లో భాగంగా అక్కిరాజు సుందరరామకృష్ణ ఆధ్వర్యంలో నటుడు పి,కౌశిక్ కృష్ణదేవరాయునిగా ప్రదర్శించిన నృత్య,సాహిత్య,పద్యరూపకం "భువన విజయం" అందరిని ఆకట్టుకుంది.వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని,విద్యార్థుల నృత్యరూపకాలు ఆలరించాయి. అక్కిరాజు సుందర రామకృష్ణ,వంశీ రామరాజు,వెలమల సిమ్మన్నలకు జీవన సాఫల్య పురస్కారాలతో పాటుగా 20మందికి భాషా సేవారత్న, మరో 25 మందికి ,భాషా సేవా పురస్కారాలను అందజేసారు.

బిడబ్ల్యుఎఫ్ ర్యాంకింగ్స్..

# కెరీర్‌లో ఉత్తమ ర్యాంక్ అందుకున్న హెచ్‌ఎస్ ప్రణయ్

**హైదరాబాద్, ఆగస్టు 29:** ఇటీవల ముగిసిన ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పథకం సాధించిన భారత షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్ అందుకున్నాడు. మంగళవారం బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బిబ్ల్యూఎఫ్) విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ప్రణయ్ మూడు స్థానాలకు ఎగబాకి ఆరో ర్యాంక్‌కు చేరుకున్నాడు. కెరీర్‌లో అతడికిదే అత్యుత్తమ ర్యాంక్ గతంలో అతడు ఏడోర్యాంక్‌లో నిలిచాడు.



ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్ క్వార్టర్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ విక్టర్ అక్సెల్సెన్ (డెన్మార్క్)పై సంచలన విషయం సాధించి సెమీస్ చేరిన ప్రణయ్ .కున్లావత్ వితిద్సన్ (థాయ్‌లాండ్ )చేతిలో ఓడి కాంస్యతో సరిపెట్టుకున్నాడు. ఇక, పురుషుల సింగిల్స్‌లో ఇతర భారత షట్లర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. లక్ష్యసేన్ ఒకస్థానం నష్టపోయి 12వ స్థానంలో నిలిచాడు. కిదాంబి శ్రీకాంత్ ప్రపంచ ఛాంపియన్స్‌లో మొదటిరౌండ్‌లోనే నిష్క్రమించినా 20వ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. మహిళా సింగిల్స్‌లో పివిసింధు ఒకస్థానం ఎగబాకి 14వ ర్యాంక్‌లో నిలిచింది. రెండుసార్లు ఒలింపిక్స్ పతకాలు సాధించిన సింధు ఈఏడాది ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఒక్క విజయమైనా సాధించకుండానే ఇంటిముఖం పట్టింది. తొలిరౌండ్‌లో బైలభించడంతో నేరుగా రెండోరౌండ్‌లో ఆడేందుకు అవకాశం దక్కించుకున్న సింధు..నొజోమి ఒకుహర (జపాన్)తో మ్యాచ్‌లో ఒక్కగేమ్ అయినా నెగ్గకుండానే పరాజయం పాలైంది. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ -చిరాగ్ ద్వయం ప్రపంచ రెండోర్యాంకు నిలబెట్టుకోగా మహిళా డబుల్స్ గాయత్రి గోపిచంద్ -ట్రీసా జాలీ జోడి రెండు స్థానాలు మెరుగై 17వ ర్యాంకు దక్కించుకుంది.

## మెదటిరెండు మ్యాచ్‌లకు కె.ఎల్ రాహుల్ దూరం



**హైదరాబాద్, ఆగస్టు 29:** నేటినుంచి ఆసియాకప్ 2023 పోటీలు ప్రారంభం కానున్నాయి. వికెట్ కీపర్ కెఎల్ రాహుల్ ఐపిఎల్‌లో గాయపడినా ఆసియాకప్‌లో జట్టులో చోటు దక్కించుకున్నాడు. అయితే ఈటోర్నిలక్ష మొదటిరెండు మ్యాచ్‌లకు కెఎల్ రాహుల్ అందఉబాటులో ఉండట్లేదు. ఈవిషయూన్ని ప్రధాన కోచ్ రాహుల్ ద్రవీడ్ వెల్లడించారు. "ు కెఎల్ రాహుల్ వేగంగా కోలుకుంటున్నాడు. కానీ , పాకిస్థాన్ ,నేపాల్‌తో జరిగే మొదటిరెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడు "అని పేర్కొన్నాడు. ఆసియా కప్‌లో భారత్ ...సెప్టెంబర్ 2న పాకిస్థాన్‌తో , అదెనెల 4న నేపాల్‌తో తలపడనుందది. ఆసియాకప్ జట్టును ప్రకటించినప్పుడు కెఎల్‌రాహుల్ చిన్నగాయంతో బాధపడుతున్నాడని ఛీఫ్ సెల్కర్ అజిత్ అగార్కర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈసారి ఆసియాకప్‌కు పాకిస్థాన్ ,శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. పాక్‌లో నాలుగు మ్యాచ్‌లు సెప్టెంబర్ 6నుంచి ఉంటాయి. సెప్టెంబర్ 17న ఫైనల్ మ్యాచ్ ఉంటుంది.

ఆట

# నేటి నుంచి ఆసియా కప్ ప్రారంభం




**హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మినీ టోర్నీకి సర్వం సిద్ధమైంది. ఆసియా ఖండంలోని ఆరు దేశాలు తలపడే ఆసియా కప్ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. తొలిసారి 1984లో మొదలైన ఆసియా కప్ ఎన్నో కష్టాలను ఓర్చి మరీ ముందుకు సాగుతోంది. దాదాపు 40 ఏళ్ల కిందట మొదలై..అడ్డంకులు ఎదురైనా తన ఉనికిని కాపాడుకుంటూ ముందుకు సాగుతోంది. ఆసియా దేశాల మధ్య క్రికెట్ సంబంధాలు ఉన్నతస్థాయికి చేరుకొనేలా ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఆలోచనల నుంచి పుట్టుకొచ్చిందే ఈ మినీ టోర్నీ. తొలుత కేవలం మూడు జట్లతోనే ప్రారంభమై..ప్రస్తుతం ఆరు టీమ్‌లతో నిర్వహించే స్థాయికి ఎదిగింది. ప్రతి రెండేళ్లకొకసారి ఆసియా కప్‌ను నిర్వహించాలని తొలుత భావించినా..కొన్నిసార్లు ఇతర కారణాల వల్ల వాయిదా పడిన సందర్భాలు ఉన్నాయి. మరి ఇలాంటి మినీ టోర్నీ ఎప్పుడెప్పుడు జరిగింది..అత్యధిక మ్యాచ్‌లు ఆడిన భారత క్రికెటర్లు ఎవరు?

తొలిసారి 1984లో ఆసియా కప్ ప్రారంభమైంది. ఆ తర్వాత 1986, 1988, 1990 వరకు ప్రతి రెండేళ్లకొకసారి నిర్వహించేవారు. అయితే, దాదాపు ఐదేళ్ల తర్వాత 1995లో మళ్లీ టోర్నీ పునర్‌ప్రారంభమైంది. మళ్లీ రెండేళ్లకు 1997లో జరిగిన టోర్నీని.. మూడేళ్ల వ్యవధి తర్వాత 2000వ సంవత్సరంలో నిర్వహించారు. వివిధ కారణాల వల్ల టోర్నీని 2004లో నిర్వహించారు. మరో నాలుగేళ్లకు 2008లో జరిగిన ఆసియా కప్ ఆ తర్వాత ప్రతి రెండేళ్లకొకసారి 2010, 2012, 2014, 2016 నిర్వహించారు. మళ్లీ నాలుగేళ్ల వ్యవధి వచ్చేయడంతో 2022లో ఆసియా కప్‌ను నిర్వహించారు. కేవలం రెండుసార్లు మాత్రమే 2016, 2022లో టీ20 ఫార్మాట్‌లో ఆడారు.

**కెప్టెన్‌గా ధోనీ..ప్లేయర్‌గా మహేల...**

ఇప్పటి వరకు జరిగిన గోర్నీల్లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్ మహేల జయవర్ధెనె. మొత్తం 28 మ్యాచ్‌లు ఆడాడు. ఆ తర్వాత సనత్ జయసూర్య 25 మ్యాచ్‌లు ఆడి 1220 పరుగులు చేశారు. ఇతే ఆసియా కప్‌లో టాప్ స్కోరర్. ఇక కెప్టెన్‌గా ఎక్కువ మ్యాచ్‌లకు నాయకత్వం వహించిన రికార్డు ఎంఎస్ ధోనీ పేరిట ఉంది. ఆసియా కప్‌లో భారత్ ఆడిన 14 మ్యాచులకు కెప్టెన్సీ చేపట్టారు. రోహిత్‌శర్మ ప్లేయర్‌గా ఇప్పటి వరకు 22 మ్యాచ్‌లు ఆడాడు.ఇందులో గతేడాది కెప్టెన్‌గా చేసిన ఐదు మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించారు. ఈసారి కూడా రోహిత్ నాయకత్వంలోనే భారత్ ఆడనుంది.

**అత్యధికంగా మ్యాచ్‌లు ఆడిన భారత క్రికెటర్లు వీరే..**

-క్రికెట్ దిగ్గజం సచిన్ డెండూల్కర్ ఇప్పటి వరకు భారత్ తరపున అత్యధిక మ్యాచ్‌లు ఆడాడు. సచిన్ 23 మ్యాచ్‌లు 971 పరుగులు సాధించాడు. ఇవన్నీ వన్డేలు కావడం విశేషం.

-ప్రస్తుత కెప్టెన్ రోహిత్‌శర్మ ఆసియా కప్‌లో 22 వన్డేలు ఆడాడు. అయితే మరో పది మ్యాచ్‌లు టి20 ఫార్మాట్‌లో ఆడటం విశేషం. అన్ని మ్యాచ్‌లను లెక్కలోకి తీసుకుంటే మహేల జయవర్తెనె (28 మ్యాచ్) కంటే రోహిత్ శర్మనే అత్యధిక మ్యాచ్‌లు ఆడినట్లు

-కెప్టెన్ కూల్ ఎంఎస్ ధోని 19 వన్డేలు, ఐదు టీ20లు ఆడాడు. ఇందులో 14 వన్డేలకు కెప్టెన్‌గా చేశాడు. ఐదు టి20లూ అతడి సారథ్యంలోనే టీమ్‌ఇండియా తలబడంది.

-మాజీ కెప్టెన్ అజారుద్దీన్ కూడా 18 ఆసియా వన్డే మ్యాచ్‌లు ఆడాడు. మిడిలార్డర్‌లో వచ్చే అజారుద్దీన్ మొత్తం 468 పరుగులు చేశారు. కొన్ని మ్యాచ్‌లకు సారథిగా వ్యవహరించాడు.

-స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే ఆసియా కప్‌లో 15 మ్యాచ్‌లు ఆడాడు. అయితే, ఇక్కడ కుంబ్లే ప్రదర్శన ఏమంత గొప్పగా లేదు. కేవలం 14 వికెట్లను మాత్రమే పడగొట్టాడు.

-ప్రస్తుత ఆసియా కప్ జట్టులో ఉన్న రవీంద్ర జడేజా ఇప్పటి వరకు 14 వన్డేలు ఆడాడు. ఆల్‌రౌండర్ పాత్ర పోషించే జడ్డూ 157 పరుగులు, 19 వికెట్లు తీశాడు. ఈసారి కప్‌ను సాధించడంలో జడేజా కీలక పాత్ర పోషించాలని అభిమానులు ఆశిస్తున్నారు. అలాగే ఏడు టీ20లూ ఆడాడు.

-ప్రస్తుత ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ (13)తోపాటు గౌతమ్ గంభీర్, సౌరభ్ గంగూలీ, వీరేంద్ర సెహ్వాగ్ కూడా పదమూడేసి మ్యాచ్‌లు ఆడాడు. ఇర్ఫాన్ పఠాన్ (12), దినేశ్ కార్తీక్ (12)లు తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

-టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 11 వన్డేలు ఆడాడు. మరో పది టీ20ల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో కొన్ని మ్యాచ్‌లకుఉ కెప్టెన్‌గా వ్యవహరించాడు. వన్డేల్లో మొత్తం 613 పరుగులు చేసిన విరాట్ ఈసారి మరింత దూకుడుగా ఆడతాడనడంలో సందేహం లేదు.

# ప్రపంచ పోలీసు క్రీడల్లో ఐదు పతకాలు సాధించిన మహిళా డిసిపి శ్రీబాల

## ఘనంగా సత్కరించిన డిజిపి అంజనీ కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కెనెడాలోని విన్నిపెగ్‌లో జూలై 28వ తేదీ నుంచి ఆగస్టు ఆరవ తేదీ వరకు జరిగిన ప్రపంచ పోలీసు, అగ్నిమాపక విభాగం క్రీడల్లో రాచకొండ కమిషనరేట్‌లో రోడ్ సేఫ్టీ విభాగం డిసిపిగా వున్న శ్రీబాల ఐదు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా శ్రీబాలను మంగళవారం నాడు డిజిపి అంజ నీ కుమార్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. తెలంగాణకు చెందిన మహిళా డిసిపి ప్రపంచ పోలీసు క్రీడల్లో పోటీపడి ఐదు పతకాలు సాధించడంపై డిజిపి ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేయడంతో పాటు ఆమెను అభినందించారు. భవిష్యత్తులో శ్రీబాల మరిన్ని పతకాలు సాధించి తెలంగాణ పోలీసు శాఖ పేరును మరి ంత ఎత్తుకు తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా డిజిపి ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలకు చెందిన ఎనిమిది వేల మందికి పైగా పోలీసు, అగ్నిమాపక వి భాగాల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో డిసిపి శ్రీబాల టేబుల్ టెన్నిస్‌లో 40 ఏళ్లు పైబడిన విభాగంలో మహిళల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో రజత పతకాలు, సింగిల్స్ విభాగంలో కాంస్య పతకం, బ్యాట్మింటన్‌లో 40 ఏళ్లు పైబడిన విభాగంలో సింగిల్స్‌లో బంగారు పతకం, మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకం సాధించారు. కాగా 2022లో ప్రపంచ పోలీసు క్రీడల్లో శ్రీబాల టేబుల్ టెన్నిస్‌లో రజత, కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోలీసు సంక్షేమ క్రీడల విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



ఐదు పతకాలు సాధించిన మహిళా డిసిపి శ్రీబాలను సత్కరిస్తున్న తెలంగాణ డిజి పి అంజనీ కుమార్

# బైజూస్ నుంచి ఉన్నతోద్యోగులు ఔట్


**బెంగళూరు, ఆగస్టు 29:** ఆర్థిక కష్టాలతో సతమత మవుతున్న ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. సంస్థ 'చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (సిబిఒ)' ప్రత్యూష అగర్వాల్ సహా మరో ఇద్దరు ఉన్నతోద్యోగులు రాజీనామా చేశారు. బైజూస్ వ్యాపారం, కార్యకలాపాలను పునర్ వ్యవస్థీకరిస్తున్నట్లు కంపెనీ అధికార ప్రతినిధి మంగళవారం వెల్లడించారు. ప్రత్యూష 2022 ఫిబ్రవరిలో బైజూస్‌లో చేరారు. అంతకుముందు ఆమె జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్‌లో పనిచేశారు. మరో ఇద్దరు ఉన్నతోద్యోగులు హిమాన్షు బజాజ్, ముకుట్ దీపక్ కూడా కంపెనీని వీడారు. ఒకప్పుడు భారత్‌లో అత్యంత విలువైన అంకుర సంస్థగా ఉన్న బైజూస్ గత కొంతకాలంగా తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే పునర్‌వ్యవస్థీకరణ ప్రణాళికను అమలు చేస్తోంది. అందులో భాగంగా నాలుగు బిజినెస్ విభాగాలను కె-10, ఎగ్జామ్ ప్రెప్ అనే రెండు భాగాలుగా మార్చారు. గత కొంతకాలంగా ఆర్థిక కష్టాలతో పాటు పలు న్యాయపరమైన చిక్కులు కూడా బైజూస్‌ను చుట్టుముట్టాయి. కరోనా నుంచి కోలుకోవడంతో ఆన్‌లైన్ విద్యకు గిరాకీ తగ్గుతున్న తరుణంలో ఈ పరిణా మాలు చోటు చేసుకున్నాయి. దీంతో కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ క్రమంలో ఈ యేడాది అనేక మంది ఉద్యోగులను కంపెనీ తొలగిం చింది. 2025 వరకు కొనసాగాల్సి న ఆడిట్ సంస్థ డెలాయిట్ కూడా మధ్యలోనే నిష్క్ర మించింది. అంతర్గతంగా పాలనాపరమైన లోపాల ను అధిగమించేందుకు ప్రముఖ వ్యాపారవేత్త మోహన్‌దాస్ పాయ్, ఎస్‌బిఐ, మాజీ చైర్మన్ రజనీష్ కుమార్‌తో కంపెనీ ఈ సలహా మండలిని ఏర్పాటు చేసింది.

## కొత్త బ్రాండ్‌తో టాటా 'ఈవీ'లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** విద్యుత్ వాహనాలకు ఆదరణ పుంజుకుంటున్న నేపథ్యంలో వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ సంస్థ నుంచి వచ్చే ప్రయాణికుల విద్యుత్ వాహనాను 'టాటాడాట్‌ఈవీ' పేరిట తీసుకురానున్నట్లు ప్రకటించింది. 2026 నాటికి పది రకాల విద్యుత్ వాహనాలను విడుదల చేయాలని కంపెనీ ఇప్పటికే లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈవీలకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులు కొత్తదనాన్ని కోరుకుంటున్నారని టాటా మోటార్స్ తెలిపింది. ఈనేపథ్యంలో బ్రాండ్ నుంచి కార్లలోని ఫీచర్ల వరకు అన్నీ కొత్తగా ఉండాలని ఆశిస్తున్నారని వివరించింది. టాటాడాట్‌ఈవీ అనే కొత్త బ్రాండ్ తమ విద్యుత్ వాహన వ్యాపారానికి కొత్త గుర్తింపునిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపింది. దీంతో తాము కొత్త శకంలోకి అడుగుపెడుతున్నట్లు 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ' మార్కెటింగ్ విభాగాధిపతి వివేక్ శ్రీవాస్తవ అన్నారు. టాటా మోటార్స్‌కు అనుబంధ సంస్థగా ఉన్న 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్' 2026 నాటికి రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా పది కొత్త విద్యుత్ వాహనాలను తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రచించింది. వీటితో పాటు దేశవ్యాప్తంగా విద్యుత్ వాహనాలకు కావాల్సి న మౌలిక సదుపాయాలను కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. 2023 నాటికి తమ వాహన విక్రయాల్లో సగం వాటా ఎలక్ట్రిక్ వాహనాలదే ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఈ కంపెనీ నెక్సాన్, టియాగో, టిగోర్, ఎక్స్‌ప్రెస్-టి వంటి మోడళ్లలో విద్యుత్ వేరియంట్లను విక్రయిస్తోంది.

# సుప్రీంలో అదానీ కేసు విచారణ వాయిదా!

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ఈ యేడాది జనవరి నెలలో అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోప ణలపై సెబి విచారణ చేస్తోంది. ఇందులో అదానీ గ్రూప్ స్టాక్ మానిప్యులేషన్, మోసపూరిత లావాదేవీలు, ఇతర అంశాలను ఎత్తిచూపింది. ఈ విచారణపై ఆగస్టు 25న సెబి కోర్టుకు తన స్టేటస్ రిపోర్ట్ సమర్పించిన విషయం విదితమే. అయితే మార్కెట్ రెగ్యులేటర్ సెబి సమర్పించిన స్టేటస్ రిపోర్ట్‌కు సంబంధించి అదానీ-హిండెన్‌బర్గ్ కేసులో విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ దాఖలైన విచారణను కొనసాగిస్తోంది. తొలుత సుప్రీం ధర్మాసనం ఆగస్టు 14లోపు దర్యాప్తు నివేదికను సమర్పించాలని కోరగా, సెబి అందుకు అదనంగా మరో 15 రోజుల పాటు గడువును కోరింది. సెబి నివేదిక లోని అంశాలు ఇంతవరకు బహిరంగ పరచబడలేదు. అయితే అదానీ గ్రూప్ కార్యకలా పాల్లోని వివిధ అంశాలకు సంబంధించి మొత్తం 24 పరిశోధనలను కలిగి ఉన్న విస్తృతమైన దర్యాప్తు పురోగతిపై సెబి దర్యాప్తు పత్రం వెలుగునిస్తుందని వివిధ నివేదికలు తెలిపాయి. మొత్తం 24 పరిశోధనల్లో 22 ఇప్పటికే వాటి ముగింపుకు చేరుకున్నాయి. ఫలితంగా తుది విచారణ నివేదికలు జారీ చేయబడ్డాయి. సమ్మేళనంలో విదేశీ పెట్టుబడిదారులు పెట్టుబడులు పెట్టడం వెనుక ఉన్న అసలు యజమానులపై 5 టాక్స్ హెవెన్స్ నుంచి అందాల్సి న సమాచారం కోసం వేచి ఉన్నట్లు సెబి సుప్రీంకోర్టుకు తెలిపింది. విదేశీ రెగ్యులేటర్ల నుంచి ముఖ్యమైన సమాచారాన్ని స్వీకరించడంపై మధ్యంతర నివేదికకు సంబంధించిన చర్య కొన సాగుతోంది. ఈ కీలకమైన విదేశీ డేటా అందుబాటులోకి వచ్చిన తర్వాత తన చర్యలను ఖరారు చేస్తామని సెబి వెల్లడించింది. సెబి దర్యాప్తు ప్రారంభ దశలో అదానీ సంస్థలకు సంబంధించిన 13 అంతర్జాతీయ సంస్థలపై దృష్టిసారించింది.



## టయోటా తయారీ ప్లాంట్ల మూసివేత..


**టోక్యో, ఆగస్టు 29:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా జపాన్‌లోని తమ 14 తయారీ కేంద్రాలను మంగళవారం మూసివేసింది. విడిభాగాల ఆర్డర్లను పర్యవేక్షించే కంప్యూటర్ వ్యవస్థలో లోపం తలెత్తడమే అందుకు కారణమని కంపెనీ తెలిపిం ది. ప్రాథమిక పరిశీలన తర్వాత ఇది సైబర్ దాడి కాకపోవచ్చునని సంస్థ ఓ అంచ నాకు వచ్చింది. అయితే ఈ సాంకేతిక లోపా నికి కారణ మేంటనే విషయంపై విచారణ జరుపుతున్నామని తెలిపింది. తయారీ కార్యకలాపాలను తిరిగి ఎప్పుడు పునరుద్ధరిస్తారనే విషయాన్ని మాత్రం టయోటా స్పష్టంగా వెల్లడించలేదు. ఏయే మోడల్ కార్ల తయారీ నిలిచి పోయిందో చెప్పడానికి నిరాకరించింది. ఆసియాలో పలు దేశాల్లోని టయోటా తయారీ కేంద్రాల్లో ఇప్పటికే ఉత్పత్తి నెమ్మదిగా సాగుతోంది. కరోనా ఆంక్షలు, సెమీ కండక్టర్ల కొరతతో తయారీ నెమ్మదించింది. గతంలోనూ ఓ సారి టయోటా ఇదే తరహాలో తయారీని నిలిపి వేసింది. అప్పుడు దాదాపు 13వేల కార్లను తయారు చేయగలిగే సమయాన్ని నష్టపోయినట్లు కంపెనీ అప్పట్లో ప్రకటించింది. విడిభాగాలు సరఫరా చేసే ఓ కంపెనీ అంతర్గత సాఫ్ట్‌వేర్‌పై సైబర్‌దాడి జరగటమే అప్పటి మూసివేతకు కారణం.



# వాణిజ్యం


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాలతో ముగిసాయి. దీంతో వరుసగా రెండో రోజూ లాభాలు నమోదయ్యాయి. ఉదయమే స్వల్ప లాభాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, చివరికి సెన్సెక్స్ 79.22 పాయింట్లు పెరిగి 65,075.82 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 36.60 పాయింట్లు పుంజుకొని 19,342.65 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్‌టెల్ హిందూస్థాన్ యూనిలీవర్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకు, ఐటిసి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన 21.6 లక్షల షేర్లు మంగళవారం చేతులు మారాయి. కంపెనీ షేరు విలువ 5.98శాతం క్షీణించి రూ.86.55 వద్ద నిలిచింది. యుఎఇ కేంద్రంగా పనిచేస్తున్న వస్త్ర తయారీ కంపెనీ అట్రాకోను గోకల్‌దాస్ ఎక్స్‌పోర్ట్స్ 55 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనుంది. ఈ నేపథ్యంలో గోకల్ దాస్ షేరువిలువ 20శాతం పెరిగిరూ.735.35 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. హీరోమోటో కార్ప్ మంగళవారం కరిజ్మా ఎక్స్‌ఎంఆర్ బైక్‌ను విడుదల చేసింది. కంపెనీ షేరు 1.80 శాతం పెరిగి రూ.2,984.55 వద్ద నిలిచింది.




## వారానికి 3 రోజులు ఆఫీస్‌కు రావాల్సిందే: అమెజాన్ హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కరోనా పరిస్థితుల కారణంగా కార్పొరేట్ సంస్థలు ఉద్యోగులను వర్క్ ఫ్రమ్ హోం చేసేందుకు అనుమతించాయి. ప్రస్తుతం కరోనా ప్రభావం తగ్గుముఖం పట్టడంతో వారు ఆఫీసులకు వచ్చి పనిచేయాలని సంస్థలు సూచిస్తున్నాయి. అయితే కొన్ని సంస్థల ఉద్యోగులు మాత్రం కంపెనీ ఆదేశాలను పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే ఆయా సంస్థలు ఉద్యోగులకు ఆదేశాలు జారీచేస్తున్నాయి. తాజాగా అమెజాన్ సిఇఒ యాండీ జెస్సీ ఉద్యోగులకు హెచ్చరికలు జారీచేశారు. వారంలో మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాలని ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. 'ఇకపై వర్క్ ఫ్రమ్ హోం చేయడం కుదరదు. వారంలో మూడు రోజులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆఫీసుకు రావాలి. ఇది సంస్థ నిబంధన. ఈ నియమావళి పాటించడం ఇష్టం లేని వారు సంస్థ నుంచి వెళ్లిపోవచ్చు' అని కంపెనీ అంతర్గత సమావేశంలో ఉద్యోగులకు హెచ్చరికలు జారీచేసింది. ఈ యేడాది ఫిబ్రవరి లోనే ఉద్యోగులు మే నెల నుంచి వారంలో మూడు రోజులు కార్యాలయాలకు రావాలని అమెజాన్ సూచించింది. అయితే కంపెనీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అప్పట్లో కొంత మంది ఉద్యోగులు రాజీనామా చేశారు. దీంతో కంపెనీ ఆ నిర్ణయంపై కాస్త వెనక్కి తగ్గినా, మరోసారి ఉద్యోగులు ఆఫీసుకు రావాల్సిందేనని స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14